Crime News
# ది క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక

సోమవారం, ఫిబ్రవరి 10, 2025 | సంపుటి - 20 | సంచిక 135 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.


## 2026 నాటికి నక్సలిజం అంతం

### దరిమిలా వారి చేతుల్లో ఏ భారత పౌరుడూ ప్రాణం కోల్పోరు

### హెూమ్ మంత్రి అమిత్ షా



న్యూఢిల్లీ : 2026 మార్చి 31 నాటికి దేశంలో నక్సల్స్ అంతం అవుతారని, వారి కారణంగా దేశంలో ఏ పౌరుడూ ప్రాణం కోల్పోవలసి రాదని కేంద్ర హెూమ్ శాఖ మంత్రి అమిత్ షా ఆదివారం సూచించారు. ఛత్తీస్‌గఢ్‌లో 31 మంది నక్సల్స్‌ను భద్రత బలగాలు అంతం చేసిన తరువాత అమిత్ షా ఈ విషయం చెప్పారు. '2026 మార్చి 31 లోగా దేశంలో నుంచి నక్సలిజాన్ని మేము పూర్తిగా తుడిచిపెట్ట గలమన్న నా దృఢ సంకల్పాన్ని పునరుద్ఘాటిస్తున్నాను.

మిగతా 2లో

## ప్రభుత్వ ఉద్యోగులపై రేవంత్ సర్కార్
# కుట్ర చేస్తోంది



సిద్దిపేట: తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీది ముగిసిపోయిన చరిత్రని మెదక్ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. ఇక రాష్ట్రంలో బీజేపీ, కాంగ్రెస్ మాత్రమే మిగిలాయని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ పని కూడా త్వరలో అయిపోతుందని, 14 నెలల రేవంత్ రెడ్డి పాలనలో హామీలేమీ అమలు కాలేదని మండిపడ్డారు. సిద్దిపేట బీజేపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన కరీంనగర్, నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ శ్రేణుల్లో జోష్ నింపేలా ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ.. "తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు గెలువాల్సిన అవసరం ఉంది. బీఆర్ఎస్ అభ్యర్థి ఎవరో ఆ పార్టీ ఇంతవరకూ ప్రకటించలేదు. అన్ని తామేనని చెప్పుకునే ఆరడుగుల పొడుగున్న హరీశ్ రావు..

2లో

## వడివడిగా
## ఫ్యూచర్ సిటీకి
# అడుగులు

### గ్రీన్ ఫీల్డ్ రహదారి ఏర్పాటుకు నిర్ణయం

### ఫ్యూచర్ సిటీ గ్రీన్‌ఫీల్డ్ హైవేకు రూ.2వేల కోట్లు

### విమానాశ్రయం నుంచి నాలుగో నగరానికి రహదారి

### ఔటర్ రింగ్ రోడ్డు నుంచి ఆర్ఆర్ఆర్‌కు అనుసంధానం

### గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్టుకు ఆర్థిక శాఖ గ్రీన్ సిగ్నల్



హైదరాబాద్ :

హైదరాబాద్ సమగ్రాభివృద్ధికి ఫోర్త్ సిటీ (ఫ్యూచర్ సిటీ) కీల కంగా మారుతుందని రేవంత్ రెడ్డి ప్రభుత్వం విశ్వసిస్తోంది. నగర విస్తరణ కూడా ఎక్కువగా అటువైపే ఉంటుందన్న సంకేతాలు కనిపిస్తున్నాయి. హైదరాబాద్ నగరం విశ్వనగరంగా అభివృద్ధి చెందుతోంది. ఇప్పటికే అనేక జాతీయ, అంతర్జాతీయ సంస్థలు నగరంలో పెట్టుబడులు పెట్టాయి. నగర అభివృద్ధిపై మరింత ఫోకస్ పెట్టిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఫ్యూచర్ సిటీ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ మూడు సిటీలు ఉండగా ఫోర్త్ సిటీగా ఫ్యూచర్ సిటీని నిర్మించ తలపెట్టారు. రంగారెడ్డి జిల్లా ముచ్చింతల్ ప్రాంతాల్లో ఈ ఫోర్త్‌సిటీ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ ఫ్యూచర్ సిటీ అభివృద్ధి, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా అక్కడ గ్రీన్ ఫీల్డ్ రహదారిని నిర్మించాలని ప్రభుత్వం సిద్ధమైంది. ఫ్యూచర్ సిటీలో స్కిల్ యూనివర్సిటీతో పాటుగా స్పోరట్స్ కాంప్లెక్స్, అంతర్జాతీయ ప్రఖ్యాత సంస్థలు, పరిశ్రమలు పెట్టుబడులు పెట్టనున్నాయి.

మిగతా 2లో

## ఢిల్లీ సిఎంగా ఆతిశీ రాజీనామా

### ఆపద్ధర్మ సిఎంగా కొనసాగాలని ఎల్‌జి సూచన



న్యూఢిల్లీ : ఢిల్లీ శాసనసభ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) హెూర పరాజయం పొందిన మరునాడు ఆదివారం ముఖ్యమంత్రి ఆతిశీ తన రాజీనామా పత్రాన్ని లెఫ్టినెంట్ గవర్నర్ (ఎల్‌జి) వికె సక్సేనాకు అందజేశారు. కల్కాజీ సీటును నిలబెట్టుకున్న ఆతిశీ రాజ్ నివాస్‌లో సక్సేనాకు తన రాజీనామా లేఖను అందజేసినట్లు అధికారులు వెల్లడించారు. కొత్త ప్రభుత్వం ఏర్పడేంత వరకు పదవిలో కొనసాగవలసిందిగా

2లో

## 13న యుఎస్ అధ్యక్షుడు
## ట్రంప్‌తో ప్రధాని మోడీ భేటీ

### వాణిజ్యం, రక్షణ రంగాలపై ప్రధానంగా చర్చ

### ఎలాన్ మస్క్‌తో కూడా మోడీ చర్చలకు అవకాశం



న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోడీ వచ్చే వారం యుఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో సమావేశం అయినప్పుడు దిగుమతి టారిఫ్‌ల తగ్గింపు, యుఎస్ నుంచి మరింతగా ఇంధన శక్తి, రక్షణ పరికరాల కొనుగోలు గురించి చర్చించేందుకు సిద్ధమయ్యారని ఈ వ్యవహారం గురించి తెలిసిన భారతీయ అధికారులు తెలిపారు. ప్రధాని మోడీ ఈ నెల 12న వాషింగ్టన్ చేరుకోనున్నారు.

2లో

## బీసీల జనాభా తగ్గించారు..

### రేవంత్ క్షమాపణ చెప్పాలి: కెటిఆర్



హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వంపై మరోసారి మాజీ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ విరుచు కుపడ్డారు. సీఎం రేవంత్‌రెడ్డి బీసీలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ బీసీ ముఖ్య నేతలతో కెటిఆర్ సమావేశ మయ్యారు. ఈ సందర్భంగా తాజా రాజకీయ పరిణామాలు, బీసీ కులగణన, స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ల సాధన కోసం చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించారు. బీసీ సంబంధిత అంశాలపై బిఆర్ఎస్ త్వరలోనే కార్యాచరణ ప్రకటిస్తుందని కెటిఆర్ చెప్పారు.


మిగతా 2లో

## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

### 31 మంది నక్సల్స్ హతం

### ఇద్దరు పోలీసులూ మృతి

### బీజాపూర్‌లో ఎదురుకాల్పులు



2

బీజాపూర్ : ఛత్తీస్‌గఢ్ బీజాపూర్ జిల్లాలో వామపక్ష తీవ్రవాదం (ఎల్‌డబ్ల్యు)పై చేపట్టిన భారీ కార్యక్రమంలో ఆదివారం ఎన్‌కౌంటర్ చోటు చేసుకోగా భద్రత బలగాలు 31 మంది నక్సలైట్లను కాల్చిచంపా యని పోలీసులు వెల్లడించారు.

## బిసి రిజర్వేషన్లు ఖరారైతే..
# ఇక 'స్థానిక' సమరమే

### నోటిఫికేషన్ జారీకి ఎన్నికల కమిషన్ సిద్ధం

### ఆలస్యమైతే ఏప్రిల్‌లోనే ఎన్నికలు



హైదరాబాద్ : రాష్ట్రంలో బిసి రిజర్వేషన్లు ఖరారైన వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలకు నోటిఫికేషన్ వెలువడనున్నది. బిసి రిజర్వేషన్లకు సంబంధించి ఏర్పాటైన డెడికేటెడ్ కమిషన్ త్వరలో ప్రభుత్వానికి నివేదిక సమర్పించనున్నట్లు సమాచారం. ఆ నివేదికపై చర్చించిన తర్వాత స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్‌సి, ఎస్‌టి, బిసి రిజర్వేషన్ల కోటానపు రాష్ట్ర ప్రభుత్వం ఖరారు చేయనున్నది. అనంతరం రిజర్వేషన్ల ఖరారుతో పాటు ఎన్నికల తేదీలపైనా రాష్ట్ర ఎన్నికల కమిషన్(ఎస్ఇసి)కి ప్రభుత్వం తర నిర్ణయం తెలియజేయనున్నది. అయితే రిజర్వేషన్లు ఖరారు చేసి, ప్రభుత్వ తన నిర్ణయాన్ని తెలియజేసిన వెంటనే ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చేలా ఎస్ఇసి సిద్ధంగా ఉన్నది. రాష్ట్రంలో మార్చి 5 నుంచి 25 వరకు ఇంటర్ పరీక్షలు, మార్చి 21 నుంచి ఏప్రిల్ 2 వరకు పదో తరగతి పరీక్షలు ఉన్న నేపథ్యంలో ప్రభుత్వం త్వరగా నిర్ణయం తీసుకుంటే పరీక్షలకు ముందే

2లో

## ఆప్ కొత్త ఎమ్మెల్యేలతో
# కేజ్రీ భేటీ

### ప్రజల కోసం పాటుపడాలని వినతి



న్యూఢిల్లీ : ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఢిల్లీలో అధికారం కోల్పోయిన మరునాడు ఆదివారం పార్టీ అధినేత అర్వింద్ కేజ్రీవాల్ నగరంలోని తన ఫిరోజ్‌షారోడ్ నివాసంలో కొత్తగా ఎన్నికైన 22 మంది ఎంఎల్‌ఎలతో సమావేశమయ్యారు. ప్రజల కోసం పని చేయవలసిందిగా వారిని ఆయన కోరారు. పదవీ విరమణ చేసిన ముఖ్యమంత్రి, 22 మంది ఆప్ ఎంఎల్ ఎలలో ఒకరైన ఆతిశీ సమా వేశం అనంతరం విలేకరులతో మాట్లా డుతూ, పార్టీ నిర్మాణాత్మక ప్రతిపక్షం పాత్ర పోషిస్తుందని, కాషాయ పార్టీ తన వాగ్దానాలు అమలు చేసేలా

2లో

## బీసీల జనాభా తగ్గించారు..

అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'కులగణనలో ఐదున్నర శాతం జనాభాను తగ్గించారు. దాదాపు 22 లక్షల మంది ఉన్న వారిని లేనట్లు చిత్రీకరించారు. బీసీల జనాభాను తగ్గించారు. కులగణన పూర్తిగా తప్పుల తడక. కులగణన చిత్తుకాగితంతో సమానమని కాంగ్రెస్ ఎమ్మెల్సీ తగులబెట్టారు. బీసీలకు అన్యాయం చేసి తప్పించుకునే ప్రయత్నం చేయవద్దు. రిజర్వేషన్లు 42 శాతమని బీసీ డిక్లరేషన్‌లో చెప్పిన విధంగా మాట నిలబెట్టుకోవాలి. అసెంబ్లీలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లు పెట్టాలి. గతంలో బీసీలకు 50శాతానికి పైగా రిజర్వేషన్లు ఇచ్చాం. అసెంబ్లీ, ఎంపీ, స్థానిక ఎన్నికల్లో అత్యధిక సీట్లు కేటాయించాం' అని కెటిఆర్ చెప్పారు.

## 2026 నాటికి నక్సలిజం అంతం



ఆ తరువాత నక్సలిజం కారణంగా దేశంలో ఏ పౌరుడూ ప్రాణం కోల్పోవలసి రాదు' అని అమిత్ షా 'ఎక్స్'లో హిందీ పోస్ట్‌లో తెలిపారు. భారత్‌ను నక్సల్ రహితంగా చేసే దిశగా భద్రత దళాలు ఛత్తీస్‌గఢ్ బీజాపూర్‌లో భారీ విజయం సాధించారని హోమ్ శాఖ మంత్రి తెలిపారు. ఆ ఘటనలో 31 మంది నక్సలైట్లు హతమయ్యారని, భారీ ఎత్తున ఆయుధాలు, పేలుడు వస్తువులు స్వాధీనం చేసుకున్నారని ఆయన తెలిపారు. 'మానవాళి వ్యతిరేక నక్సలిజాన్ని అంతం చేసే యత్నం'లో భద్రత దళాలు తమ ధీర జవాన్లు ఇద్దరిని కూడా కోల్పోయాయని, ఆ హీరోలకు దేశం సదా రుణపడి ఉంటుందని అమిత్ షా తెలిపారు. 'అమరులైన జవాన్ల కుటుంబాలకు నా హృదయపూర్వకక సంతాపం తెలియజేస్తున్నాను' అని అమిత్ షా తన పోస్ట్‌లో పేర్కొన్నారు.

## ఢిల్లీ సిఎంగా ఆతిశీ రాజీనామా

ఆతిశీని సక్సేనా కోరినట్లు ఎల్‌జి కార్యాలయం తెలియజేసింది. ప్రధాని నరేంద్ర మోడీ విదేశీ పర్యటన నుంచి తిరిగి వచ్చిన తరువాత వచ్చే వారం ప్రభుత్వం ఏర్పాటుకు అవకాశం ఇవ్వాలని బిజెపి కోరవచ్చునని పార్టీ నేతలు సూచించారు. 'లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా సిఎం ఆతిశీ రాజీనామా పత్రాన్ని అందుకున్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పడేంత వరకు తన పదవిలో కొనసాగవలసిందిగా ఆమెను ఆయన కోరారు' అని ఢిల్లీ రాజ్ నివాస్ తన అధికార 'ఎక్స్' వేదిక నుంచి పోస్ట్‌లో వివరించింది. ఎల్‌జి శనివారం ఢిల్లీ శాసనసభను రద్దు చేశారు. 70 అసెంబ్లీ సీట్లలోకి 48 సీట్లు గెలుచుకున్న బిజెపి సుమారు 27 ఏళ్ల తరువాత ఢిల్లీలో అధికారంలోకి తిరిగి వచ్చింది. ఆప్ 22 సీట్లు గెలుచుకున్నది. ఈ నెల 5న జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఒక్క సీటు కూడా దక్కలేదు. అవినీతి ఆరోపణల నేపథ్యంలో ఆప్ కన్వీనర్ అర్విండ్ కేజ్రీవాల్ సిఎం పదవికి రాజీనామా చేసిన తరువాత నిరుడు సెప్టెంబర్‌లో ఆతిశీ సిఎం పదవిని అధిష్ఠించారు. తమ పార్టీ ఢిల్లీలో 'నిర్మాణాత్మక ప్రతిపక్ష' పాత్ర పోషిస్తుందని ఆప్ అధికార ప్రతినిధి ప్రియాంక కక్కర్ ఆదివారం తెలిపారు.

## టియూడబ్ల్యూజే హెచ్ 143 రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా గంగుల రాంగోపాల్



తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్టు సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా సీనియర్ రిపోర్టర్ గంగుల రాంగోపాల్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో ఆదివారం టియూడబ్ల్యూజే హెచ్ 143 మహాసభ ను నిర్వహించారు. మాజీ ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ హాజరయ్యారు. యూనియన్ నూతన కమిటీ లను ఎన్నుకున్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా గంగుల రాంగోపాల్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరయ్యారు వీరితోపాటు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్,టెంజ్ రాష్ట్ర అధ్యక్షుడు రమణ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడిగా చెరుకు గోపాలకృష్ణ



తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడిగా చెరుకు గోపాలకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు..వేములవాడ లో నిర్వహించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా మహాసభ లో ఎన్నికలు జరిగాయి ..రాష్ట్ర అధ్యక్ష్యుడు అల్లం నారాయణ సారథ్యం లో నిర్వహించిన సమావేశం లో ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు %ౌ%కరీంనగర్ జిల్లా కి నూతన కమిటీ ఎన్నుకున్నారు జిల్లా అధ్యక్షుడిగా చెరకు గోపాలకృష్ణ ..,రాష్ట్ర ఎలక్ట్రానిక్ మీడియా ఉపాధ్యక్షుడిగా చేపూరి వేణుగోపాలరావు ఎన్నుకోబడ్డారు ..జిల్లా జనరల్ సెక్రటరీగా బోనాల తిరుమల్ ,కోశాధికారిగా జెర్రిపోతుల సంపత్ ఎన్నుకోబడ్డారు %ౌ% రాబోయే రోజుల్లో జర్నలిస్ట్ ల సంక్షేమం కోసం కృషి చేయాలని జిల్లా నూతన కమిటీకి సూచించారు రాష్ట్ర అధ్యక్ష్యుడు అల్లం నారాయణ. ఈ కార్యక్రమం లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి పలువురు జర్నలిస్ట్ లు హాజరయ్యారు .

# వడివడిగా ఫ్యూచర్ సిటీకి అడుగులు

ఈ నేపథ్యంలో అక్కడ గ్రీన్ ఫీల్డ్ రహదారి ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నారు. భవిష్యత్ ప్రణాళికలు, ట్రాఫిక్ అవసరాలను అనుసరించి కొత్తగా రహదారుల అనుసంధానం కోసం ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసకుంది. ప్రస్తుతం ఉన్న ఔటర్ రింగ్ రోడ్డు నుంచి శ్రీశైలం నేషనల్ హైవే వరకు 40 కి.మీ పొడవునా గ్రీన్‌ఫీల్ రోడ్డును నిర్మించాలని ప్రభుత్వం సిద్ధమైంది. ప్రాజెక్టుకు ఆర్థిక శాఖ నుంచి గ్రీన్ సిగ్నల్ : పురపాలక శాఖ పర్యవేక్షణలో చేపడుతున్న గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్టుకు ఆర్థిక శాఖ నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చింది. గ్రీన్ ఫీల్డ్ ప్రాజెక్టుల్లో భాగంగా నిర్మిస్తున్న 9 రేడియల్ రహదారుల్లో అతి పెద్దదైన ఎయిర్‌పోర్టు నుంచి ఫ్యూచర్ సిటీ వరకు నిర్మించనున్న తొలి దశలో భాగంగా రావిర్యాల నుంచి అమనగల్ వరకు నిర్మించనున్న 41.5 కి.మీ రహదారికి సంబంధించి పనులకు ఆర్థిక శాఖ ఆమోదం తెలిపింది. ఈ మేరకు రూ.2000 కోట్లు మంజూరు చేస్తూ పనుల ప్రారంభానికి పచ్చజెండా ఊపింది. ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్)ను, రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్)ను అనుసంధానం చేస్తూ ఓఆర్ఆర్ ఎగ్జిట్ నంబరు 13 రావిర్యాల నుంచి రంగారెడ్డి జిల్లా అమన్‌గల్ మండలం ఆకుతోటపల్లి వరకు నిర్మించనున్న ఈ రహదారి ఫ్యూచర్ సిటీ నుంచి వెళ్లి స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీని చేరుతుంది. రెండుదశల్లో నిర్మాణం కానున్న ఈ ప్రాజెక్టు పనుల్లో తొలిదశలో 20 కి.మీ కోసం రూ.2000 కోట్లు విడుదల చేసేందుకు ఆర్థిక శాఖ ఆమోదం తెలిపింది. 15 గ్రామాల్లో 916 ఎకరాల సేకరణ : రేడియల్ రోడ్డు తొలిదశ కోసం ఆరు మండలాల్లోని 15 గ్రామాల్లో 916 ఎకరాలు సేకరించనున్నారు. మహేశ్వరం మండలంలో కొంగరకుర్దు, కందుకూరు మండలం లెమూరు, తిమ్మాపూర్, రాచలూరు, గుమ్మడవెళ్లి, పంజాగూడ, మీరా?న్‌పేట్, ముచ్చెర్ల, కడ్తాల్ మండలంలో కడ్తాల్, ముద్విన్, అమన్‌గల్ మండలంలో అమన్‌గల్, ఆకుతోటపల్లి, యాచారం మండలంలో కుర్మిద్ది, ఇబ్రహీంపట్నం మండలం ఫిరోజ్‌గూడ, కొంగరకలాన్ ఉన్నాయి. 916 ఎకరాల్లో 568 ఎకరాలు ప్రైవేట్ వ్యక్తుల నుంచి సేకరణ చేయాల్సి ఉంది. 156 ఎకరాలు తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (టీజీఐఐసీ)కు సంబంధించినది. 169 ఎకరాలు అటవీ భూమి, ఇతరుల ఆక్రమణలో ఉన్న అసైన్డ్ భూమి 23 ఎకరాలైతే ఈ ప్రాంతంలో భూముల విలువ రూ.కోట్లలో ఉండటంతో ప్రత్యేక పట్టణ ప్రణాళిక పథకం అమలు చేయడానికి పురపాలక శాఖ సన్నద్ధమైంది. ల్యాండ్ పూలింగ్ పథకం అమలు : రహదారికి ఇరువైపులా కిలోమీటరు వరకు ఉన్న భూములకు హెచ్‌ఎండీఏ ల్యాండ్ పూలింగ్ పథకాన్ని అమలు చేయనుంది. సుమారు 519 ఎకరాలు మిగిలే అవకాశం ఉందని అంచనా వేసిన అధికారులు రోడ్లు, పార్కులు, ఇతర మౌలిక వసతులకు కేటాయించగా మిగిలిన 354 ఎకరాల్లో 60 శాతం భూ యజమానుల వాటాగా, 40 శాతం హెచ్‌ఎండీఏ వాటాగా ప్రతిపాదించారు. భూసేకరణకు సంబంధించి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రకటన కూడా జారీ చేశారు. 41.5 కిలోమీటర్ల మేర నిర్మించే గ్రీన్‌ఫీల్ రేడియల్ రోడ్డుకు ఇరువైపులా సమీకరించే భూముల్లో లాజిస్టిక్ పార్కులు, పారిశ్రామిక కారిడార్లను ఏర్పాటుచేయనున్న నేపథ్యంలో ఆ భూముల్లో లే అవుట్లు చిన్న చిన్న బిట్లుగా కాకుండా పెద్ద బిట్లు వచ్చేలా వేయనున్నారు. అంటే 200 గజాలు, 500 గజాలు ఇలా కాకుండా ఎకరం, రెండెకరాల నుంచి అవసరమైతే 10 ఎకరాల వరకు ఒకే బిట్ ఉండేలా అభివృద్ధి చేయనున్నారు. ఇంత పెద్ద బిట్లు వేస్తే ఒక ఎకరానికి రానున్న అభివృద్ధి చేసిన స్థలం కూడా పెరుగుతుంది. ఈ కారణంగానే ఒక ఎకరా.. లే అవుట్‌లో రోడ్లు, ఇతర సౌకర్యాల కోసం 31.51 శాతం భూమి మాత్రమే పోగా, ఏకంగా 68.49శాతం మేర భూమి అభివృద్ధి చెందిన ప్లాటుగా వస్తుందని అంచనా. ఇందుకు సంబంధించి ఇప్పటికే రెండు నమూనాలను కూడా సిద్ధం చేశారు. ఒక నమూనాలో కిలోమీటరు మేర, మరో నమూనాలో అర కిలోమీటరు మేర భూ సమీకరణ చేసి, వాటిలో లాజిస్టిక్ పార్కులు, పారిశ్రామిక కారిడార్లను ఏర్పాటుచేస్తారు. ఈ రెండింటిలో ఏ విధానాన్ని అనుసరించినా సమీకరించిన భూములను ఎకరంన్నర నుంచి పదెకరాల వరకు పెద్ద పెద్ద బిట్లుగా వచ్చేలా లే అవుట్‌ను అభివృద్ధి చేయనున్నారు. పెద్ద కంపెనీలకు ఇచ్చేలా లే అవుట్ : పారిశ్రామిక కారిడార్లు, లాజిస్టిక్ పార్కుల ఏర్పాటుకు పెద్ద పెద్ద కంపెనీలకు ఇచ్చేలా లే అవుట్ ఉండనుంది. ఆ భూముల్లో రోడ్ ఏరియా (లే అవుట్‌లో రోడ్డు నిర్మాణం), సోషల్ ఇన్‌ఫ్రా ఏరియా, సౌకర్యాలకు, పార్కింగ్ కోసం భూమిని విభజించనున్నారు. సమీకరించిన భూములను అభివృద్ధి చేసి రోడ్లు, పార్కులు, సోషల్ ఇన్‌ఫ్రా ఏరియా, తదితర సౌకర్యాలకు పోగా మిగిలిన భూమిలో 60 శాతం రైతులకు ఇవ్వనున్నారు. 40 శాతం ప్రభుత్వం వాటాగా ఉంటుంది. ఒక ఎకరంలో రోడ్ల నిర్మాణం, సోషల్ ఇన్‌ఫ్రా, సౌకర్యాలకు, పార్కింగ్ ఏరియాలకు కలిపి 31.51శాతం మేర భూమి పోగా, మిగిలిన 68.49శాతం మొత్తంలో 60శాతం మేర.. అంటే 41.09 శాతం రైతులకు, మిగిలిన 27.39 (40శాతం) శాతం హెచ్‌ఎండీఏకు వాటా ఉండనుంది. ఒకవేళ అర ఎకరంలో అయితే సౌకర్యాల నిర్మాణాలన్నింటికీ కలిపి 36.27శాతం భూమి పోగా, మిగిలిన మొత్తం 63.73 శాతం మొత్తంలో 60శాతం మేర అంటే 38.23శాతం రైతులకు, మిగిలిన 25.49 శాతం హెచ్‌ఎండీఏకు వాటా ఉంటుంది.

## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

ఈ ఎదురుకాల్పుల ఘటనలో ఇద్దరు భద్రత సిబ్బంది కూడా మరణించినట్లు, మరి ఇద్దరు సిబ్బంది గాయపడినట్లు పోలీసులు తెలియజేశారు.ఈ ఘటనలో ఛత్తీస్‌గఢ్‌లో ఈ ఏడాది ఇంత వరకు వేర్వేరు ఎన్‌కౌంటర్లలో 81 మంది నక్సలైట్లను భద్రత బలగాలు మట్టుబెట్టాయి. ఆదివారం ఉదయం నక్సలైట్ల వ్యతిరేక కార్యక్రమంపై వేర్వేరు భద్రత దళాల సంయుక్త బృందం వెళ్లినప్పుడు ఇంద్రావతి నేషనల్ పార్క్ ప్రాంతంలో ఒక అడవిలో తాజా కాల్పుల పోరు చోటు చేసుకుందని బస్తర్ రేంజ్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ పి సుందర్ రాజ్ వెల్లడించారు. 'ఈ ఎన్‌కౌంటర్‌లో 31 మంది నక్సలైట్లు హతులయ్యారు' అని ఆయన తెలిపారు. ఘటన ప్రదేశం నుంచి భారీ స్థాయిలో ఆయుధాలు, పేలుడు వస్తువులను కూడా స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలియజేశారు. ఇద్దరు భద్రత సిబ్బంది రాష్ట్ర పోలీస్ జిల్లా రిజర్వ్ గార్డ్ (డిఆర్‌జి)కి చెందిన ఒకరు, ప్రత్యేక టాస్క్ ఫోర్స్ (ఎస్‌టిఎఫ్)కు చెందిన మరొకరు కూడా ఈ కాల్పుల పోరులో మరణించినట్లు, మరి ఇద్దరు సిబ్బంది గాయపడినట్లు ఆయన చెప్పారు. క్షతగాత్రులైన ఇద్దరు జవాన్లకు ప్రాణాపాయం తప్పిందని, వారిని చికిత్స నిమిత్తం మెరుగైన వైద్య కేంద్రానికి హెలికాప్టర్‌లో తరలిస్తున్నారని ఆయన తెలిపారు. అదనపు భద్రత సిబ్బందిని ఆ ప్రదేశానికి హుటాహుటిని తరలించినట్లు, ఆ ప్రాంతంలో గాలింపు కొనసాగుతున్నట్లు ఆయన చెప్పారు. ఈ ఏడాది ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్‌లలో మరణించిన 81 మంది నక్సలైట్లలో 65 మంది ఏడు జిల్లాలతో కూడిన బస్తర్ డివిజన్‌లో హతమయ్యారు. నిరుడు ఛత్తీస్‌గఢ్‌లో వేర్వేరు ఎన్‌కౌంటర్లలో భద్రత బలగాలు 219 మంది నక్సలైట్లను మట్టుబెట్టాయని పోలీసులు తెలియజేశారు.

## 13న యుఎస్ అధ్యక్షుడు ట్రంప్‌తో ప్రధాని మోడీ భేటీ



ఆయన 13న ట్రంప్‌తో భేటీ కావచ్చు. ఎలాన్ మస్క్, ఇతర యుఎస్ వాణిజ్య ఉన్నతాధికారులతో కూడా సమావేశాలను ప్రతిపాదించారని,, కానీ ఏదీ ఇంకా నిర్ధారణ కాలేదని ఆ అధికారులు చెప్పారు. ఆ చర్చలు ప్రైవేట్‌వి కనుక తమ పేర్లు వెల్లడించవద్దని వారు మీడియాను కోరారు. ఇద్దరు అధినేతలు సమావేశం అయినప్పుడు 'టారిఫ్‌లపై మరింత తీవ్రంగా చర్చ జరగవచ్చు' అని న్యూఢిల్లీ భావిస్తున్నట్లు భారత విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ శుక్రవారం విలేకరులతో చెప్పారు. ట్రంప్ తన తొలి హయాంలో వాణిజ్య పరంగా తీసుకున్న చర్యలకు ప్రతిగా 2019లో యుఎస్ సరకులపై విధించిన కొన్ని టారిఫ్‌లను దశలవారీగా తొలగించేందుకు న్యూఢిల్లీ సిద్ధంగా ఉందని పేర్లు వెల్లడికి ఇష్టపడని అధికారులు సూచించారు. ప్రతీకార సుంకాల జాబితాలో నుంచి ఎనిమిది సరకులను భారత ప్రభుత్వం తొలగించింది. కానీ 20 సరకులకు ఇంకా అధిక సుంకాలు వర్తిస్తున్నాయి. మార్కెట్ సదుపాయంపై కొన్ని సమస్యలకు సంబంధించి యుఎస్‌తో పరిమిత వాణిజ్య ఒప్పందాన్ని చర్చించేందుకు కూడా భారత్ సుముఖంగా ఉన్నదని, ట్రంప్ తొలి హయాంలో అటువంటి ఒప్పందం కోసం భారత్ విఫల యత్నంచేసిందని ఆ అధికారులు తెలిపారు. మరింత సమాచారం కోసం మీడియా పంపిన ఇమెయిల్స్‌కు భారత విదేశాంగ మంత్రిత్వశాఖ, వాణిజ్య. పరిశ్రమల మంత్రిత్వశాఖ వెంటనే స్పందించలేదు. ట్రంప్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తరువాత ఆయనను సంతుష్టిని చేసేందుకు ఆయన ప్రధాన అజెండాకు కీలకమైన పలు చర్యలను మోడీ ప్రభుత్వం ఇప్పటికే తీసుకున్నది. ఆధునిక మోటార్‌బైక్‌లతో సహా దిగుమతి సుంకాలపై భారత్ క్రితం వారం తన బడ్జెట్‌లో గణనీయమైన కోతలు విధించింది. ఆ సుంకాలు హార్లీ డేవిడ్‌సన్ ఇన్‌కార్పొరేటెడ్ వంటి యుఎస్ సంస్థలను ప్రభావితం చేస్తాయి. భారత అధిక దిగుమతి సుంకాల వల్ల నష్టానికి గురవుతున్న యుఎస్ వాణిజ్యానికి ఒక ఉదాహరణగా హార్లీని ట్రంప్ తరచు ఉటంకిస్తున్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులపై రేవంత్ సర్కార్ కుట్ర చేస్తోంది

పక్కనే పదేండ్లు పాలించిన వ్యక్తి ఉన్నా మీ అభ్యర్థి ఎవరంటే చెప్పడం లేదు. మేము లెగిస్తే ఆగమంటారు.. కానీ లేవడం లేదు. బీఆర్ఎస్ వాళ్లవి ఉత్తరకుమార ప్రగల్భాలు. మెదక్ ఎంపీ ఎన్నికల్లో మూడో స్థానానికి పరిమితమై తలకాయలు ఎక్కడ పెట్టుకోవాలో తెలియని స్థితి వారిది. వాళ్లు మళ్లీ పోటీకి దిగితే వారెంటో.. మనమేంటో తెలుస్తుంది. బీఆర్ఎస్‌ది ఇక ముగిసిన అధ్యాయం. ఇప్పుడు తెలంగాణలో బీజేపీ, కాంగ్రెస్ మాత్రమే మిగిలాయి. తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక మూడు రాష్ట్రాల్లో మాత్రమే కాంగ్రెస్ ఉంది. కాంగ్రెస్ ముక్త భారత్‌కు కేవలం మూడడుగుల దూరంలో ఉన్నాం. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మరో దుర్మార్గమైన ఆలోచన చేస్తున్నారు. రిటైర్ అయ్యే ప్రభుత్వ ఉద్యోగులకు రూ.8 వేల కోట్లు ఇవ్వాల్సి ఉంది. అందుకే రిటైర్మెంట్ వయసును మరో నాలుగేళ్లు పెంచే దురాలోచన కాంగ్రెస్ సర్కార్ చేస్తోంది. రేవంత్ సీఎం సీటు నుంచి లెగిస్తే కుర్చీ ఎవరు ఎత్తుకెళ్తారనే పరిస్థితి ఆయనిది. పదకొండేళ్ల మోదీ పాలనలో రూ.2 లక్షలు ఉన్న ఇన్కమ్ ట్యాక్స్ రిలీఫ్‌ను నేడు రూ.12.75 లక్షలకు పెంచుకున్నాం. ఇదీ పేద, మధ్య తరగతి ప్రజల పట్ల బీజేపీకి ఉన్న చిత్తశుద్ధి" అని చెప్పారు.

## ఆప్ కొత్త ఎమ్మెల్యేలతో కేజ్రీ భేటీ

చూస్తుందని చెప్పారు. ప్రజ.లకు సేవ చేయాలని, వారి సమస్యలను పరిష్కరించాలని కొత్తగా ఎన్నికైన ఎంఎల్‌ఎలను కేజ్రీవాల్ ఆదేశించినట్లు ఆమె తెలిపారు. 'ఆప్ నిర్మాణాత్మక ప్రతిపక్షం పాత్ర పోషిస్తుంది, బిజెపి వాగ్దానం చేసినట్లు మార్చి 8 లోగా మహిళలకు నెలకు రూ. 2500 ఇచ్చేలా, ప్రజలకు 300 యూనిట్లు ఉచిత విద్యుత్ సరఫరా చేసేలా, వారికి ఇతర సౌకర్యాలు కొనసాగించేలా ఆప్ చూస్తుంది' అని ఆతిశీ చెప్పారు. ఆప్ ప్రభుత్వం గడచిన పది సంవత్సరాల్లో కల్పించిన సౌకర్యాలను, ఉచిత సేవలను బిజెపి ఆపకుండా ఎంఎల్‌ఎలు చూస్తారని ఆమె తెలిపారు. రానున్న రోజుల్లో ఆప్ శాసనసభా పక్షం సమావేశంలో ప్రతిపక్ష నాయకుని నామినేట్ చేయగలమని ఆతిశీ తెలియజేశారు. ఆప్ ఒక దశాబ్దం తరువాత అధికారం కోల్పోగా బిజెపి 70 అసెంబ్లీ సీట్లలోకి 48 సీట్లతో సుమారు 27 ఏళ్ల తరువాత అధికారంలోకి తిరిగి వచ్చింది.



# బిసి రిజర్వేషన్లు ఖరారైతే.. ఇక 'స్థానిక' సమరమే

నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉన్నది. ప్రధానంగా పదో తరగతి పరీక్షలకు దాదాపు అన్ని గ్రామాలలో పరీక్షా కేంద్రాలు ఉంటాయి. కాబట్టి మార్చి రెండో వారం నాటికి ప్రభుత్వ నిర్ణయం వెలువడితే పరీక్షలకు ముందే ఎన్నికలు జరుగనున్నాయి. లేదంటే ఏప్రిల్ 2 తర్వాత ఎన్నికలు జరిగే అవకాశం ఉన్నది. స్థానిక సంస్థల ఎన్నికల కోసం రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తు ముమ్మరం చేసింది. ఎన్నికల నిర్వహణ కోసం జిల్లాకు పది మంది చొప్పున మాస్టర్ ఆఫ్ ట్రైనర్స్ , స్టేట్ రిసోర్స్ పర్సన్‌లను ఎంపిక చేసింది. ఎంపిటిసి, జెడ్‌పిటిసి, పంచాయతీ ఎన్నికల్లో పాల్గొనే అధికారులకు రాష్ట్ర ఎన్నికల సంఘం శిక్షణ ఇవ్వనుంది. ఇప్పటికే మాస్టర్ ఆఫ్ ట్రైనర్స్, స్టేట్ రిసోర్స్ పర్సన్‌లకు ఎంసీహెచ్‌ఆర్డీలో ఎన్నికల సంఘం శిక్షణ ఇచ్చింది. మేరకు జిల్లా కలెక్టర్లకు తెలంగాణ ఎలక్షన్ కమిషన్ కీలక ఆదేశాలు జారీ చేసింది. మండల, జిల్లా పరిషత్, పంచాయతీ రిటర్నింగ్ అధికారులను ఫిబ్రవరి 10వ తేదీ లోపు ఎంపిక పూర్తి చేయాలని ఆదేశించింది. పంచాయితీలు, మండల పరిషత్, జిల్లా పరిషత్ ఎన్నికల కోసం ఎంపిక చేసిన రిటర్నింగ్ అధికారులకు ఫిబ్రవరి 12లోపు శిక్షణ పూర్తి కావాలని తెలిపింది. పోలింగ్ ఆఫీసర్స్, అసిస్టెంట్ పోలింగ్ ఆఫీసర్లకు ఈ నెల 15లోపు శిక్షణ పూర్తి చేయాలని సూచించింది. పోలింగ్ సిబ్బందికి మాస్టర్ ఆఫ్ ట్రైనర్స్‌తో శిక్షణ పూర్తి చేయాలని తెలంగాణ ఎలక్షన్ కమిషన్ ఆదేశించింది.

గ్రామాల్లో ఊరందుకోనున్న రాజకీయం

రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించడమే తరువాయి.. ఎన్నికల రంగంలోకి దూకేందుకు స్థానిక నాయకులు సిద్ధంగా ఉన్నారు. సర్పంచ్, ఎంపిటిసి, జెడ్‌పిటిసి ఎన్నికల్లో పోటీ చేయాలనే ఔత్సాహికులు తమ వ్యూహాలను సిద్ధం చేసుకుంటున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు నోటిఫికేషన్ వెలువడిన వెంటనే గ్రామాల్లో మళ్లీ రాజకీయం ఊపందుకోనుంది. ఒకవైపు ప్రజల్లో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి నాయకులు, యువకులు చొరవ చూపుతున్నారు. గ్రామాలలో మహిళా సంఘాలు, స్వయం సహాయక బృందాలు, యువజన సంఘాలతో నిత్యం సమావేశమవుతున్నారు. గ్రామంలో ముఖ్య నాయకులు, పెద్దలను కలుస్తూ వారి ఆశీస్సులు పొందే ప్రయత్నం చేస్తున్నారు. పంచాయతీ, మండల, జిల్లా పరిషత్ ఎన్నికల్లో పోటీకి యువత ఉత్సహం చూపుతోంది. ముఖ్యంగా మొదట జరిగే సర్పంచ్ ఎన్నికలపై ఎక్కువ మంది ఆసక్తి చూపుతున్నారు. ఆయా పార్టీల్లోని నాయకులు, కార్యకర్తలు, ఏ పార్టీలో సభ్యత్వం లేని వారు కూడా ఆయా పార్టీల మద్దతు కూడగట్టి పోటీచేయాలనే ఆసక్తితో ఉన్నారు.

ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్న పార్టీలు

రాబోయే పంచాయతీ ఎన్నికలకు గ్రామస్థాయి నుంచి పార్టీ శ్రేణులను సమాయత్తం చేసేందుకు ఆయా రాజకీయ పార్టీలు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. జిల్లాలవారీగా పార్టీ పరిస్థితులను సమీక్షించి అన్ని జిల్లాల్లో పూర్తి స్థాయి పట్టు సాధించేందుకు వ్యూహాలను సిద్ధం చేసుకున్నాయి. పార్టీ కేడర్‌లో ఉత్సాహం నింపేందుకు జిల్లాలవారీగా ఆయా పార్టీల అగ్రనేతలు సమావేశాలు నిర్వహిస్తున్నారు. అందుబాటులోకి వచ్చిన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ నిత్యం కార్యకర్తలకు అందుబాటులో ఉండే విధంగా ఆయా పార్టీల నేతలు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. వీటితోపాటు ఎక్స్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్,వాట్సాప్ వంటి సోషల్ మీడియా ద్వారా పార్టీకి సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు చేరవేసేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఆయా పార్టీల వ్యవహారాలలో ఇప్పటివరకు కొనసాగుతున్న విధానాలను సమీక్షించుకుని అవసరమైన అంశాలలో కొన్ని మార్పులు చేయనున్నట్లు తెలిసింది. ప్రధానంగా మూసపద్ధతికి స్వస్తి పలికి ఆధునిక విధానాలను అందుబాటులోకి తీసుకువచ్చే విషయంపై కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. ఆశావహులు స్థానికంగా అందుబాటులో ఉన్న కళాకారులు, పాటల రచయితలతో తమ పేర్లపై పాటలు రాయించుకుంటున్నారు. ఎన్నికల్లో అనుసరించాల్సిన ప్రచార వ్యూహాలపై ఇప్పటి నుంచే సన్నద్ధమవుతున్నారు. ఇప్పటికే పలుమార్లు కాంగ్రెస్ ముఖ్యనేతలు, మంత్రులలో కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కె.సి.వేణుగోపాల్, దీపాదాస్ మున్షీ స్థానిక ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై దిశానిర్ధేశం చేశారు. మంత్రులు జిల్లాల వారీగా బాధ్యత తీసుకుని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని చెప్పారు. అలాగే సిట్టింగ్ ఎంఎల్‌ఎలు ఉన్నచోట ఒక విధంగా, ప్రతిపక్ష ఎంఎల్‌ఎలు ఉన్నచోట మరో విధమైన వ్యూహాలు అనుసరించి సాధ్యమైనంత ఎక్కువ స్థానాలు గెలవాలని తెలిపారు. ఏడాది పాలనలో కాంగ్రెస్ అందించిన సంక్షేమ ఫలాలు ప్రజలకు వివరించాలని సూచించారు. అలాగే బిఆర్ఎస్ తమ పార్టీ శ్రేణులను స్థానిక సమరానికి సిద్ధం చేస్తున్నది. ఏడాది కాంగ్రెస్ పాలనలో కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి ఎక్కువ స్థానాలు గెలిచేందుకు బిఆర్ఎస్ అధిష్టానం వ్యూహాలు సిద్ధం చేసుకుంటుంది.

# క్రిమినల్ కేసుల ఎమ్మెల్యేలు తగ్గుదల

### సగటు ఆస్తి విలువ పెరుగుదల

### ఢిల్లీ ఎన్నికల ఫలితాలపై ఎడిఆర్

న్యూఢిల్లీ : ఎనిమిదవ ఢిల్లీ శాసనసభకు ఎన్నికైన 70 మంది అభ్యర్థుల్లో 31 మందిక తమపై క్రిమినల్ కేసులు ఉన్నాయని వెల్లడించినట్లు ఎన్నికల హక్కుల సంస్థ ఎడిఆర్ తెలియజేసింది. క్రిమినల్ కేసులు ఉన్నాయని ఏడవ అసెంబ్లీలోని 43 మంది ఎంఎల్ఎల కన్నా ఆ సంఖ్య తక్కువ. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన 699 మంది అభ్యర్థులు సమర్పించిన అఫిడవిట్లను విశ్లేషించిన ఎడిఆర్, ఢిల్లీ ఎలక్షన్ వాచ్ తీవ్రమైన క్రిమినల్ కేసులు ఉన్న విజేత అభ్యర్థుల సంఖ్య ఆందోళన కలిగిస్తూనే ఉన్నదని తెలియజేశాయి. కొత్తగా ఎన్నికైన 17 మంది అభ్యర్థులు తీవ్రమైన క్రిమినల్ కేసులు ఎదుర్కొంటున్నారని, హత్యాయత్నం, మహిళలపై నేరాలకు సంబంధించిన కేసులు కూడా వాటిలో ఉన్నాయని విశ్లేషణ పేర్కొన్నది. 2020 ఎన్నికల్లో






విజేతలైన 37 మంది అభ్యర్థులు తమపై తీవ్రమైన క్రిమినల్ కేసులు ఉన్నాయని వెల్లడించారు. 2025లో కొత్తగా ఎన్నికైన ఒక ఎంఎల్ఎ హత్యాయత్నం సంబంధిత కేసులు ఉన్నాయని వెల్లడించగా, మరి ఇద్దరు మహిళలపై నేరారోపణలు ఎదుర్కొంటున్నారు. పార్టీల వారీగా విశ్లేషణ బట్టి 48 మంది బిజెపి ఎంఎల్ఎలలో 16 మంది, ఆప్ 22 మంది ఎంఎల్ఎలలో 15 మంది తమపై క్రిమినల్ కేసులు ఎదుర్కొంటున్నారు. బిజెపి నుంచి ఏడుగురు, ఆప్ నుంచి పది మంది తీవ్ర క్రిమినల్ ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను శనివారం ప్రకటించిన విషయం విదితమే. ఆ విశ్లేషణ ప్రకారం, కొత్తగా ఎన్నికైన 70 మంది శాసనకర్తల మొత్తం ఆస్తుల విలువ రూ. 1542 కోట్లు. అభ్యర్థికి సగటు ఆస్తి విలువ 2020లోని రూ. 14.29 కోట్ల నుంచి రూ. 22.04 కోట్లకు పెరిగింది. సంపద చార్ట్‌లో బిజెపి శాసనకర్తలదే పైచేయి. వారి సగటు ఆస్తి విలువ రూ. 28.59 కోట్లు కాగా, ఆప్ సగటు ఆస్తి విలువ రూ. 7.74 కోట్లు. రూ. 115 కోట్లు నుంచి రూ. 259 కోట్లు వరకు ఆస్తులు ఉన్న ముగ్గురు బిజెపి అభ్యర్థులు ఈ ఎన్నికల్లో గెలుపొందారు. దీనికి విరుద్ధంగా ఆప్ నుంచి ముగ్గురు విజేత అభ్యర్థులు రూ. 20 లక్షల లోపు ఆస్తులు ప్రకటించారు. విశ్లేషణ ప్రకారం, విజేత అభ్యర్థుల్లో 44 శాతం మందికి రూ. 10 కోట్లు అంతకుమించి ఆస్తులు ఉన్నాయి. కేవలం 3 శాతం మందికి నికర ఆస్తుల విలువ రూ. 20 లక్షల లోపు ఉంది.



# ‘ఉపాధి’కి తీవ్ర నిధుల కొరత


మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి తీవ్రమైన నిధుల కొరత వెంటాడుతున్నది. 2024- 25 బడ్జెట్లో కేటాయించిన నిధులను విడుదల చేయటంలో తీవ్ర జాప్యం జరుగుతున్నది. ఒక వైపు గ్రామీణ ఉపాధి హామీ పనులకు నిధులు పెంచాలని డిమాండు ఉన్నప్పటికీ అదనంగా నిధులు కేటాయించకపోగా.. గత బడ్జెట్లో పెట్టిన నిధులను కూడా విడుదల చేయటంలో తీవ్ర జాప్యం జరుగుతుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఈ పథకానికి ఎలాంటి అదనపు కేటాయింపులు జరగలేదు. ఫలితంగా కార్మికులకు వేతనాల చెల్లింపులు అసాధారణ జాప్యం జరుగుతున్నది. విశ్వసనీయ సమాచారం ప్రకారం కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ ఈ పథకం కింద వేతనాల కోసం రూ. 4315 కోట్లు ఇవ్వాల్సి ఉంది. అందుకోసం నిధుల బదిలీ ఆదేశాలు (ఎఫ్‌టిఒ) జారీ చేశారు. ఉపాధి హామీ చట్టంలోని సెక్షన్ 3(3) ప్రకారం దినసరి వేతనాలను వారానికి ఒకసారి చొప్పున అందజేయాల్సి ఉంటుంది. ఒకవేళ ఆలస్యమైనా పని పూర్తయిన తర్వాత పక్షం రోజులు దాటకూడదు. ఉపాధి పథకానికి మెటీరియల్ రూపంలో కేంద్రం తన వాటాగా రూ. 5715 కోట్ల బకాయి పడింది. ఉపాధి పనులకోసం ఉపయోగించే సామగ్రి కొనుగోలుకు అయ్యే వ్యయంలో కేంద్రం 60 శాతం, రాష్ట్రం 40 శాతం భరించాల్సి ఉంటుంది. కేంద్రం తన వాటాను విడుదల చేయడంలో జరుగుతున్న జాప్యం కారణంగా భవిష్యత్ ప్రాజెక్టులపై ప్రభావం పడుతుంది. మెటీరియల్ ఖర్చును చెల్లించడంలో జరుగుతున్న నిరంతర జాప్యం ఫలితంగా ముడిసరుకును సరఫరా చేసే స్థానిక సరఫరాదారులు విముకుత చూపుతున్నారు. 2024 సంవత్సరం బడ్జెట్లో ఉపాధి పథకానికి ప్రభుత్వం రూ. 86 వేల కోట్లు కేటాయించింది. అదనంగా నిధులు కేటాయించాలని గ్రామీణాభివృద్ధి శాఖ నుండి పలు విజ్ఞాపనలు వచ్చినప్పటికీ ఆర్థిక శాఖ పట్టించుకోలేదు. పథకానికి తక్కువ నిధులు కేటాయించడం పై విమర్శలు చెలరేగడంతో ప్రభుత్వం స్పందిస్తూ ఇది డిమాండ్‌ను బట్టి నడిచే పథకమని అవసరమైనప్పుడు అదనపు కేటాయింపులు జరుపుతామని తెలిపింది. ఉదాహరణకు 2020- 21 ఆర్థిక సంవత్సరంలో.. అంటే కోవిడ్ సమయంలో కార్మికులు పెద్ద సంఖ్యలో నగరాల నుండి స్వస్థలాల బాటపట్టారు.

# అవినీతి కూపం.. ఆప్‌కు శాపం

అవినీతికి వ్యతిరేకంగా జన్‌లోక్‌పాల్ వ్యవస్థను తీసుకురావాలని గాంధేయవాది అన్నా హజారే 2011లో దీక్ష సాగించినప్పుడు ఆ ఉద్యమంతో ఎదిగిన ఆమ్‌ఆద్మీ పార్టీ అధినేత కేజ్రీవాల్ ఈసారి ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఘోరంగా ఓడిపోవడం చారిత్రక పరిణామం. ఆనాడు అవినీతి వ్యతిరేక ఉద్యమం వల్లనే కేజ్రీవాల్‌కు విపరీతమైన క్రేజీ వచ్చింది. అధికార వ్యవస్థలో వేళ్లూనుకుపోయిన అవినీతి, లంచగొండితనాన్ని భరించలేకపోయిన ఢిల్లీ ప్రజలకు ఆప్ ఒక ఆశాకిరణంగా కనిపించింది. ఆమ్‌ఆద్మీ పార్టీ ఏర్పాటైన కొద్ది నెలల్లోనే 2013 లో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరిగినప్పుడు కాంగ్రెస్‌కు ఉన్న ఓటు బ్యాంకు చాలా వరకు ఆప్‌కు మళ్లింది. ఆ ఎన్నికల్లో మొత్తం 70 స్థానాల్లో కాంగ్రెస్ 8 స్థానాలతో సరిపెట్టుకోగా, ఆప్ 28 స్థానాలను సాధించి కాంగ్రెస్ మద్దతుతో ప్రభుత్వం ఏర్పాటు చేయగలిగింది. కొద్ది కాలానికే ప్రభుత్వం పడిపోవడంతో 2015లో ఎన్నికల్లో ఏకంగా 67 సీట్లు సాధించుకుని ప్రధాన రాజకీయ పక్షాలకు ఆశ్చర్యం కలిగించింది. 2020లో 62 సీట్లు గెలుచుకోగలిగింది. ఢిల్లీ అంటే ఆమ్‌ఆద్మీకి కోటగా కేజ్రీవాల్ మార్చినప్పటికీ మూడోసారి ముఖ్యమంత్రిగా ఉన్న పదవీకాలంలోనే ఆప్‌సర్కారు అవినీతి ఊబిలో కూరుకుపోయింది. అవినీతి మరకలు, కుంభకోణాలు ఆప్ పార్టీ పాలిట శాపంగా మారాయి. మరోసారి ఎలాగైనా ప్రజలు తనను గెలిపిస్తారన్న ధీమాతో కేజ్రీవాల్ ఉన్న తరుణంలో తానే ఓటమిపాలవ్వడం జీర్ణించుకోలేని విషయం. ఈ పరిస్థితిని ఎగ్జిట్ పోల్స్ ముందుగానే అంచనా వేశాయి. ఇటీవల సీ వోటరు సర్వే కూడా ఆప్ సర్కారుపై 43.9 శాతం మంది ఆగ్రహంతో ఉన్నారని, ప్రభుత్వం మారాలనుకుంటున్నారని వెల్లడించింది. మరో 10.9 శాతం మంది కూడా అసంతృప్తితో ఉన్నారని పేర్కొంది. మొత్తం మీద 55 శాతం మంది ఆప్ సర్కారుపై అసంతృప్తిగా ఉన్నారని తేల్చింది. దీని ప్రకారమే ఇప్పుడు ఫలితాలు వెలువడడం గమనార్హం. ఢిల్లీ ఓటర్ల సంఖ్య 1.55 కోట్లు. వీరిలో 67 శాతం మంది మధ్యతరగతి వారే. వారి మనస్తత్వంలో మార్పు వచ్చింది. బడ్జెట్‌లో ఆదాయం పన్ను మినహాయింపు ద్వారా ఢిల్లీలోని మధ్యతరగతిని బిజెపి ఆకట్టుకోగలిగిందని చెబుతున్నారు. బిజెపి ‘వికసిత్ ఢిల్లీ సంకల్ప్ పత్ర’ మేనిఫెస్టో మంత్రం ఢిల్లీ ఓటర్లపై పనిచేసిందని అంటున్నారు. 1998 నుంచి ఢిల్లీలో అధికారంలో లేకపోవడంతో ఈసారి ఎలాగైనా ఢిల్లీ కోటలో పాగా వేయాలని ప్రధాని మోడీ, కేంద్రమంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, జెపి నడ్డాతో సహా కమలనాథులు సర్వశక్తులూ ఒడ్డారు. కేజ్రీవాల్, సిసోడియా, సత్యేంద్ర జైన్ తదితర ఆప్ నేతలను దోషులుగా ఓటర్ల ముందు ముద్ర వేయించారు. కేజ్రీవాల్ సర్కారు గత పదేళ్లలో విద్య, వైద్య రంగాల్లో అనేక వినూత్న పథకాలను అమలు చేయడంతో పాటు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి ఆకర్షణలతో ప్రజలను ఆకట్టుకోగలిగింది. ప్రజాపాలనలో ఆమ్‌ఆద్మీ పాలన ఓ ప్రత్యేక నమూనాగా విస్తృత ప్రచారం కల్పించిన ఆప్ సర్కారు అవినీతి ఆరోపణల ఊబిలో కూరుకుపోవడంతో ప్రతిష్ఠ మసకబారింది. ఢిల్లీలో ప్రజలు కలుషిత నీరు, రోడ్ల అధ్వానంపై తీవ్ర అసంతృప్తి చెందుతుండడంతో యమునా నది నీటిని హర్యానా ప్రభుత్వం విషంగా మార్చి సరఫరా చేస్తుందని ప్రచారం సాగించారు. కానీ ఈ ప్రచారం పనిచేయలేదు. ప్రధాని మోడీ తాను ఆ నీటినే తాగుతానని ప్రచారంలో స్పష్టం చేశారు. హర్యానా సిఎం సైనీ కూడా ఆ నీటిని తాగి చూపించడంతో కేజ్రీవాల్ ఆరోపణలకు నమ్మకం లేకుండా పోయింది. మూడేళ్ల క్రితం కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆప్ సర్కారు తీసుకొచ్చిన నూతన మద్యం విధానంతో రాష్ట్ర ప్రభుత్వానికి రూ. 2026 కోట్ల భారీ నష్టం వాటిల్లిందని కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) తన నివేదికలో బయటపెట్టడం ఆప్‌కు తీరని ఇబ్బంది తెచ్చిపెట్టింది. దీనికి తోడు ఢిల్లీ సిఎం అధికార నివాసం శీష్ మహల్‌కు దాదాపు 33 కోట్ల రూపాయల ప్రజాధనంతో మరమ్మతులు చేపట్టినట్టు కాగ్ నివేదిక వెల్లడించింది. ఇవన్నీ కేజ్రీవాల్ పాలనను ఎండగట్టడానికి బిజెపితో పాటు ఇతర విపక్షాలకు ఆయుధాలుగా ఉపయోగపడ్డాయి. విద్యావంతులైన ఓటర్లు ఈ అవినీతిని మనసులో పెట్టుకుని కేజ్రీవాల్‌కు వ్యతిరేకంగా ఓటు వేశారు. లోక్‌సభ ఎన్నికల సమయంలో కూడా కేజ్రీవాల్ జైలు నుంచి వచ్చి ప్రచారం చేసినా ఢిల్లీలో ఒక్కచోట కూడా ఆప్ అభ్యర్థిని గెలిపించలేకపోయారు. పంజాబ్‌లో ఆప్ మూడు స్థానాలకే పరిమితం కాగా, హర్యానాలో కనీసం పోటీ కూడా ఇవ్వలేకపోయింది. అప్పటికే కేజ్రీవాల్ ప్రతిష్ఠ మసకబారిందన్న విశ్లేషణలు బయటపడ్డాయి. కేజ్రీవాల్, సిసోడియా, సత్యేంద్ర జైన్ తదితరులు జైలుకు వెళ్లి వచ్చి ప్రజల సానుభూతి పొందడానికి ఎంతగానో ప్రయత్నించారు. కేంద్రంలోని కమలనాథుల కుట్రవల్లనే తమపై కేసులు బనాయించి జైళ్లకు తరలించారని చెప్పుకొచ్చారు. అయినా ఓటర్ల సానుభూతి పొందలేకపోయారు. ఎన్నికల ముందు ఏడుగురు ఎంఎల్ఎలు ఆప్‌కు గుడ్‌బై చెప్పడం గట్టి ఎదురు దెబ్బతగిలింది. ఆప్ ఎంఎల్ఎ అభ్యర్థులకు ఎరవేసి, తమ పార్టీని అస్థిరపరిచేందుకు బిజెపి ‘ఆపరేషన్ లోటస్’ కు కుట్ర పన్నుతోందని కేజ్రీవాల్ ఆరోపణలు గుప్పించడం తీవ్ర రాద్ధాంతానికి దారి తీసింది. పలువురు ఎంఎల్ఎ అభ్యర్థులకు ఫోన్ కాల్స్ చేసి రూ.15 కోట్లు ఇప్పిస్తామని ఆశపెట్టినట్టు కేజ్రీవాల్, సహచర నేతలు ఆరోపించడం చివరకు ఎసిబి విచారణకు దారి తీసింది. ఒకప్పుడు హ్యాట్రిక్ విజయాలతో ఢిల్లీ రాష్ట్ర పీఠంపై కూర్చున్న కాంగ్రెస్ ఇప్పుడు ఆ పార్టీ ఉనికే ప్రశ్నార్థకంగా మారింది.

# ఈ ‘ప్రవాసుల’ భవిత ఎలా ఉంటుందో?

దక్షిణాఫ్రికా నుంచి మహాత్మా గాంధీ భారత్‌కు 1915లో తిరిగి వచ్చిన సందర్భంగా నిర్వహిస్తుండే ‘ప్రవాసీ భారతీయ దివస్’ కార్యక్రమంలో ప్రధానులు విదేశాల్లోని భారత సంతతి వ్యక్తులు (పిఐఒలు), ప్రవాస భారతీయులు (ఎన్ఆర్ఐలు)ను ఉద్దేశించి చేసిన ప్రసంగాల్లో వారిని భారతమాత రాయబారులని అభివర్ణించారు. వారు భారత సంస్కృతికి, నాగరికతకు ప్రాతినిధ్యం వహిస్తుంటారు. విదేశాల్లోని భారతీయులు ‘భారత దేశ దూతలు’ అని ప్రధాని నరేంద్ర మోడీ క్రితం నెల భువనేశ్వర్‌లో ప్రవాసీ భారతీయుల సమావేశంలో చెప్పారు. యునైటెడ్ స్టేట్స్ (యుఎస్)లో అక్రమంగా ప్రవేశించారనే ఆరోపణకు గురైన, స్వదేశానికి తిరుగు ప్రయాణం కావలసి వచ్చిన, యుఎస్ సైనిక విమానంలో పంపిన భారత వలసవాదులు మరొక విధంగా రాయబారులు. భారత ప్రతిభ, వ్యాపారం, సంస్కృతి లేదా నాగరికత గురించి కాకుండా అవకాశాల లేమి, ఏదో విధమైన వివక్షకు గురికావడం, దేశంలో నివసించలేక అక్రమ వలస ఇక్కట్లకు లోనుకావడం గురించి ప్రపంచానికి వారు గుర్తు చేస్తుంటారు. మానవ హక్కులు, వ్యక్తిగత స్వేచ్ఛకోసం వారి ఆందోళన కారణంగాను, విదేశాల్లో భారతీయ శ్రామికులకు అధ్వాన చెల్లింపుల దుస్థితి దృష్టాను ఐరోపా కాలనీలకు భారతీయ శ్రామికుల నిర్బంధ తరలింపుపై జాతీయోద్యమ నాయకత్వం సరైన దృష్టి పెట్టకపోవడం భారతమాత ముఖంపై నల్లని మచ్చ. జాతీయవాద నాయకత్వం నుంచి ఒత్తిడితో బ్రిటిష్ ఇండియా ప్రభుత్వం 1915 లో లండన్‌లో సామ్రాజ్యవాద ప్రభుత్వానికి ఒక వినతిపత్రం అందజేసింది: ‘కాంట్రాక్ట్ కూలీల వలస వల్ల కలిగే ఆర్థిక ప్రయోజనం ఏమేరకు ఉన్నప్పటికీ, ఆ ప్రశ్న రాజకీయ అంశం ఏమిటం భారత్‌లో బ్రిటిష్ పాలన శ్రేయస్సు తమ మనస్సులో ఉన్నవారు ఎవరైనా దానిని అలక్ష్యం చేయజాలరు.. మధ్యేవాదం, తీవ్ర దృక్పథం ఉన్న భారతీయ రాజకీయ నాయకులు ఈ వ్యవస్థ ఉనికిని బానిసత్వంగా పేర్కొనడానికి వెనుకాడరు. బ్రిటిష వలసవాద సామ్రాజ్యం దృష్టిలో వారి మొత్తం జాతికి బానిస ముద్ర వేస్తారు.’ ఇప్పటి అక్రమ వలసదారుల ప్రతిపత్తి అనేక విధాలుగా 19వ, 20వ శతాబ్దాల కాంట్రాక్ట్ కూలీలకు భిన్నమైనది ఏమీ కాదు. 20వ శతాబ్దపు కాంట్రాక్ట్ కూలీల మునిమనవళు ,, మనవరాళ్లను భారత మాత విదేశీ ప్రతినిధులుగా భారత్‌లో ఇప్పుడు సన్మానించవచ్చు, కానీ, ఇప్పుడు అక్రమంగా వలస వెళుతున్న భారత మాత పిల్లలు అనేక మంది బ్రిటిష్ ఇండియా నిరుపేదలను బానిసలుగా మార్చినవారి కన్నా భిన్నమైనవారు ఏమీ కాదు. చట్టబద్ధమైన వలసదారులను అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థల వృద్ధికి దోహదకారులుగా స్వాగతిస్తున్నారు. వారు తమతో మానవ వనరులు లేదా ఆర్థిక మూలధనం తీసుకువస్తుంటారు కనుక వారిని స్వాగతిస్తున్నారు. అక్రమ వలసదారులకు ఆఫర్ చేసేందుకు వారి వేతన కూలీ మాత్రమే ఉంటుంది. వారిద్దరికీ ఆతిథ్య ఆర్థిక వ్యవస్థకు సమకూర్చే సత్తా ఉంటుంది. వారిద్దరు స్థానికులనుంచి ఉద్యోగాలను లాక్కోగలరు. అయినప్పటికీ అభివృద్ధి చెందిన దేశాలు చట్టబద్ధమైన వలసను, అక్రమ వలసను వేర్వేరుగా పరిగణిస్తుంటాయి. జనాభా శాస్త్రాలు సాంఘిక దృక్పథాల పాత్రనే పోషిస్తుంటాయి. మరొక వైపు అక్రమ వలసదారులను ఆతిథ్య దేశం, స్వదేశం రెండింటిలో హీనంగా పరిగణిస్తుంటారు. ఆతిథ్య దేశంలో వారిని సంపదగా కాకుండా, ఒక రుణభారంగా చూస్తుంటారు. స్వదేశంలో వారిని సిగ్గుమాలినవారిగా చూస్తుంటారు, వారు దేశానికి అపఖ్యాతి తెచ్చేవారిగా భావించడం అందుకు కారణం. యుఎస్ అధికారులు అక్రమ వలసదారులుగా గుర్తించినవారి సంఖ్యపైన, తిరిగి పంపినవారి సంఖ్యపైన ప్రస్తుతం మీడియా దృష్టి కేంద్రీకరించింది. గత కొవిడ్ అనంతర ఐదు సంవత్సరాల్లో యుఎస్ కస్టమ్స్, సరిహద్దు రక్షణ సంస్థ అక్రమంగా యుఎస్‌లోకి ప్రవేశించే యత్నం చేసిన లక్షా 70 వేల మంది భారతీయ వలసదారులను నిర్బంధించింది. ఈ సందర్భంగా ఆసక్తికరమైనది ఏమిటంటే, అటువంటి అక్రమ వలసదారుల్లో అధిక సంఖ్యాకులు బాగా అభివృద్ధి చెందిన గుజరాత్, పంజాబ్ రాష్ట్రాలకు చెందినవారని తెలుస్తోంది. ఆ రెండు రాష్ట్రాల్లో గణనీయ సంఖ్యలో విదేశాల్లో గుజరాతీలు, పంజాబీలు ఉండడం బంధుత్వాల సాయంతో వలస వెళ్లాలనే మోజుకు, అక్కడ జయప్రదం కావచ్చనే ఆశ ఒక కారణంగా ఉంటున్నది. అయితే, అభివృద్ధి చెందిన రాష్ట్రాల్లో తగిన అవకాశాలు లేకపోవడం కూడా అక్రమ వలసదారుల తెగింపునకు దోహదం చేస్తోంది. అక్రమ వలసదారులను బలవంతంగా తిప్పి పంపించిన వార్త భారతీయుల వలసకు గల ద్వంద్వత్వాన్ని సూచిస్తున్నది. భారత ప్రతిభావంతులను, సంపన్నులను ప్రపంచవ్యాప్తంగా స్వాగతిస్తున్నారు, వారు ఆనందంగా దేశం వీడి వెళుతున్నారు. అయితే, భారత్‌లో ఒత్తిడికి లోనవుతున్నవారిని, తెగిస్తున్నవారిని అంతకంతకు నిరాకరిస్తున్నారు, డొనాల్డ్ ట్రంప్ కూడా ఆ అంతరం చూపుతున్నారు. భారత్‌లో తెగిస్తున్నవారికి ద్వారాలు మూసివేస్తూ, ప్రతిభావంతులకు బాహాటంగా అవకాశాలు కల్పించాలని అనుకుంటున్నానని ట్రంప్ చెప్పారు. ఒక వైపు దిక్కుతోచనివారి అక్రమంగా వలస వెళ్లేందుకు ప్రయత్నిస్తుండగా, మరొక వైపు సంపన్నులు అధిక సంఖ్యలో విలాస జీవనం అన్వేషణలో భారత్‌ను వీడి వెళుతున్నారు. ‘మదుపు ద్వారా’ నివాసాన్ని, విదేశీ పౌరసత్వాన్ని సంపాదించే క్లయింట్లకు సాయం చేసే ‘ప్రపంచ పౌరుల సంస్థ’గా తనను అభివర్ణించుకునే సంస్థ హెన్లీ అండ్ పార్ట్‌నర్స్ 2022లో 6500 మంది సంపన్న భారతీయులు, 2024లో 4300 మంది వేతనం లభించే వలసను కోరుకున్నారని వెల్లడించింది. అభివృద్ధి చెందిన అనేక ఆర్థిక వ్యవస్థలు ఒక ధరకు పౌరసత్వాన్ని ఇవ్వజూపుతున్నాయి. అంతకంతకు అధిక సంఖ్యలో భారతీయులు ఆ ధర చెల్లించేందుకు సుముఖంగా ఉంటున్నారు. 2024 ఆగస్టులో పార్లమెంట్‌లో ఒక ప్రశ్నకు విదేశాంగ శాఖ సహాయ మంత్రి కీర్తివర్ధన్ సింగ్ సమాధానం ఇస్తూ, 2,25,260 మంది భారతీయులు 2022 లోను, 2,16,219 మంది 2023లోను ‘తమ భారతీయ పౌరసత్వాన్ని త్యజించారు’ అని వెల్లడించారు. మొత్తంగా 18,80,559 మంది భారతీయులు 2011 -23 కాలంలో తమ పౌరసత్వాన్ని వదులుకున్నారు. ఇక చివరగా చూస్తే, సహజ పరిణామంగా ఉన్న సీమాంతర వలసను 20వ శతాబ్దంలో మాత్రమే చట్టవిరుద్ధమైనదిగా పరిగణించారు. జీవనోపాధి, అవకాశాల అన్వేషణలో మనుషులు కాలక్రమేణా తరలివెళ్లారు. ‘శ్వేతజాతి అమెరికన్’ జనాభాలో అత్యధిక భాగం యూరప్ నిరుపేదలు, నిరాశాజీవులతో కూడుకున్నదే కానీ యూరోపియన్ ఉన్నత వర్గాలు కాదు. యుఎస్‌కు యూరోపియన్ ఉన్నత వర్గాల వలస 20వ శతాబ్దపు పరిణామం. అది యుద్ధాల మధ్య కాలంలో మొదలై, ఆ తరువాత పెరిగింది. అట్లాంటిక్ మీదుగా నౌకల్లో దాటి యుఎస్‌లోకి ప్రవేశించినవారు యూరప్ బడుగు వర్గాలు, నిరాశాజీవులు. మెరుగైన, స్వేచ్ఛాయుత జీవితం కోరుకుంటున్న అటువంటి వ్యక్తులకు ద్వారాలు తెరచిన అమెరికా ఇప్పుడు ప్రపంచంలోని బడుగు వర్గాల ప్రవేశాన్ని అడ్డుకుంటున్నది. స్వదేశానికి తిరిగి వచ్చిన తరువాత ఈ ‘అక్రమ’ వలసదారులు తాము నిరాశతో వదలివెళ్లిన సమాజాన్ని ఎలా చూస్తారు? ‘అవకాశవాద భూమి’కి వెళ్లి, నామమాత్ర అవకాశాలు కల్పిస్తున్న ప్రదేశానికి తిరిగి రావలసివచ్చిన వారికి జీవితం ఏవిధంగా ఉండబోతోంది? తిరిగి వచ్చినవారి పట్ల, వెనుకకు పంపినవారి పట్ల మనం ఏవిధంగా స్పందిస్తాం? పిఐఒ, ఎన్ఆర్ఐ, రిసి సునాక్‌లు, సత్య నాదెళ్లలు, అజయ్ బంగాలకు ఎంతో గౌరవంగా, ఆడంబరంగా స్వదేశంలో స్వాగతం లభించిం ది. ఇతర ప్రవాసులను మనం ఎలా స్వీకరించాలి?




# సెక్రెటేరియేట్ పొల్యూషన్ ఫ్రీ కాదా..!

### సచివాలయంలో మూలకుపడ్డ బ్యాటరీ వెహికిల్స్



### ఆరో అంతస్థులో రెండు, సెంట్రల్ లాన్ వద్ద మరో రెండుఉద్యోగులు, సందర్శకులకు వినియోగించాలన్న డిమాండ్

హైదరాబాద్: పర్యావరణ హితం రాష్ట్ర ప్రభుత్వం ధ్యేయం. హైదరాబాద్‌ను కాలుష్య రహిత నగరంగా మార్చడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈవీ పాలసీని తీసుకువచ్చి జీవో నెం.41 జారీచేసింది. అయితే రాష్ట్ర పాలనాయంత్రాంగానికి గుండెకాయలాంటి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో పొల్యూషన్ ఫ్రీ చర్యలకు ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటున్న దాఖలాలు లేవు. అంతే కాకుండా ఇప్పటి వరకు సచివాలయంలో అందుబాటులోఉన్న పొల్యూషన్ ఫ్రీ అవకాశాలను కూడా సద్వినియోగం చేసుకోకపోవడం గమనార్హం. వాస్తవానికి ఎలక్ట్రికల్ వాహనాలు(ఈవీ) వినియోగం పెంచేందుకు ప్రభుత్వం రాయితీలను ప్రకటించింది. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం సైతం ఎలక్ట్రికల్ వాహనాలు(ఈవీ) వినియోగం కోసం పాలసీని ప్రకటించగా, ప్రస్తుత ప్రభుత్వం అంతకు ధీటుగా ఎలక్ట్రికల్ వాహనాలు(ఈవీ) పాలసీని ప్రకటించి అందరినీ ఆకర్షించింది. ఈవీ పాలసీలో భాగంగా సచివాలయం పరిధిలో వినియోగం కోసం కొనుగోలుచేసిన బ్యాటరీ వాహనాలు వినియోగించడంలో నాడు కేసీఆర్ ప్రభుత్వం నేడు రేవంత్ రెడ్డి సర్కార్ విఫలమయ్యాయి. సచివాలయం నిర్మాణ సమయంలో, ఆతర్వాత ఒకటి రెండు సందర్భాల్లో మాత్రమే ఎలక్ట్రికల్ వాహనాలను వినియోగించిన సందర్భాలు ఉన్నాయి. ప్రభుత్వం మారాక గత ఏడాదికాలంగా సచివాలయంలో ఉన్న ఎలక్ట్రికల్ వాహనాలు ఎక్కడ ఉన్నవి అక్కడే పార్కింగ్‌లో ఉండడం గమనార్హం. నాలుగు బ్యాటరీ వాహనాలు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో వినియోగం కోసం సుమారు రూ.25లక్షల వరకు ఖర్చుచేసి నాలుగు ఎలక్ట్రికల్ వాహనాలను కొనుగోలు చేసింది. వాటిలో రెండింటిని గ్రౌండ్ ఫ్లోర్‌లోని సీఎం ఎంట్రెన్స్ ఏరియాలో ఉంచారు. మిగతా రెండు సీఎం ఉండే ఆరోవ అంతస్థులో ఉన్నాయి. అయితే ఆరోవ అంతస్థులో ఉన్న ఈవీ వాహనాలను కిందకు దించే అవకాశం లేకపోవడం విశేషం. ప్రారంభంలో వాటిని క్రేన్ ద్వారా ఏకంగా ఆరో అంతస్థులోకి తీసుకువెళ్ళినట్లు ఉద్యోగులు చెబుతున్నారు. అయితే గత ఏడాదికాలంలో వాటిని ఏమాత్రం వినియోగించకపోవడంలో ఔచిత్యం ఏమిటనేది ఉద్యోగులకు, సచివాలయం సందర్శకులకులకు, అంతుపట్టడంలేదు.

చిత్తశుద్ధి లేక... ప్రభుత్వం కొనుగోలుచేసి సచివాలయంలో అందుబాటులో ఉంచిన నాలుగు ఎలక్ట్రికల్ వాహనాలను ఉద్యోగులు, సందర్శకులకు అందుబాటులోకి తీసుకురావాలని పలువురు కోరుతున్నారు. ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో సందర్శకులకు, ఉద్యోగుల రాకపోకలకు ఎలక్ట్రికల్ వాహనాలను వినియోగిస్తున్న తీరును కొందరు ఉదహరిస్తున్నారు. దాంతో పాటు తిరుమలలో కూడా ఎలక్ట్రికల్ వాహనాలను వినియోగిస్తున్న విషయాన్ని గుర్తుచేస్తున్నారు. అందుబాటులో ఉన్న ఎలక్ట్రికల్ వాహనాలను నిత్యం వినియోగించడం వల్ల వాటి పట్ల అవగాహన పెరుగుతుందని అంటున్నారు. సచివాలయంలో ఉన్న ఎలక్ట్రికల్ వాహనాలను ఎంతో కాలంగా వాటిని నిరర్థకంగా ఉంచడం ఏమాత్రం సమంజసం కాదని అభిప్రాయపడుతున్నారు. ఉదయం వేళల్లో ఆర్టీసీ బస్సుల్లో, ప్రైవేటు వాహనాల్లో వచ్చే ఉద్యోగులను ప్రధాన ద్వారాల నుంచి కారిడార్ వరకు వెళ్లేందుకు ఎలక్ట్రికల్ వాహనాలను అందుబాటులోకి తీసుకురావాలని కోరుతున్నారు. అంతే కాకుండా మధ్యాహ్నం మూడు గంటల నుంచి సందర్శకులను ప్రధాన ద్వారం నుంచి కారిడార్ వరకు రాకపోకలకు ఎలక్ట్రికల్ వాహనాలను వినియోగించడం వల్ల సందర్శకుల సమయం ఆదా అవుతుంది.

జీవో నెం.41 రాయితీలు... ప్రభుత్వం ముందుచూపుతో ఎలక్ట్రికల్ వాహనాల కొనుగోలుకు బంపర్ ఆఫర్లను ప్రభుత్వం ప్రకటించింది. దేశ రాజధాని ఢిల్లీ నగరం ఎదుర్కొంటున్న వాహన కాలుష్యం సమస్య హైదరాబాద్ నగరానికి భవిష్యత్తులో ఎదురుకాకుండా ఉండేందుకు ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించడానికి, ప్రభుత్వం వాటి కొనుగోళ్ళపై ఉన్న రహదారి పన్ను, రిజిస్ట్రేషన్ ఫీజులలో వందశాతం మినహాయింపు కల్పిస్తూ జీవో నెం.41 జారీచేసింది. ఈ ఉత్తర్వులు పాలసీ రెండేళ్లపాటు అంటే 2026 డిసెంబర్ 31 వరకు అమలులో ఉంటాయని ప్రకటించింది. అంతే కాకుండా రెండో వాహనం కొనుగోలుకు ఇప్పటి వరకు ఉన్న రెండు శాతం పన్నును కూడా రద్దుచేసింది. ఈ ప్రోత్సాహకం ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు, నాలుగు చక్రాల వాహనాలు, టాక్సీలు, మూడు సీట్ల ఆటోరిక్షాలు, లైట్ గూడ్స్ క్యారియర్లు (మూడు చక్రాల మోడల్‌లతో సహా), ట్రాక్టర్లు, బస్సులు వంటి వాణిజ్య ప్రయాణీకుల వాహనాలకు కూడా వర్తిస్తుందని వెల్లడించింది.

# సంపాదకీయం

## విలువలతోనే పత్రికల మనుగడ

ప్రింట్ మీడియా సంక్షోభం, భవిష్యత్తు అనే అంశం గురించి మాట్లాడుకునే ముందు అసలు భారతదేశంలోకి ప్రింట్ మీడియా ఎలా వచ్చిందనే విషయం గురించి చెప్పుకోవాలి. నిజానికి భారత పత్రికారంగ చరిత్ర చాలా అపూర్వమైనదీ, పురాతనమైనదీ కూడా. మన దేశంలో 245 సంవత్సరాల క్రితం మొట్టమొదటి పత్రిక ప్రారంభమైంది. అది కూడా భారతీయుడు ప్రారంభించింది కాదు, ఐర్లాండ్ దేశానికి చెందిన జేమ్స్ అగస్టే హిక్కి అనే ఒకాయన అప్పటి బ్రిటిష్ ఇండియా రాజధాని కలకత్తాలో 'బెంగాల్ గెజిట్' అనే పత్రిక ప్రారంభించారు. అప్పట్లో బ్రిటిష్ ఇండియాకి కలకత్తా రాజధానిగా ఉండేది. అక్కడే ఈ పత్రిక ఎందుకు ప్రారంభించారంటే అప్పటి బ్రిటిషర్ల వినోదం కోసం అని చెప్పాడాయన. ఆ తర్వాత ఆ పత్రిక.. జనానికి సమాచారం అందజేసే దినపత్రికగా రూపాంతరం చెందింది. ఆ తర్వాత స్వాతంత్ర్య పోరాట కాలంలో మన నాయకులు చాలా మంది పత్రికలు నడిపారు. మహాత్మా గాంధీ యంగ్ ఇండియా, హరిజన్, నవజీవన్, ఇండియన్ ఒపీనియన్ వంటి పత్రికలు నడిపారు. బాబా సాహెబ్ అంబేద్కర్.. మూర్తినాయక్, బహిష్కృత భారత్ అనే రెండు మరాఠీ పత్రికలు నడిపారు. జవహర్ లాల్ నెహ్రూ నేషనల్ హెరాల్డ్ అనే పత్రికను స్వాతంత్ర్యోద్యమ కాలంలోనే ప్రారంభించారు. అది చాలా కాలం మనుగడలో ఉంది. ఇప్పుడు ఆ పత్రిక 'టెయింటెడ్'గా తయారైంది. దానిపై ఎన్నో కేసులు వస్తున్నాయి. మోతీలాల్ నెహ్రూ ఇండిపెండెంట్ అనే పత్రిక ప్రారంభించారు. ఆయన 'హోమ్ రూల్ ఫర్ ఇండియా' అనే నినాదంతో ఆయన ఈ పత్రిక నడిపారు. లాలా లజపతి రాయ్ ఉర్దూలో 'వందేమాతరం' పేరిట పత్రిక నిర్వహించారు. ఇదంతా ఎందుకు చెప్పవలసి వస్తున్నదంటే, స్వాతంత్ర్య పోరాటానికి సంబంధించిన సమాచారాన్ని ప్రజలకు చేరవేసే క్రమంలో పత్రికలు ఉండాల్సిన అవసరం ఉందని అప్పట్లో భావించారు. ఇలా స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న నాయకులు, యోధులు చాలామంది స్వాతంత్ర్య పోరాటం గురించి ప్రజలకు సమాచారం తెలియాలని భావించి పత్రికలు నడిపారు. అప్పట్లో ఒక లక్ష్యంగా ప్రారంభమైన పత్రికల స్వభావం క్రమక్రమంగా ఎలా మారుతూ వచ్చిందో చెప్పుకోవాలి. స్వాతంత్ర్యం వచ్చాక, తమ లక్ష్యం నెరవేరింది కాబట్టి ఇక ఈ పత్రికలు ఎందుకు? అంటూ తొలి ప్రధాన మంత్రి జవహర్ లాల్ నెహ్రూ అధ్యక్షతన ఒక సమావేశం జరిగింది. చాలా మంది 'ఇక ఇప్పుడు పత్రికలు అవసరం లేదు' అన్నారు. ఎందుకంటే అప్పటికే పత్రికల్లో అసత్యాలు, అర్ధ సత్యాలు రాయడం మొదలైంది. అయితే మెజారిటీ పత్రికలు అలా లేవు. అవి విలువల్ని పాటిస్తూ, ప్రజలకు సమాచారం తెలిపే బాధ్యత నిర్వర్తిస్తున్నాయి. అయితే 'ఇక పత్రికలు ఎందుకు?' అనే వాదనను జవహర్ లాల్ నెహ్రూ అంగీకరించలేదు. 'పత్రికలు ఏం రాసినా సరే, అవి ఉండాల్సిందే. ప్రజాస్వామ్యంలో పత్రికలు అనేవి అవసరం' అని నొక్కి చెప్పడమే కాకుండా, వాటికి ఒక ప్రత్యేకమైన హోదా ఉండాలంటూ ఆయన 1952లో ఒక ప్రెస్ కమిషన్ వేశారు. ప్రెస్ కమిషన్ నివేదికలో భాగంగానే ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆవిర్భవించింది. అలాగే సమాచారాన్ని సేకరించి వార్తలు రాసి ప్రజలకు అందజేసే పనిని ఒక పవిత్ర లక్ష్యమని నెహ్రూ పేర్కొన్నారు. కాబట్టి జర్నలిస్టులకు ఒక ప్రత్యేకత ఉండాలి. అందరిలాగా ఉండకూడదు అని చెప్పి ఆయన వర్కింగ్ జర్నలిస్టుల చట్టం తీసుకొచ్చారు. ఈ చట్టం ప్రకారం ఉద్యోగ భద్రతతో సహా చాలారకాల వెసులుబాట్లు కల్పించారు. ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి వేజ్ బోర్డు వేయాలని కూడా ప్రెస్ కమిషన్ సిఫారసు చేసింది. అయితే ఇప్పుడున్న ప్రభుత్వాలు ఈ చట్టాలన్నిటినీ రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్స్ తీసుకొచ్చాయి. అంటే, ఇవాళ జర్నలిస్టులకు, ఇతర రంగాల్లో పని చేస్తున్నవారికీ తేడా ఏమీ లేదన్నమాట. ఆ నిబంధనలు ఇంకా అమలులోకి రానప్పటికీ ప్రస్తుతం అధికారంలో ఉన్న కేంద్ర ప్రభుత్వం వాటిని అమలు పరచడానికి సిద్ధంగా ఉంది. నెహ్రూ అంత ప్రజాస్వామ్యబద్ధంగా ఉన్నప్పటికీ, ఆయన కుమార్తె ఇందిరా గాంధీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎమర్జెన్సీ విధించి ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాని రద్దు చేశారు. వాక్ స్వాతంత్ర్యం, భావప్రకటన స్వేచ్ఛ లేకుండాపోయాయి. 1978లో జనతా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మొరార్జీ ప్రభుత్వం రెండవ ప్రెస్ కమిషన్ వేసి, ప్రెస్ కౌన్సిల్‌ను పునరుద్ధరించింది. ఈ మార్పులన్నీ జరుగుతున్న సమయంలోనే వార్తా పత్రికలు వ్యాపార దృష్టిని అలవరచుకోవడం మొదలుపెట్టాయి. అంటే.. లక్ష్యం నుంచి వృత్తిగా మారి, వృత్తి నుంచి వ్యాపారం వైపు పత్రికలు మళ్ళిన తర్వాతనే ప్రింట్ మీడియా పతనం ప్రారంభమైంది. పతనం అంటే చాలా మంది అంగీకరించకపోవచ్చు. నా ఉద్దేశంలో పతనమంటే పత్రికలు లేకుండాపోవడం కాదు, విలువల రీత్యా పతనం ప్రారంభమైందని. వార్తాపత్రికలను ఏ ఉద్దేశంతో నడపాలో, ఏ లక్ష్యం కోసం పనిచేయాలో వాటినుంచి యాజమాన్యాలు పక్కకు జరిగి ధనార్జన ధ్యేయంగా చేసుకున్నాయి. ఎనభయ్యవ దశకం చివర్లో ఈ ధోరణి ప్రబలింది. అప్పట్లో నేను 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్'లో పని చేస్తున్నాను. ఒకసారి మా యజమాని ఒక పుస్తకం పంపించారు. దానిమీద 'మీరు చదవండి, పత్రికలో పని చేస్తున్న హెడ్స్ అందరితో కూడా చదివించండి' అని నోట్ పెట్టారు. అదొక అమెరికన్ రచయిత రాసిన పుస్తకం. దాని శీర్షిక ఏమిటంటే 'వేర్ ది న్యూస్ రూమ్స్ ఆర్ రూల్ బై ఎంబిఏస్' అని. అంటే మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ చేసిన వాళ్ళు న్యూస్ రూమ్స్‌లో పై పొజిషన్స్‌లో ఉండాలని దాని అర్థం. పత్రికలతో వ్యాపారం ఎలా చేయొచ్చు అని చెప్పే ఆ పుస్తకాన్ని నేను చదవలేదు సరికదా ఎవరికీ ఇవ్వలేదు కూడా. ఆ పుస్తకం చదివి అందరూ వ్యాపారం చేయడం మొదలుపెడితే పత్రికల్లో వార్తలు రాసేవారు ఎవరూ ఉండరని నేను ఆ పుస్తకాన్ని భద్రంగా కప్ బోర్డులో పెట్టి, ఆ పత్రికకు రాజీనామా చేసిన రోజున దాన్ని నాతోపాటే తీసుకువెళ్లిపోయాను. 1990 చివర్లలో 24 గంటల న్యూస్ ఛానళ్లు వచ్చాక ప్రింట్ మీడియా ప్రాభవం పూర్తిగా తగ్గిపోవడం మొదలైంది. డిజిటల్ మీడియా విజృంభణతో ఇంటర్నెట్, మొబైల్ పరికరాలు సమాచారాన్ని మరింత చేరువ చేశాయి. ఏదైనా సంఘటన జరిగిన మరుక్షణమే అందరికీ తెలిసేలా చేస్తున్నాయి. అదే సమాచారాన్ని వార్తా పత్రిక మరునాడు మనకు అందిస్తున్నది. దీంతో ఉదయం పేపర్ తెరవగానే అన్ని చద్దివార్తలే కనబడుతున్నాయి. వార్తా పత్రికల చెల్లుబాటు తగ్గడానికి ఇదొక కారణం. యువతరం అలవాట్లు మారుతున్నాయి. మొబైల్ డివైస్‌లకు అలవాటు పడిన యువత పత్రికను చేతిలో పట్టుకోవాలంటే నామోషిగా భావిస్తున్నారు. తాజాగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వచ్చాక జర్నలిస్టుల పనులన్నీ కూడా ఈ తరహా యాప్ లే చేసేస్తున్నాయి. వార్తా ఛానళ్లు వచ్చాక చదవడానికంటే చూడటానికే జనం ప్రాధాన్యం ఇస్తున్నారు. ఆ తర్వాత మరో ముఖ్యమైన మార్పు.. అడ్వర్టయిజ్‌మెంట్ షిఫ్ట్. పత్రికలకు ఆదాయం వచ్చేది అడ్వర్టయిజ్‌మెంట్ల ద్వారానే. ఇవి ఎలక్ట్రానిక్ మీడియాకు షిఫ్ట్ కావడంతో పత్రికలకు ఆదాయం తగ్గుముఖం పట్టింది. ఫలితంగా వ్యాపార ప్రయోజనాలు ఆశించే యాజమాన్యాలు పత్రికలు నడపడానికి ఇష్టపడటం లేదు. చాలా పత్రికలు మూతపడుతున్నాయి. జర్నలిస్టుల సంఖ్యను కూడా తగ్గిస్తున్నారు. దాంతో జర్నలిజం కోర్సులు చదువుకోవడానికి వచ్చే వాళ్ళ సంఖ్య కూడా తగ్గిపోతోంది.ప్రింట్ మీడియా సంక్షోభానికి మరో కారణం పేపర్ ఖర్చు. ప్రస్తుతం ఒక దినపత్రిక ఖరీదు ఐదారు రూపాయలు ఉంటే, ఆ పత్రిక ఒక కాపీని ప్రింట్ చేసేందుకు అయ్యే ఖర్చు 35 రూపాయలు అవుతుంది. మిగతా 30 రూపాయలను వ్యాపార ప్రకటనల రూపంలో తెచ్చుకోవాల్సిందే. కానీ అవి రావడం లేదు. ఇక్కడ మరో విషయం చెప్పుకోవాలి. ప్రముఖ పత్రికా యాజమాన్యాలు కూడా తమ ఖర్చు తగ్గించుకునేందుకు పత్రికలను తక్కువ సంఖ్యలో ప్రింట్ చేస్తున్నాయి. బయటికి చెప్పుకోవడానికి లక్షల సర్కులేషన్ ఉందని చెప్తారు కానీ వాళ్ళు ప్రింట్ చేసేది 30 వేల నుంచి 40 వేలు మాత్రమే. ఇలాంటి పరిస్థితుల్లో ప్రింట్ మీడియా తన పద్ధతిని మార్చుకుంటే తప్ప భవిష్యత్తు కష్టసాధ్యమనేది నా అభిప్రాయం. ప్రింట్ మీడియాకు కాలం చెల్లిందని కొందరు అంటున్నారు కానీ, నా ఉద్దేశంలో అది నిజం కాదు. మార్పుతో పాటు మనమూ మారాలి. న్యూస్ ఛానల్లో చూపించే వార్తనే రేపు పొద్దున పేపర్‌లో రాస్తే ప్రయోజనం లేదు. కాబట్టి దానికంటే భిన్నంగా ఉండే ప్రయత్నం చేయాలి. పత్రికలు తాము ప్రచురించే వార్తలను భిన్నంగా ఉండేట్టుగా చూడాలి. ఎవరికీ అందని వార్తలు రాయాలి. ఒకప్పుడు జర్నలిజంలో ఒక ప్రత్యేకమైన అంశం పరిశోధనాత్మక జర్నలిజం. ఇప్పుడు ఇన్వెస్టిగేటివ్ రిపోర్ట్ అనేవి దాదాపుగా లేకుండా పోయాయి. ప్రస్తుతం వాట్సాప్ జర్నలిజం నడుస్తోంది. ఎవరైనా వాట్సాప్‌లో ఒక వార్త పెడితే దాన్ని తీసి కట్ అండ్ పేస్ట్ చేసి, పత్రికల్లో పెట్టి అమ్మేసే ప్రయత్నం చేస్తున్నారు. అలాంటి పత్రికలు నడిచే అవకాశం లేదు. ఏదైనా కొత్తదనం చూపిస్తే తప్ప ప్రింట్ మీడియాకు భవిష్యత్తు అనేది చాలా కష్టం. ప్రస్తుత కాలంలో పత్రికల్లో వ్యాపార ప్రయోజనాలతో పాటు రాజకీయాలు కూడా ప్రవేశించాయి. ప్రతి రాజకీయ పార్టీ మీడియా తన అధీనంలో, తన అదుపులో ఉండాలని కోరుకుంటోంది. అన్ని రాజకీయ పక్షాల తీరు అలానే ఉంది. తమకు వ్యతిరేకంగా ఒక్క వార్త కూడా రావడానికి వీలులేదు, వస్తే సహించడం లేదు. పత్రికలకు ఒకవైపు అడ్వర్టయిజ్‌మెంట్ల దెబ్బ, మరోవైపు రాజకీయాల ఒత్తిడి. ఈ పరిస్థితుల్లో పత్రికా యాజమాన్యాలే స్వచ్ఛందంగా రాజకీయాలు కోరుకుంటున్నాయి. రాజకీయ పార్టీలతో అంటకాగుతున్నాయి. ఇన్ని క్లిష్ట పరిస్థితులు ఎదురవుతున్నా వార్తాపత్రిక రంగం భవిష్యత్తుకు ఢోకా ఏమీ లేదు. ప్రింట్ మీడియాకి మళ్లీ మంచి రోజులు వచ్చే అవకాశాలు చాలా ఉన్నాయి. 0పత్రికలు ఇండిపెండెంట్‌గా రాగలిగితే వాటికి చక్కటి భవిష్యత్తు ఉంటుంది. ఎందుకంటే స్వతంత్రంగా ఉన్ననాడే పత్రికలకు విశ్వసనీయత ఉంటుంది. రాజ్యాంగం పత్రికా స్వేచ్ఛను ప్రత్యేకంగా నిర్వచించలేదు. భావప్రకటనా స్వేచ్ఛనే పత్రిక స్వేచ్ఛగా వ్యవహరిస్తున్నాం. సమాచారాన్ని తెలుసుకునే హక్కు ప్రజలకు ఉంటుంది. ఆ హక్కును కాపాడే బాధ్యత పత్రికలది కూడా కాబట్టి పత్రికలు స్వతంత్రంగా ఉంటే తప్ప వాటికి మనుగడ లేదు. ఇలాంటి పత్రికలకు క్రౌడ్ ఫండింగ్ జరగాలి. మీరు పత్రికకు ఒక పది రూపాయలు డొనేట్ చేసిన పక్షంలో మీరు ఆ పత్రికనుంచి ఏమీ ప్రయోజనం ఆశించరు. కానీ, ఓ పది కోట్లు ఇచ్చేవాడు తనకు అనుకూలంగా పత్రిక నడవాలని కోరుకుంటాడు. కాబట్టి జనం నుంచి పదో, వందో, వెయ్యో సేకరించి ఓ పత్రికనో, ఓ మీడియా సంస్థనో ప్రారంభించగలిగితే అది తప్పనిసరిగా నిలబడుతుంది. అలాంటి పద్ధతి ఈ దేశంలో రావాలి. వేరే దేశాల్లో ఇలాంటి ప్రయోగాలు జరుగుతున్నాయి. కొన్నిచోట్ల విజయవంతమయ్యాయి కూడా.

# సాహసోపేత నిర్ణయాలకు పూనుకోవాలి



### సమస్యలపై మరింత శ్రద్ధ పెట్టాలి
### సత్తాచాటే నిర్ణయాలతోనే మోడీకి ఇమేజ్

న్యూఢిల్లీ : మోడీ అధికారంలోకి వచ్చిన తరవాత గత పదేళ్లు పాలన అవినీతిరహితంగా సాగుతుందన్న పేరు వచ్చింది. అలాగే సాహసోపేత నిర్ణయాలు కూడా తీసుకుని సత్తా చాటింది. అయోధ్య, కాశ్మీర్, ట్రిపుల్ తలాక్ విషయల్లో సాహసోపేత నిర్ణయాలు తీసుకున్నారు. ఇకపోతే ఇంకా పట్టిపీడిస్తున్న సమస్యలు అనేకం ఉన్నాయి. ప్రధానంగా నిరుద్యోగం, ఆహారభద్రత, కరెంట్,నీళ్లు వంటి సమస్యలపై దృష్టి సారించాలి. నదీజలాల విషయంలో సాహసోపేత నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. నదుల అనుసంధానం ద్వారా దేశాన్ని బలోపతేం చేసే దిశగా అడుగులు వేయాలి. జిఎస్టీ లాంటి పన్నులు విధానంపై చర్చించాలి. మోడీ రెండోసారి అధికారంలోకి వచ్చిన తరవాత తీసుకున్న నిర్ణయాలు చరిత్రలో నిలిచిపోతాయి. ట్రిపుల్ తలాక్‌కు మంగళం పాడడంతో ముస్లిం మహిళలకు వివాహబంధం విషయంలో భరోసా దక్కింది. అలాగే కాశ్మీర్‌లో 370 ఆర్టికల్ రద్దు కూడా సాహసోపేత నిర్ణయంగా నిలిచి పోనుంది. మోడీ సర్కార్ సాహస నిర్ణయాలకు వెనకాడదని రుజువు చేసుకుంది. సర్జికల్ స్ట్రయిక్స్ చేసి దాయాది దేశాన్ని ప్రపంచంలో దోషిగా నిలబెట్టిన ఘనత మోడీదే అని చెప్పక తప్పదు. అలాగే అవినీతి మరక అంటకుండా మోదీ దేశాన్ని పాలించారన్న ప్రశంసలు ఉన్నాయి. ఇకపోతే కరోనా వ్యాక్సిన్ తయారీ, ప్రోత్సాహంలో దేశం అతిపెద్ద విజయం సాధించిందనే చెప్పాలి. దేశంలోని ప్రజలకు ఉచితంగా వ్యాక్సిన్ అందించడమే గాకుండా,అనేక దేశాలకు ఉచితంగా వ్యాక్సిన్ అందించి ఆపన్నహస్తం అందచేసింది. ఇలాంటి తరుణంలో మూడోసారి అధికారంలోకి వచ్చారు. అయితే ప్రజలు పూర్తి మెజార్టీ ఇవ్వలేదు. అందువల్ల ప్రజలు మెచ్చే విధంగా పాలన సాగించాల్సి ఉంది. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రధానంగా దృష్టి సారించాలి. క్షేత్రస్థాయి నుంచి సమాచారం తెప్పించుకోవాలి. సమస్యలు గుర్తించాలి. గత పదదేళ్లుగా తనవైపు వేలెత్తి చూపే అవకాశం లేకుండా మోదీ జాగ్రత్తగా వ్యవహరించారు. ఎక్కడా ఒక కుంభకోణం అన్నది లేకుండా పాలన సాగిస్తున్న తీరు ప్రజలనుంచి అభినందనలు వస్తున్నాయి. తన వ్యక్తిగత ప్రతిష్టను పెంచుకునేలా చేసుకున్నారు. అయితే పాలనలో మాత్రం అంతగా దూసుకుని పోవడం లేదు. ప్రధానంగా నోట్లరద్దు, జిఎస్టీతో ప్రజలకున్న ఆశలు అడియాశలయ్యాయి. కాంగ్రెస్ విముక్త భారత్ లక్ష్యంగా చేస్తున్న రాజకీయాలు సత్ఫలితాలు ఇవ్వక పోగా కాంగ్రెస్‌ను బలోపేతం చేశాయి. ఇది బిజెపికి దెబ్బగానే చెప్పుకోవాలి. కాంగ్రెస్ పార్టీని దెబ్బతీసే క్రమంలో చేస్తున్న పనులన్నీ దేశహితం కోసమేనని సరిపెట్టుకోలేం. భారతీయ జనతా పార్టీ విస్తరణ కాంక్ష మోదీ, షాలను నిలవనివ్వడం లేదు. ఈ క్రమంలోనే తప్పటడుగులు వేస్తున్నారు. ఇదో గుణపాఠం కావాలి. దేశమంతటా అన్ని రాష్ట్రాలలో భారతీయ జనతాపార్టీ పతాకం రెపరెపలాడాలన్నది ఈ ఇరువురి నాయకుల కోరిక! కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు నీతి వాక్యాలు వల్లె వేస్తోంది గానీ దేశ రాజకీయాలు ఇవ్వాళ ఇంతలా భ్రష్టుపట్టి పోవడానికి ఆ పార్టీనే ప్రధాన కారణం. గతంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం కూడా అనేక అడ్డదారులు తొక్కింది. రాష్ట్రాలలో అధికారం నిలబెట్టుకోవడం కోసం లేదా అధికారంలో ఉన్న ఇతర పార్టీల ప్రభుత్వాలను కూల్చడం కోసం కాంగ్రెస్ పార్టీ చేయని అరాచకం లేదు. ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోదీ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆయనపైకి ఇంటెలిజెన్స్ బ్యూరో వంటి సంస్థలను ప్రయోగించి నానా ఇబ్బందులు పెట్టారు. సీబీఐ ద్వారా విచారణలు జరిపించారు. ఇప్పుడు కాంగ్రెస్ అడుగుజాడలలో అదే నరేంద్ర మోదీ, అవే ఏజెన్సీలను కాంగ్రెస్ నాయకుల మీదకు ప్రయోగిస్తున్నారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించడంలో గానీ, ప్రభుత్వ ఏజెన్సీలను దుర్వినియోగం చేయడంలో గానీ కాంగ్రెస్ ఎప్పుడూ ముందుండేది. ఇప్పుడు అదే పంథాను బిజెపి అనుసరిస్తోంది. బిజెపి ఇప్పుడు మిగతా పార్టీలకు భిన్నంగా ఏమీ లేదు. రాజకీయ స్వార్థం కోసం ఎంతకైనా తెగిస్తోంది. ఆ తెగువ పాలనలో కూడా చూపితే దేశం బాగుపడుతుంది. కేవలం విపక్షాలపైనే విచారణలు అన్న ఆరోపణలు పోవాలి. తప్పు చేసిన వారిపై విచారణలు జరగాలి. ఎపిలో జగన్, తెలంగాణలో కెసిఆర్ లాంటి వారి అవినీతిపైనా చర్యలు ఉండాలి. రాజకీయాలు పక్కన పెట్టి దేశం గురించి ఆలోచనచేయాలి. అప్పుడే బిజెపి పట్ల ఆదరణ పెరుగుతంది.

# పొరుగు రాష్ట్రాల చికెన్‌కు చెక్

### రాష్ట్ర సరిహద్దుల్లో 24 చెక్‌పోస్టులు

హైదరాబాద్ : రాష్ట్రంలో కొన్ని జిల్లాలలోని పౌల్ట్రీ ఫారాల్లో వైరస్ కారణంగా ఊ హించని రీతిలో లక్షలాది బ్రాయిలర్ కోళ్లు మరణిస్తున్నాయి. ప్రాధమికంగా మిక్స్‌డ్ వైరస్ ఆర్డీ (కొక్కెర రోగం) ప్రభావంతో కోళ్లు మృత్యువాత పడుతున్నట్లుగా అధికారులు నిర్ధారణకు వచ్చారు. సరిహద్దు రాష్ట్రాల నుంచి దిగుమతి అయ్యే దాణా, పౌల్ట్రీ కోళ్ల దిగుమతిని నిరోధించాలని పోలీసు శాఖను, వలస పక్షుల కదలికలను పర్యవేక్షించాలని అటవీ శాఖలకు ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. సరిహద్దు జిల్లాల్లో ఉధృతంగా వ్యాప్తి చెందుతు న్న ఈ వైరస్‌ను నివారించడం, బ్రాయిలర్ ఫారాల రైతులను చైతన్యవంతం చేసే చర్యల్లో రాష్ట్ర సర్కా రు నిమగ్నమైంది. శనివారం రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యే క ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్, పశుసంవర్ధక శాఖ కమిషనర్ డాక్టర్ గోపి సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించా రు. జిల్లాల్లో నెలకొన్న పరిస్థితులు, వైరస్ తీవ్రత, పౌల్ట్రీ ఫారాల్లో మృత్యువాత పడుతున్న కోళ్ల గ ణాంకాలను పర్యవేక్షించారు. ప్రధానంగా ఆంధ్రప్రదేశ్ సరిహద్దు జిల్లాల్లో ఈ సమస్య ఎక్కువగా ఉ న్నట్లు గుర్తించారు. సరిహద్దుల్లో పౌల్ట్రీ ఫారాల నుంచి కోళ్లు రవాణాను పరిశీలించేందుకు 24 చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారు. అంతే కాకుండా సమ స్య తీవ్రతతో ఆకస్మిక పరిస్థితులు ఎదురైతే అనతికాలంలోనే ఎదుర్కొనేందుకు వీలుగా ఆయా సరిహద్దు జిల్లాల్లో పశుసంవర్ధక శాఖ సుమారు 1, 300 రాపిడ్ రెస్పాడింగ్ టీమ్స్ ఏర్పాటు చేసింది. ప్రస్తుత పరిస్థితిని నిశితంగా పర్యవేక్షించాలని నిర్ణయించారు. అవసరమైతే మాసబ్ ట్యాంక్ వద్దగల పశు సంవర్ధక శాఖ డైరెక్టరేట్ కార్యాలయం లో ప్రత్యేక కంట్రోల్ రూంను ప్రారంభించి ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని నిర్ణయించారు. మరణించిన కొన్ని పౌల్ట్రీ కోళ్లు, పక్షుల న మూనాలను సేకరించి వాటిమరణానికి గల ఖచ్చితమైనకారణాలను గుర్తించేందుకు ల్యాబ్‌లకు పం పించారు. వైరస్ వ్యాప్తిని నిరోధించడానికి ప్రోటో కాల్ ప్రకారంగా అన్నిరకాల బయో సెక్యూరిటీ చర్యలు చేపట్టాలని అన్ని జిల్లాల కలెక్టర్లు పరిస్థితి ని నిశితంగా పరిశీలించాలని ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్, ఆదేశించారు.

# ఫసల్ బీమా యోజనతో రైతులకు అండ




### ప్రభుత్వ నిర్ణయంతో రైతుల్లో ఆనందం

నిజామాబాద్ : కేంద్రం తీసుకుని వచ్చిన ఫసల్ బీమాలో చేరాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో రైతులకు మేలు జరుతుందని కూడా తెలిపింది. రైతులను ఆదుకునే క్రమంలో పసల్ బీమా యోజనలో చేరడం, రైతల కిస్తీకూడా ప్రభుత్వమే భరిస్తుందిన సిఎం, డిప్యూటి సిఎంలు కూడా వెల్లడించారు. రైతులకు కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పధకం రైతాంగానికి వెన్నుదన్నుగా నిలుస్తుంది..ప్రకృతి కరుణించక అనుకోని వైపరీత్యాలతో పంట నష్టపోతూ... ఇక వ్యవసాయం వద్దు అనుకునే రైతన్నకు ప్రధానమంత్రి ఫసల్ భీమ యోజన అండగా నిలుస్తోంది. దేశానికి వెన్నుముక రైతు , రైతు పంటలు పండిస్తేనే ప్రజలకు ఐదు వెళ్ళు నోట్లోకి వేలుతాయి. అలాంటి రైతు తాము పండించిన పంటకు అకాల వర్షాలతోనో అనుకోని వైపరీత్యాలతో పంట నష్టపోతే అ రైతు పరిస్తితి ఏంటి అనుకునే తరుణంలో ఫసల్ బీమాయోజన వారికి ఆసరాగా నిలిచింది. పంట నష్టపోయిన రైతన్నను అమ్మలా అదుకుంటూతుంది. వ్యవసాయం దండుగ అని గతంలో అన్న రైతుకు వ్యవసాయం పండుగా అనేలా ప్రతి రైతు ప్రకృతి వైపరీత్యాలకు బెదరకుండా తమ భూమిని సాగు చేసి వ్యవసాయాన్ని చేసే దైర్యాన్ని ఇస్తుంది.. ఫసల్ బీమా యోజన పథకం. రైతు తాము పండించే పంట పెట్టుబడి ఎకరాకు అందులో రెండు శాతం ఫసల్ బీమా పథకం ప్రీమియం కడితే చాలు వరిపంటకు ఎకరాకు 34 వేల బీమా ఉండగా అందులో రెండు శాతం అంటే 680 రూపాయలు ప్రీమియం కడితే చాలు అలగే మొక్క జొన్న ... వేరుశనిగే పంటలకు రెండు శాతం ఉండగా పసుపు పంటకు మాత్రం 3.5 శాతం ప్రీమియం చెల్లించాల్సి ఉంది.. దీంతో రైతుకు ఎదురయ్యే ఇబ్బందులు తెగుళ్ళు .. వడగళ్ళు.. పిడుగులు.. అకాల వర్షాలతో పంట నష్టపోతే ఆ రైతుకు ఫసల్ బీమా రక్షణగా నిలుస్తుంది.. వీటితో పాటు ఇందులోనే వాతావరణ ఆధారిత పంటల బీమా పథకం ద్వారా పత్తి పంటతో పాటు మిర్చిపంటకు కూడా రైతు 5 శాతం ప్రీమియం చెల్లిస్తే వాతావరణం అనుకులించాకున్న వేసిన విత్తనం మొలకేత్తకపోయిన రైతుకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పంట పెట్టుబడి నష్టపోకుండా ఫసల్ బీమా పథకం అండగా నిలుస్తుంది. పంటకోత తర్వాత జరిగే నష్టాలకూ బీమా వర్తిస్తుంది. పంటనష్టం జరిగిందని తెలియగానే బీమా మొత్తంలో 25 శాతం మొత్తాన్ని నేరుగా రైతుల బ్యాంకు ఖాతాలకు జమ చేస్తారు. అంతేకాదు క్లెయిమ్ సెటిల్ కోసం పంట నష్టాన్ని అంచనా వేయటానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని వాడతారు. స్మార్ట్ ఫోన్ల ద్వారా పంట కోత సమాచారాన్ని ఫొటోలు తీసి, అప్‌లోడ్ చేస్తారు. గతంలో ఎన్నో పంట బీమా పథకాలు ఉన్న కూడా తాము అకాల వర్షాలతో నష్టపోయేవాళ్ళమని... ఇప్పుడు ఫసల్ బీమాపై వ్యవసాయ అధికారులతో పాటు బ్యాంకు అధికారులు అవగాహన కల్పించడంతో తాము వ్యవసాయం అంటే కష్టం కాదని వ్యవసాయాన్ని ఇష్టంతో చేసుతున్నామని రైతులు తెలుపుతున్నారు.

# కుటుంబ బంధం అవసరం !

తిరుమల : ఆవు తనకు కట్టిన పలుపుతాడు తెంచుకొని వెళ్ళిపోవాలనుకుని అటు, ఇటు చుట్టూ తిరుగుతుంది. చివరకు తన పరిధి తాను తెలుసుకుని చతికిలపడుతుంది. మన నిస్సహాయతను మనం తెలుసుకోవాలి. అదే సమయంలో మనల్ని ఇలా ఉంచినవాడి గొప్పదనాన్ని గ్రహించాలి. ఎవరిమీదో కోపం వస్తుంది. ఎందుకో కోపం వస్తుంది. పారిపోవాలని అనిపిస్తుంది. తాళ్లతో కట్టి బంధించరెవరూ! అయినా వెళ్ళలేం. ఎందుకు, ఎవరు మనల్ని ఆపుతున్నారో తెలియదు.చూసిన ముఖాలే చూస్తూ, ఆడిన మాటలే ఆడుతూ, అదే తిండి తింటూ, నిద్రపోతూ తెల్లవారి లేచి మరో కొత్త సూర్యుడి కోసం ఎదురు చూస్తాం. ఇదే బంధం. మౌలికంగా మనిషి బతకడంలోనే బంధం ఉంది. అందం ఉంది. బంధాలు అందంగా ఉంటాయి. అవి ఇనుప గొలుసులైతేనేం, బంగారు గొలుసులైతేనేం- బంధాలు బయటకు కనిపించవు. తల్లి వెంట బిడ్డ, బిడ్డ వెంట తల్లి... ఆ బిడ్డ ఎదిగి తల్లి... అలా అందరూ కలిసి కుటుంబం. ఈ కుటుంబాలన్నీ ఈశ్వరుడివే.పరిస్థితులు అనుకూలంగా లేనప్పుడు మనసు వైరాగ్యానికి గురి అయినప్పుడు తట్టా బుట్టా సర్దుకుని ఎక్కడికైనా వెళ్ళిపోదాం అనిపిస్తుంది. కానీ, అంతలోనే ఆగిపోవాలి అనిపిస్తుంది. కనపడకుండా ఆపేదెవరని ఆలోచిస్తే- మనవాళ్లే కాదు... మనమధ్యలో ఉండే బంధమే అనిపిస్తుంది. కుటుంబ బంధం అంత బలమైనది. అందులోనే అందం, ఆనందం ఉంది.



ఆధ్యాత్మికం

## జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమం వాయిదా

**శామీర్ పేట, ఫిబ్రవరి 08 (ది క్రైమ్ న్యూస్) :** ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ సూచనల మేరకు, మేడ్చల్ జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా. టి. రఘునాథ్ స్వామి, డా ఎం సరస్వతి జిల్లా ఇమ్యునైజేషన్ అధికారిణి జిల్లా ప్రజలకు శనివారం తెలియజేస్తున్న వివరాలు, ఫిబ్రవరి 10, 2025న నిర్వహించవలసిన జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమం , ఫిబ్రవరి 17, 2025న జరగవలసిన మాప్-అప్ రౌండ్ అనివార్య కారణాల వల్ల వాయిదా వేయబడిందిగా అన్నారు. ఈ కార్యక్రమం వెల్ఫేర్ హాస్టళ్లు, సోషల్ వెల్ఫేర్ హాస్టళ్లు, ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు, ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలు వంటి ప్రాంతాలలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయబడినప్పటికీ, అనివార్య కారణాల వల్ల కార్యక్రమాన్ని వాయిదా అయినదని తెలిపారు. షెడ్యూల్ త్వరలో ప్రకటించబడుతుంది వివరించారు. మేడ్చల్ జిల్లాలోని అన్ని లైన్ డిపార్ట్మెంట్ అధికారులు, అలాగే జిల్లా ప్రజలు ఈ మార్పును గమనించి తదుపరి తేదీ త్వరలో తెలుపబడుతుంది అని తెలిపారు డా. టి. రఘునాథ్ స్వామి, డా ఎం సరస్వతి జిల్లా ఇమ్యునైజేషన్ అధికారిణి తెలిపారు.

## పల్లవి పాఠశాలలో స్పోర్ట్స్ అకాడమీ

### -కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే విజయరమణా రావు



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):**
పెద్దపల్లి మండలం నిమ్మనపల్లి గ్రామంలోని పల్లవి పాఠశాలలో స్పోర్ట్స్ అకాడమీ కార్యక్రమాన్ని స్థానిక నాయకులతో,పాఠశాల యాజమాన్యంతో కలిసి ఆదివారం పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్,పల్లవి పాఠశాల యాజమాన్యం శోభరాణి - ఎల్ రాజయ్య ,సుల్తానాబాద్ మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు పట్టణ కౌన్సిలర్ నుగిళ్ల మల్లన్న,పట్టణ అధ్యక్షులు సురేష్ గౌడ్, కౌన్సిలర్ సంపత్, బొడ్డు పల్లి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పాఠశాల యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ కన్స్యూమర్ ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడిగా బెందే నాగభూషణం గౌడ్ ఎన్నిక



**గోదావరిఖని (ది క్రైమ్ న్యూస్):** గోదావరిఖనిలో జరిగిన ప్రత్యేక సమావేశంలో తెలంగాణ కన్స్యూమర్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు అంబు రాథోడ్ ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడిగా బెందే నాగభూషణం గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వేణుగోపాల్ హాజరై నాగభూషణం గౌడ్ ను ప్రతిపాదించడం జరిగింది. కార్యక్రమంలో రాష్ట్ర నాయకురాలు సరస్వతి , రవిచంద్ర , మేకల తిరుపతి వర్కింగ్ ప్రెసిడెంట్ గ, రాజయ్య ప్రధాన కార్యదర్శి సంపత్ కార్యదర్శి గా శ్రీనివాస్ కార్యవర్గ సభ్యులు గాను పెద్దపల్లి జిల్లా కమిటీ వేశారు. జిల్లా అధ్యక్షునిగా కావడానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు రాథోడ్ కు రాష్ట్ర నాయకుల కు ధన్యవాదాలు తెలిపారు. అలాగే ప్రజలలో ప్రశ్నించే తత్వం ఉండాలని ఏ వస్తువు ఉన్న బిల్లు తీసుకోవాలని కన్స్యూమర్ కు అన్యాయం జరిగితే మేము బాసట గా ఉంటామని కన్స్యూమర్ ఫోరంను సంపాదించాలని జిల్లా అధ్యక్షుడు నాగభూషణం గౌడ్ అన్నారు.

## ఆరోగ్యమే అసలైన సంపద

### -ఆధునిక జీవన శైలిలో ఆరోగ్యంపై ప్రతీ ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

### -ట్రూ ఫిట్ జిమ్ ఆధ్వర్యంలో నిర్వహించిన 3కే రన్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బీజేపీ రామగుండం ఇంచార్జీ కందుల సంధ్యారాణి



**గోదావరిఖని (ది క్రైమ్ న్యూస్)** ఎన్టిపిసి ఎఫ్.సి.ఐ ప్రాంతంలోని ప్రముఖ ఫిట్నెస్ సెంటర్ ట్రూ ఫిట్ జిమ్ ఆధ్వర్యంలో 3 కే రన్ ఘనంగా నిర్వహించారు. ఆరోగ్య పరిరక్షణ, ఫిట్నెస్ పై అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా ఆదివారం రోజు ఉదయం ఈ కార్యక్రమాన్ని ట్రూ ఫిట్ జిమ్ నిర్వాహకులు షకీల్ , ముజామిల్ దాసరి రాజలింగు, ఫక్రొద్దీన్ నేతృత్వంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి నాయకులు కందుల సంధ్యారాణి మాట్లాడుతూ ఆరోగ్యమే అసలైన సంపద అని నేటి ఆధునిక జీవన శైలిలో యువత, మహిళలు, ఉద్యోగస్తులు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి అన్నారు. నిత్యం వ్యాయామం, నడక, జిమ్ వంటి శారీరక కార్యకలాపాలను అలవాటు చేసుకుంటే ఆరోగ్యంగా జీవించవచ్చునని తెలియజేసారు. నేటి యువత మాదక ద్రవ్యాలకు బానిసలవుతూ భవిష్యత్తును నాశనం చేసుకునే ప్రమాదంలో ఉన్నారని ఆవేదన చెందారు.యువతే దేశ భవిష్యత్తు అని,వారికి సరైన మార్గనిర్దేశం చేస్తేనే బలమైన సమాజం ఏర్పడుతుంది అన్నారు. అందుకే ప్రతి తల్లిదండ్రి, ఉపాధ్యాయుడు, సమాజంలోని పెద్దలు బాధ్యతగా వ్యవహరించి యువతని డ్రగ్స్ నుండీ కాపాడాలని కోరారు. ఈ తరహా కార్యక్రమాలు ప్రజల్లో ఫిట్నెస్ పట్ల ఆసక్తిని పెంచుతాయి అని అన్నారు. ఈ సందర్భంగా ట్రూ ఫిట్ జిమ్ నిర్వాహకులనీ కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేసిన ప్రతీ ఒక్కరికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గాసిగంటి సుధాకర్, రాఘవరెడ్డి, సింగం కిరణ్,ఆముల సరణ్, తాజ్,అశోక్,ఆసీఫ్,మాజిద్,నలీం,గౌస్,శ్రీకాంత్,ప్రణయ్,నసత్,వినయ్,నమీరా ,అంజలి,గాయత్రి,నీలోఫర్,హుదా,తపస్వీ,మంజు,అతీయా తదితరులు పాల్గొన్నారు.

## వరుసగా ఐదవరోజుకు చేరిన మండల సాధన ఉద్యమం

### - ఉప్పల్ మండలాన్ని ప్రకటించకపోతే ఎన్నికలను సైతం బహిష్కరిస్తాం



**కమలాపూర్ (ది క్రైమ్ న్యూస్):** ఉప్పల్ ను మండలంగా ప్రకటించాలని ప్రజల ఆందోళన వరుసగా ఐదో రోజుకు చేరుకుంది. హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని ఉప్పల్ గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని గ్రామస్తులు,మహిళలు మండల సాధన సమితి ఆధ్వర్యంలో రోజురోజుకు వివిధ రూపాల్లో ఆందోళనలు తీవ్రతరం చేస్తున్నారు. ఆదివారం గ్రామంలోని ప్రజలందరూ కలిసి డబ్బు చప్పుల తో ర్యాలీగా తరలివచ్చి, హుజురాబాద్- పరకాల ప్రధాన రహదారిపై భీంపల్లి క్రాస్ రోడ్ వద్ద రాస్తారోకో నిర్వహించారు.రహదారిపై బైఠాయించి వి వాంట్ మండల్ అని నినదించారు. యువకులు సోషల్ మీడియా సహాయంతో మండల సాధన ఉద్యమం రోజురోజుకు ఉధృతం చేస్తున్నారు. కార్యక్రమంలో మండల సాధన సమితి సభ్యులు ఎర్రబెల్లి సంపత్ రావు, దేవేందర్ రావు, పుల్ల అద్భుతరావు, తూర్పాటి భాస్కర్, కొనుకుల రాంచందర్ నద్దునూరి ప్రసాద్,పాల్గొన్నారు.

# ఖనిలో దూర విద్యను దూరం చేయద్దు

**-ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎస్డిఎల్సీఈ దూర విద్యా ఆధ్యయన కేంద్రం యాధావిధిగా కొనసాగించాలి**

**-కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ రిజిస్ట్రార్‌లను కోరిన మద్దెల దినేష్**




**గోదావరిఖని (ది క్రైమ్ న్యూస్)** పెద్దపల్లి జిల్లా గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉన్న ఎస్డిఎల్సీఈ దూర విద్యా అధ్యయన కేంద్రాన్ని పాత పద్ధతిలోనే కొనసాగించాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ కాకతీయ యూనివర్సిటి వైస్ ఛాన్సలర్ రిజిస్ట్రార్ లను కోరడం జరిగిందని ఒక ప్రకటన లో తెలిపారు. అనంతరం మద్దెల దినేష్ మాట్లాడుతూ గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎస్డిఎల్సీఈ అధ్యయన కేంద్రం గత 26 సంవత్సరాల కు పైగా విజయవంతంగా కొనసాగుతున్నదని ఆయన అన్నారు. యూజీసీ నిర్ణయంతో ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని 21 సెంటర్ల లో పని చేస్తున్న దాదాపు 50 మంది కౌన్సిలర్లు సిబ్బంది ఉపాధి కోల్పోయి వారి కుటుంబాలు రోడ్డున పడే అవకాశాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) దేశవ్యాప్తంగా తీసుకొచ్చిన నిబంధనలలో భాగంగా యూనివర్సిటీ పరిధిలో ఉన్న కళాశాలల్లో రెగ్యులర్ డిస్టెన్స్ కోర్సులు నిర్వహించాలని ఈ మధ్యకాలంలో ఒక జీఓ తీసుకువచ్చారని, ఈ జీఓతో ఉన్నత విద్య అభ్యసించాలనే కళ పేద విద్యార్థులకు అందని ద్రాక్షలాగ మారిందన్నారు. గతంలో కాకతీయ యూనివర్సిటీ ఉమ్మడి జిల్లాలో కరీంనగర్, వరంగల్, ఖమ్మం, అదిలాబాద్ పరిధిలో ఉండేవని, కరీంనగర్ జిల్లాకు శాతవాహన యూనివర్సిటీ వచ్చినప్పటికీ డిస్టెన్స్ కోర్సులు మాత్రం కేయూ పరిధిలోనివి నడుస్తున్నాయని, శాతవాహన యూనివర్సిటీలో డిస్టెన్స్ కోర్సులు ఇంకా ప్రారంభం కాలేదని ఆయన పేర్కొన్నారు. యూజీసీ నిర్ణయంతో కరీంనగర్ జిల్లాలోని పలు అధ్యయన కేంద్రాలలో డిగ్రీ, పీజీ, కోర్సుల్లో ప్రథమ సంవత్సరం అడ్మిషన్లు తీసుకోలేని పరిస్థితి ఏర్పడుతుందని ఆయన అన్నారు.మాంచెస్టర్ ఆఫ్ ఇండియా గా పేరుపొందిన రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో నాలుగు లక్షలకు పైగా జనాభా ఉందని, వివిధ కారణాలతో చదువు ఆపేసిన విద్యార్థులకు, నిరుద్యోగులకు, పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు కేయూ దూర విద్య అధ్యయన కేంద్రం ఎంతగానో ఉపయోగపడుతున్నదని ఆయన అన్నారు. సుమారు గత ఇరవై ఆరు సంవత్సరాల కాలం నుండి గోదావరిఖని డిగ్రీ కళాశాలలో కేయూ దూర విద్యా అధ్యయన కేంద్రం నడుస్తున్నదని, ఎంతో మంది విద్యార్థులు ఈ అధ్యయన కేంద్రంలో డిగ్రీలు పూర్తి చేసి జీవితంలో ఉన్నత స్థాయిలో, ఒక ఉన్నత స్థితిలో స్థిరపడ్డారని ఆయన అన్నారు. ముఖ్యంగా గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతం సింగరేణి బొగ్గు బావులు, ఎన్టీపీసీ, ఆర్ఎఫ్సీఎల్, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్, కేశోరాం సిమెంట్ ఫ్యాక్టరీకి సంబంధించిన అనేక మంది ఉద్యోగులు ఈ అధ్యయన కేంద్రంలోనే చదివి ప్రమోషన్లు పొందారని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం స్థానిక పాలకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు కూడా ఇక్కడి స్టడీ సెంటర్లో విద్యనభ్యసించారని ఆయన అన్నారు. కాకతీయ యూనివర్సిటీ పరిధిలో ఉన్న స్టడీ సెంటర్ల లో విద్యను అభ్యసించాలంటే చాలా దూరం వెళ్ళవలసిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆయన అన్నారు. దాదాపు 40 నుండి 70 కిలోమీటర్ల దూరంలో కేయూ పరిధిలో నడుస్తున్న మూడు జిల్లాల్లో దూరవిద్య అధ్యయన కేంద్రాలు ఉన్నాయని, విద్యార్థులను, నిరుద్యోగులను దృష్టిలో పెట్టుకొని గోదావరిఖని లోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీ లోనే పాత పద్ధతి లాగా ఎస్డిఎల్సీఈ స్టడీ సెంటర్ ను యదావిధిగా కొనసాగించాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ పక్షాన స్థానిక విద్యార్థుల, నిరుద్యోగుల ద్వార వైస్ ఛాన్సలర్ రిజిస్ట్రార్ లను కోరడం జరిగిందని ఆయన ఒక ప్రకటన లో పేర్కొన్నారు.

### ఉపాధ్యాయుల సమస్యలు

## పరిష్కరించిన వారికే మా మద్దతు

**జమ్మికుంట ఫిబ్రవరి 9 (ది క్రైమ్ న్యూస్) :** రానున్నటువంటి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రైవేటు ఉపాధ్యాయుల మరియు లెక్చరర్స్ సమస్యల ను పరిష్కరించినటువంటి వారికే మా మద్దతు ఉంటుందని టిపిటిఎల్ఏ అధ్యక్షులు రహమాన్ అన్నారు. ఆదివారం జమ్మికుంట పట్టణానికి ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ విచ్చేసిన సందర్భంగా వారికి ప్రైవేటు ఉపాధ్యాయుల డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. దీనిలో భాగంగా ప్రైవేటు ఉపాధ్యాయులకు హెల్త్ ఇన్సూరెన్స్ ప్రమాద బీమా, డబుల్ బెడ్ రూమ్ వసతి, ఉద్యోగ భద్రత,ఆరోగ్య భద్రత కల్పించాలని అటువంటి వారికే మా యొక్క మద్దతు ఉంటుందని ప్రసన్న హరికృష్ణకు వినతిపత్రం సమర్పించారు. విషయాలను గమనించిన ప్రసన్న హరికృష్ణ సానుకూలంగా స్పందించి తనను గెలిపించినట్లయితే భవిష్యత్తులో ప్రైవేటు ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడం కోసం తన వంతుగ కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎల్ఏ వైస్ ప్రెసిడెంట్ శ్రీధర్ రెడ్డి,



రాజేంద్రప్రసాద్, సతీష్, ప్రధాన కార్యదర్శి చల్లూరి సదయ్య , ట్రెజరర్ ఆకుల పద్మ , మీడియా కన్వీనర్ మహమ్మద్ అంకూస్, ఎగ్జిక్యూటివ్ బాడీ మెంబర్స్ పాల్గొన్నారు.

## బిజెపి మైనార్టీ మోర్చా ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్ లో సంబరాలు



**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి9(ది క్రైమ్ న్యూస్)**
ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించిన సందర్భాన్ని పురస్కరించుకొని బిజెపి మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ పర్వేజ్ ఆధ్వర్యంలో కరీంనగర్లోని తెలంగాణ చౌక్ లో ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీట్లు పంపిణీ చేసి , టపాసులు పేల్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా హాజరైన బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ముజీబ్ మాట్లాడుతూఢిల్లీ ఓటర్లు చారిత్రక మైన తీర్పునిచ్చారని , ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో క్రేజీ వాల్ ఆమ్ ఆద్మీ పార్టీ ప్రజల చేతిలో చావు దెబ్బతిందన్నారు.కాంగ్రెస్ పార్టీ ఢిల్లీలో జీరో స్థాయికి పడిపోయిందని , దేశంలో కాంగ్రెస్ పార్టీకి ఇక చోటు లేదని , హర్యానా మహారాష్ట్ర ఢిల్లీ ఎన్నికల తో ఈ విషయం తెలిపోయిందన్నారు. పేదల బ్రతుకులు మారాలంటే బిజెపి రావాలని, ప్రధాని మోడీ కేంద్ర ప్రభుత్వం అండతోనే ఇది సాధ్యమని ఢిల్లీ ప్రజలు భావించారాన్నారు. బ్రహ్మాండమైన మెజార్టీతో బిజెపి ని గెలిపించిన ఢిల్లీ ప్రజలకు ఈ సందర్భంగాధాన్యవాదాలుతెలియజేస్తున్నామన్నారు. తెలంగాణలో రాబోయేది బిజెపి ప్రభుత్వ మేనని , జరుగుతున్న పట్టబద్రుల ఎన్నికల్లో కూడా బీజేపీ గెలుపు ఖాయమన్నారు .అదేవిధంగా రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో కూడా తెలంగాణలో ముఖ్యం గా కరీంనగర్లో ఎంఐఎం ఉన్నచోట్ల బిజెపి జెండా ఎగురవేస్తమనీ దీమ వక్తం చేశారు. ప్రధానంగా ఢిల్లీలో మైనార్టీ ప్రజలు, మత పెద్దలు బిజెపికి పట్టం కట్టారాని ఈ సందర్భంగా గుర్తు చేశారు.తెలంగాణలో కూడా రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన కార్పొరేషన్ మున్సిపల్ ఎన్నికల ఆయన మైనార్టీ ప్రజలు బిజెపి పార్టీని బలపరచడానికి సిద్ధంగా ఉన్నారనన్నారు. ఢిల్లీ అయినా గల్లీ అయినా బిజెపి గెలుపును ఎవరు ఆపలేరన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ పార్లమెంట్ ఇంచార్జ్ బషీరుద్దీన్, తాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి సమయుల్లా ,ఉపాధ్యక్షులు ఫయాజ్, సయ్యద్, కార్యదర్శి సాబీర్,ఫహద్, ఫైజాన్, నాయకులు రాంపాల్ సింగ్ ,అర్షద్ , శైజాద్ తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ ప్రభుత్వంలో క్రీడలకు అధిక ప్రాధాన్యత

**- గ్రామాల్లోని యువతను క్రీడల పట్ల ప్రోత్సహిస్తాం**

**- స్వయంగా ముఖ్యమంత్రి క్రీడాకారుడు**

**- ఆర్.ఆర్. టోర్నమెంట్ నిర్వహుకులను అభినందిచిన ప్రణవ్**

**- క్రీడాకారులకు బహుమతులు అందజేత**

**జమ్మికుంట ఫిబ్రవరి 9 (ది క్రైమ్ న్యూస్) :**
గ్రామాల్లోని క్రీడాకారులను వెలికితీసేందుకు ఆర్ఆర్ లాంటి క్రికెట్ టోర్నమెంట్ లు ఉపయోగపడతాయని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.ఆదివారం రోజున జమ్మికుంట పట్టణంలోని డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించిన ఫైనల్ మ్యాచ్ లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉత్తమ ప్రదర్శన కనబరిచిన క్రీడాకారులను అభినందించి,బహుమతులను అందజేశారు.హోరాహోరీగా తలపడిన ఫైనల్ మ్యాచ్ లో విజేతగా కరీంనగర్ జట్టు,రన్నర్ గా



హుజురాబాద్ జట్లు నిలిచాయి.అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ క్రీడలకు తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని,యువకుల్లో క్రీడ నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ఇలాంటి టోర్నమెంట్ మరెన్నో నిర్వహించాలని దానికి నా వంతు సహాయ,సహకారాలు అందజేస్తానని తెలిపారు.క్రికెట్ తో పాటు ఇతర క్రీడలకు మరింత ప్రోత్సాహం అందజేస్తామని తెలిపారు.టోర్నమెంట్ లో పాల్గొన్న ప్రతీ క్రీడకారున్ని ప్రణవ్ అభినందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సుంకరి రమేష్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**-సి.యస్.ఐ తెలుగు మీడియం 1990-91 పదవ తరగతి విద్యార్థులు**

**బెల్లంపల్లి ఫిబ్రవరి 9 ( ది క్రైమ్ న్యూస్ ):** బెల్లంపల్లి పట్టణంలోని సియస్ఐ కళాశాలలో చదువుకున్న 1990-91 పదవతరగతి విద్యార్థులు 35 సంవత్సరాల పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పూర్వవిద్యార్థులు మాట్లాడుతూ నిత్యం సోషల్ మీడియా లో అందరి కష్ట సుఖాలను తెలుసుకుంటూ, ఒకరికొకరు ఆర్థికసహాయాలు చేసుకుంటూ, అందరం ఒక కుటుంబసభ్యులుగా ఉంటూ ఇకముందు కూడా ఇలాగే కొనసాగుతామని తెలియజేసారు.ఈ కార్యక్రమం లో పూర్వ ఉపాధ్యాయులు సుభాకర్, ప్రసాద్, రజిని,రెచల్, శకుంతల, భాస్కర్, సత్యనారాయణ,రవీందర్,



ఇమాన్యుయల్,పూర్వ విద్యార్థులు రేణికుంట్లప్రవీణ్, విష్ణు,చంద్రమోగిలి,వెంకటేష్,విఠల్,శంకర్ బాబు, బాణేష్, మురళీ తదతరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారని తెలియజేశారు.

### పూర్వ విద్యార్థుల

## అపూర్వ సమ్మేళనం



**జమ్మికుంట ఫిబ్రవరి 9 (ది క్రైమ్ న్యూస్) :** జమ్మికుంట పట్టణంలోని కాకతీయ హైస్కూల్ 1999-2000 సంవత్సరానికి చెందిన 10వ తరగతిలో విద్యనభ్యసించిన విద్యార్థులు 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారికి విద్యాభ్యాసం చేసిన గురువులను ఘనంగా శాలువా మెమొంటోతో సన్మానం చేశారు.కాకతీయ విద్యాసంస్థల అధినేత అవిరినేని సుధాకర్ రావు మాట్లాడుతూ కాకతీయ హైస్కూల్ లో పదవ తరగతి చదివిన ఈ బ్యాచ్ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలను కనబరచడం వల్ల రాష్ట్ర జిల్లా స్థాయిలో పేరు మారుమోగిపోయిందని పేర్కొన్నారు.విద్యార్థులు విద్యతోపాటు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని నేటి భావి జీవితంలో ఉన్నత మైన ఉద్యోగాలు చేస్తున్నారని వారి జీవితకాలం అంతా కూడా సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. అనంతరం విద్యార్థులు చిన్నతనంలో వారు చేసిన అల్లరి పనులు అనుభవాలను గుర్తుకు తెచ్చుకొని ఆనందంగా గడిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు,రమేష్,రాజేందర్,దయాకర్,లక్ష్మణ్,కొండల్ రెడ్డి,శ్రీనివాస్,సతీష్ తోపాటు విద్యార్థులు వంశీధర్ రావు,విజయ్ భాస్కర్,పిన్ రెడ్డి భాస్కర్ రెడ్డి,సంధ్యా,సుజాత,విజయ్,మురళీ కృష్ణ,సుస్మిత,రమేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## నృసింహుడిని దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తున్న

### ఎల్ఐసి జోనల్ మేనేజర్ పునీత్‌కుమార్

**ధర్మపురి, ఫిబ్రవరి 9, (ది క్రైమ్ న్యూస్):** జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయాన్ని దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా జోనల్ మేనేజర్ పునీత్ కుమార్ అన్నారు. ధర్మపురి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవాలయాన్ని ఎల్ఐసి అధికారులతో కలిసి శనివారం ఆయన దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు వేద పండితులు, అర్చకులు దేవాలయంలోని అన్ని ఆలయాల్లో ఆయన కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనం అనంతరం ఆయన మాట్లాడుతూ సేవా రంగమైన ఎల్ఐసి సంస్థలో విధులు నిర్వహించడం సంతోషంగా ఉందని, లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ సంస్థ ద్వారా చాలా సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన వెంట చీఫ్ ఇంజనీర్ ఆర్ ఎల్



ఎన్ స్వామి, కరీంనగర్ ఎస్ డి ఎం ఎస్ వి ప్రసాద్ రావు,మార్కెటింగ్ మేనేజర్ ఎంఆర్కె శ్రీనివాస్,జగిత్యాల బ్రాంచ్ మేనేజర్ బలరామకృష్ణ,ధర్మపురి, మంతెన బ్రాంచ్ మేనేజర్లు శుభాకర్ రావ్, ఇందారపు రాం కిషన్,ఏబీఎం శివరాం, ఎల్ఐసి డి ఓ శ్రీకర్, ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## 40 ఏళ్లకు పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక...



**జమ్మికుంట ఫిబ్రవరి 9 (ది క్రైమ్ న్యూస్) :** జమ్మికుంట జడ్పీ హైస్కూలు పాఠశాలకు చెందిన 1983 – 84 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులు ఈరోజు 5వ వార్షికోత్సవ వేదిక గురువులకు సన్మానాన్ని నిర్వహించారు విద్య నేర్పిన గురువులు విద్యాసాగర్, రాఘవులు శంకరయ్య లను స్వాగతించి సన్మానించారు ఈ సందర్భంగా బాల్యం నాటి జ్ఞాపకాలను విద్యార్థులు గుర్తు చేసుకున్నారు బాల్య మిత్రుల ఆటపాటలు ఆకట్టుకున్నాయి 1983 – 84వ పదవ తరగతి బ్యాచ్ కు చెందిన ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులను ఈ సందర్భంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పి చైర్పర్సన్ కనుమల్ల విజయమాట్లాడుతూ నేడు విద్యా విషయంలో తల్లిదండ్రుల విధానం మారిందన్నారు. నాడు ప్రభుత్వ వసతి గృహాల్లో ఉంటూ పాఠశాలలో విద్యాభ్యాసం చేసేవారని నేడు కార్పొరేట్ కళాశాలలో విద్యాభ్యాసం చేయిస్తున్న పిల్లలు తల్లిదండ్రులకు దూరమవుతున్నారన్నారు. దీంతో బాల్యం నుంచే పిల్లలు తల్లిదండ్రులకు దూరమవుతున్నారన్నారు. కుట్టిమికులు బంధువుల విషయంలో ప్రేమ, ఆప్యాయత పెరగాలన్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థిని విద్యార్థుల నృత్యాలు ఆకట్టుకున్నాయి.పలువు గురువులు లేవలేని స్థితిలో ఉండగా విద్యార్థులే వేదికపైకి తీసుకెళ్లారు. బాల్య మిత్రులు అపూర్వ కలయిక. 1983 – 84 బాల్య మిత్రుల సేవాసమితి ప్రతినిధులు సంపత్ రావు మంద వెంకటరెడ్డి కనుమల్ల గణపతి వట్టేపల్లి శ్రీనివాస్ గుండా సురేందర్ బత్తిని సాంబయ్య ఎదులాపురం నరేందర్ వట్టెపల్లి ప్రకాష్ మట్ట వాసుదేవ రెడ్డి గుడిమల్ల బలరాం రావికంటి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వెంటనే పేధప్రజలకు అందివ్వాలి..

### -బెల్లంపల్లిలో అటకెక్కిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు

### -కాంగ్రెస్ హయాంలోనైనా బెల్లంపల్లిలో ఉన్న నిరుపేదలకు డబల్ బెడ్ రూంలు అందిస్తారా

### -ఏం సి పి ఐ యు జిల్లా కార్యదర్శి సబ్బని ప్రసాద్



**బెల్లంపల్లి ఫిబ్రవరి 9 ( ది క్రైమ్ న్యూస్ ):**
బెల్లంపల్లి ఎం సీ పీ ఐ యు పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ అప్పటి బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో బెల్లంపల్లి పట్టణంలోని కన్నాల హైవే దగ్గర కోట్ల రూపాయలతో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పేదప్రజలకు కలగానే మిగిలిపోయాయి. ఎలక్షన్ల ముందు కల్లిబొల్లి మాటలు చెబుతూ గల్లి గల్లి తిరుగుతూ వంగి వంగి దండాలు పెడుతూ గద్దెనెక్కిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా కన్నాల దగ్గర్లో ఉన్న డబల్ బెడ్ రూములు పేదలకు అందించాలని ఎంతో మంది నిరుపేదలు ఇల్లు లేక ఇళ్ల స్థలాలు లేక నరకయాతన అనుభవిస్తున్నారని అనవసరంగా కట్టించిన డబుల్ బెడ్ రూములు వానకు తడిచి ఎండకు ఎండేసరికి పగుళ్లు తేలి దేనికి పనికి రాకుండా పోతుందని బెల్లంపల్లి నియోజకవర్గ ఓట్లతో గెలిచిన గడ్డం వినోద్ వెంకటస్వామి స్పందించి ఏ పద్ధతిలో ఇచ్చిన మంచిదే కానీ పేద ప్రజలకు అందే విధంగా చూడాలని అన్నారు. అలాగే 76 జీవోలో ఇచ్చిన పట్టాలు బెల్లంపల్లిలో కొంతమందికే రావడం చాలా విడ్డూరంగా ఉంది వేలకు వేలు బ్యాంకులలో డబ్బులు కట్టి చాలామంది నిరుపేదలు ఎదురుచూస్తున్నారని పట్టాల విషయంలో కూడా ఎమ్మెల్యే, సంబంధిత కలెక్టర్, ఆర్డీవో స్పందించి బెల్లంపల్లి పట్టణ ప్రజలకు తోడుగా నిలవాలని కోరడం జరిగింది. లేనియెడల ఏం సి పి ఐ యు పార్టీ ఆధ్వర్యంలో తగు ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరిస్తున్నాం ఈ కార్యక్రమంలో తొగరి రాహుల్,, ఆకాష్, రవి, తదితరులు పాల్గొనడం జరిగింది.

## ట్రస్మా తెలంగాణ రాష్ట్ర కన్వీనర్‌గా ఆరుకాల రాంచంద్ర రెడ్డి



**గోదావరిఖని (ది క్రైమ్ న్యూస్) :** గత మూడు దశాబ్దాలపైగా విద్యారంగంలో విశిష్ట సేవలందించి ఎందరో విద్యార్థులను ఉత్తమ భావి భారత పౌరులుగా తీర్చిదిద్ది, తమ విద్యార్థులను అన్ని రంగాల్లో ఉన్నత శిఖరాలకు చేర్చి ప్రభుత్వ ఆమోదిత పాఠశాలల సంఘానికి వివిధ హోదాలలో గతంలో 30 సంవత్సరాలుగా ట్రస్మ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ జనరల్ సెక్రటరీగా, రాష్ట్ర కో ఆర్డినేటర్ గా ఉమ్మడి కరీంనగర్ జిల్లా జనరల్ సెక్రటరీ గా రామగుండం మున్సిపల్ అధ్యక్షులుగా ఎనలేని సేవలు అందించి ప్రత్యేక గుర్తింపు పొంది పదవి ఏదైనా దానికి వన్నె తెచ్చిన విద్యా భారతి హై స్కూల్ వ్యవస్థాపకులు, ఆరుకాల గోదావరిఖని గారిని ట్రస్మా రాష్ట్ర కన్వీనర్ గా నియమించబడటం పట్ల ట్రస్మా పెద్దపెల్లి జిల్లా పక్షాన రాష్ట్ర అధ్యక్షులు కంది రవిందర్ రెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ, అభినందనలు తెలియజేశారు.
రాష్ట్రస్థాయిలో గుర్తింపుపొందిన అరుకాల రామశ్చంద్రారెడ్డి ని రాష్ట్ర కన్వీనర్ గా నియమించిన రామగుండం ప్రాంతానికి సరైన ప్రాధాన్యత నిచ్చిన రాష్ట్ర అధ్యక్షులు ఎస్.ఎన్ రెడ్డి కి, జనరల్ సెక్రెటరీ అనిల్ కుమార్ కి, రాష్ట్ర ముఖ్య సలహాదారు కడారి అనంతరెడ్డి కి రాష్ట్ర ఉపాధ్యక్షులు బంధారపు యాదిగిరి గౌడ్, పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు పరుపాటి అంజారెడ్డి, ట్రస్మా రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు అధర్ సండే సమ్మారావు, జిల్లా సెక్రటరీ చందుపట్ల తిరుపతిరెడ్డి, కార్పొరేషన్ సెక్రటరీ కొత్త శ్రీనివాస్ రెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు. పెద్దపల్లి జిల్లాలోని కరెస్పాండెంట్స్, ప్రధానోపాధ్యాయులు, విద్యావేత్తలు ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## తీన్మార్ మల్లన్న పై ఫిర్యాదు చేసిన రెడ్డి సంక్షేమ సంఘం ప్రతినిధులు



**గోదావరిఖని (ది క్రైమ్ న్యూస్) :** గత వారం రోజులుగా తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ రెడ్డి సామాజిక వర్గంపై చేసిన అనుచిత వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలని రెడ్డి సంక్షేమ సంఘం గోదావరిఖని ప్రతినిధులు ఆదివారం రోజు స్థానిక ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ లో సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి కి ఫిర్యాదు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఈద జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న బాధ్యతాయుతమైన రాజ్యాంగ పదవిలో ఉండి గ్రామాల్లో, పట్టణాలలో, సమాజంలో కులమత బేధాలు లేకుండా అందరితో కలిసి మెలిసి జీవనం సాగిస్తున్న రెడ్డి సామాజిక వర్గంపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని ఇటువంటి పోకడల వలన శాంతియుతంగా ఉన్న సమాజంలో విగతం కలుగుతుందని వారిపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి వుమ్మెంతుల దేవేందర్ రెడ్డి, కోశాధికారి చందుపట్ల తిరుపతిరెడ్డి, గౌరవ అధ్యక్షులు చింతల రాజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కంకణాల ముకుంద రెడ్డి, సంఘ ప్రతినిధులు కాసర్ల సురేందర్ రెడ్డి, వుంట్ల శ్రీనివాస్ రెడ్డి, లంబు సత్యనారాయణరెడ్డి, సాయి కృష్ణారెడ్డి, కందూరు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా హాజరైన

# ట్రస్మా బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు





**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి9(ది క్రైమ్ న్యూస్):** సిరిసిల్ల పట్టణంలోని పద్మనాయక కళ్యాణ మండపం లో ట్రస్మా సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు నాగుల శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పట్టభద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు పట్టభద్రుల ఉద్దేశించి మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పట్ట భద్రులదని అటువంటి పట్టభద్రులు ఈరోజు పెడదారులు పట్టడానికి పాలకులే కారణమవుతున్నారని వారికి తగిన ప్రోత్సాహాలు కల్పించగా వారు పెడదారులు పడుతున్నారాని యువతకు స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం నిర్వహించి వారికి ప్రైవేట్ రంగంలోనైనా ఉద్యోగాలు ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని కానీ ప్రభుత్వం పట్ట బద్రులను విస్మరించిందని అన్నారు తనను పట్ట బద్రుల ఎమ్మెల్సీ లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపిస్తే పట్టబద్ధరులకు రిసోర్స్ సెంటర్లో ఏర్పాటు చేసి స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ ద్వారా ఉపాధి అవకాశాలు కల్పిస్తానని అన్నారు ప్రజల కోసం ప్రజా సమస్యలపై పట్టబద్రుల సమస్యల కృషికై తాను పోటీలో ఉన్నానని సేవే మార్గంగా మీ ముందుకు వస్తున్నానని ఆలోచించండి ఆగం కాకండి అని అన్నారు ముఖ్యంగా నిన్న మొన్నటి వరకు కనిపించని ప్రతి ఒక్కరు ఈరోజు పట్టభద్రులకు ఇది చేస్తాం అది చేస్తున్నామని వస్తున్నారని అలాంటి వారి మాటలు నమ్మవద్దని ఇప్పటికే ప్రభుత్వాల మాటలు నమ్మి పట్టబద్రులు మోసపోయారని అన్నారు ట్రస్మా అనే సంఘం స్థాపించి ఎంతోమందికి సమస్యల పరిష్కారానికి కృషి చేశానని అన్నారు ఇప్పటివరకు ఎంతోమంది ఎమ్మెల్సీగా వచ్చి పట్టబద్రులకు ఎలాంటి సహాయ సహకారాలు అందించలేదని శాసనమండలిలో కొట్లాడేందుకు మన బలం గళం కావాలని ఆ గలాన్ని బలాన్ని నేనవుతానని అన్నారు ఏ సమస్య వచ్చినా ముందు వరుసలో ఉండే వ్యక్తిని ఆ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు అన్ని ప్రైవేట్ రంగాల్లో పనిచేస్తున్న ప్రతి ఒక్కరికి 10 లక్షల బీమా 10 లక్షల హెల్త్ ఇన్సూరెన్స్ పై కొట్లాడుతున్నానని దానిని సాధించి తీరుతానని అన్నారు ఏ పార్టీ వాడు అని చూడకుండా ఎంతటి వాడు అనేది చూడండి అని అన్నారు సోమవారం నాడు బారి ర్యాలీతో వెళ్లి నామినేషన్ ని వెయ్యబో తున్నానని దీన్ని విజయవంతం చేయ వలసిందిగా పిలుపునిచ్చారు. సిరిసిల్ల జిల్లా ట్రస్మా బాధ్యులు పట్టబద్రులు 1000 మంది హాజరయ్యారు.

## వరంగల్ జిల్లాకు తరలిన వాకర్




**ధర్మారం, ఫిబ్రవరి 9 (ది క్రైమ్ న్యూస్):** ధర్మారం మండలకేంద్రంలో సలంద్రి వాకర అసోసియేషన్ కార్యవర్గం మరియు సభ్యులు హనుమకొండ లో జరిగిన,వాకర్ ఇంటర్నేషనల్ అసోసియే షన్ జరిగిన వివిధ జిల్లాల ప్రతినిధులు రాష్ట్ర మరియు, ఇంటర్నేషనల్ పాల్గొని, వక్తలు మాట్లాడుతూ నడువు నడిపించు, ప్రతి మనిషికి జీవన ప్రమాణాన్ని జీవన శైలిని మారాలంటే వాకింగ్ అనేది ఎంతో అవసరమని,జీవనశైలిని మారాలంటే వాకింగ్ అనేది ఎంతో ప్రాముఖ్యమైనది,అని దీన్ని ఎంతో ప్రాముఖ్యత దేహమే దేవాలయం అని చూసుకున్నప్పుడే నడక ఎంతో అవసరమని వక్తలు కొనియాడారు, ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బొల్లి స్వామి, ప్రధాన కార్యదర్శి దేవి రాజలింగం, కోశాధికారి దేవి పోచయ్య, ఇంటర్నేషనల్ కార్యవర్గ సభ్యులు, ద్యాగటి కొమురయ్య,, గోనె సత్యం,పులి విట్టల్, బై కాని కుమార్, మరి కొంతమంది పాల్గొన్నారు,

## ప్రమాద బాధితుడిని పరామర్శించిన జక్కని సంజయ్‌కుమార్



**శంకరపట్నం (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా శంకర పట్నం మండలం ఎరడపల్లికి చెందిన పంజాల చంద్రయ్య గౌడ్ అనే గీతా కార్మికుడు గత కొద్ది రోజుల క్రితం ప్రమాదవశాత్తు తాడి చెట్టు పైనుండి పడి గాయాలపాలై వైద్య చికిత్సలు తీసుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా బీసీ ఆజాది ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ ఆదివారం చంద్రయ్యను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని ధైర్యంగా ఉండాలని సూచించారు. ఆజాది ఫెడరేషన్ నాయకులు బొంగోని అభిలాష్, న్యాయవాది బొంగోని హరికృష్ణ, పోతునూరి నవీన్, దళిత సంఘం నాయకులు దేవునూరి భాస్కర్, బీసీ యువజన నాయకులు ఇజ్జగిరి కిట్టు, రమేష్, జితేందర్ తదితరులు జక్కని సంజయ్ వెంట పరామర్శలో పాల్గొన్నారు.

## ప్రేమ విఫలం.. యువకుడు మృతి



**ధర్మారం, ఫిబ్రవరి, 9 (ది క్రైమ్ న్యూస్):** ప్రేమ విఫలం కావటంతో యువకుడు ఆత్మహత్య ప్రేమించిన అమ్మాయి పెళ్లికి నిరాకరించడంతో మనోవేదనకు గురైన యువకుడు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోవటం జరిగిందని ఎస్సై లక్ష్మణ్ తెలిపిన వివరాల ప్రకారం ధర్మారం మండలంలోని కానంపెల్లి గ్రామానికి చెందిన గడ్డం అజయ్ (22 ) ప్రేమించిన అమ్మాయి పెళ్లి చేసుకోను అనడంతో ప్రేమ విఫలమైందని జనవరి 29 న పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోగా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఫిబ్రవరి 9 ఆదివారం రోజు మరణించినట్టు మృతుని తండ్రి గడ్డం ఎల్లయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ముత్తారం.ఫిబ్రవరి .09. (ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలం అడవిశ్రీరాంపూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 1993-94 లో పదవ తరగతి వరకు చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్కడెక్కడో వివిధ రంగాలలో స్థిరపడిన సుమారు 40 మంది పాఠశాలకు చేరుకొని వారి గత అనుభవాలను నెమరు వేసుకున్నారు.32 సంవత్సరాల తర్వాత కలుసుకున్న వారంతా ఒకరినొకరు పలకరించుకొని వారి జీవన స్థితిగతులను పంచుకొని రోజంతా గురువులతో ఆనందంగా గడిపారు.గురువులకు పాదాభివందనాలు చేసి వారిని శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో గురువులు కేదారి,ఐలయ్య,రవీందర్,స్వామి,పూర్వపు విద్యార్థులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ పుస్తకాల ఆవిష్కరణ చేసిన ప్రభుత్వ విప్, మీడియా అకాడమీ మాజీ చైర్మన్



**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి9(ది క్రైమ్ న్యూస్):** బహుజనసేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగాన్ని ప్రతి ఇంటికి చేర్చాలనే లక్ష్యంగా రాజ్యాంగ పుస్తకాలను పంపిణీ చేస్తున్న కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు, తెలంగాణ మీడియా అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ చేతుల మీదుగా వేములవాడ పట్టణంలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో రాజ్యాంగ పుస్తకాలను ఆవిష్కరించారు. రాజ్యాంగ పుస్తకాలను ప్రతి ఇంటికి చేర్చాలని బహుజన సేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ అధ్యక్షుడు జింక శ్రీధర్ చేస్తున్న కృషిను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ మరియు తెలంగాణ మీడియా అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో లాయాక్ పాషా, రఫిక్, ఆలీ మీడియా మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బడ్జెట్లో గొర్ల కాపరులకు అధిక ప్రాధాన్యతనివ్వాలి: కాల్వ సురేష్ యాదవ్



**గన్నేరువరం (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలకేంద్రంలో గొర్రెలు,మేకలు పెంపకదారుల సంఘం మండలాధ్యక్షుడు మీసం రాములు యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటుచేసిన సమావేశానికి జిల్లా ప్రధాన కార్యదర్శి కాల్వ సురేష్ యాదవ్ హాజరై మాట్లాడుతూ..... కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో గొర్రెల పెంపక దారులకు ఎన్ సి డి సి నిధులు సరిపడా కేటాయించకపోవడం అన్యాయమని దీనికి నిరసనగా ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఈనెల 10న హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు కరీంనగర్ జిల్లా నుండి గొల్ల కురుమలు, ప్రజా సంఘాల నాయకులు అధికసంఖ్యలో ధర్నాలో పాల్గొని నిరసన తెలిపాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర బడ్జెట్లో గొల్ల కురుమలలో వృత్తి దారులకు అధిక ప్రాధాన్యతనిస్తూ తగిన నిధులు కేటాయించి 75 శాతం సబ్సిడీ గొర్రెల పంపిణీకి నగదు బదిలీ ద్వారా రెండో విడత మొదలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జిల ఎల్లయ్య యాదవ్, మండల నాయకులు పాశం వేణు యాదవ్, పెంకర్ల ప్రశాంత్ యాదవ్, తమ్మనవెని శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బుడిగ జంగాల హక్కులను కాపాడేందుకు ఎమ్మెల్సీగా నాకు సహకరించండి



**తిమ్మాపూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీలో ఆదివారం బుడిగ జంగాలు ఏర్పాటుచేసిన సమావేశానికి బుడిగ జంగాల ఎమ్మెల్సీ అభ్యర్థి మాజీ డిఎస్పీ మదనం గంగాధర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.... వెనుకబాటుకు గురైన బుడిగ జంగాల కులంలోని యువత ప్రతి ఒక్కరు చదువుకొని ఉన్నత స్థాయిలో ఉండేందుకు విద్య, ఉపాధి, రాజకీయ రంగాల్లో ముందుకు వచ్చి కులానికి పేరు ప్రఖ్యాతలు తేవాలని, అందరం ఏకతాటిపై నడిచి బుడిగ జంగాల హక్కులను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు.ఎమ్మెల్సీ పోటీకీ సహకించి తన విజయంకోసం మండలంలోని పట్టభద్రులందరితో ఓటు వేయించే విధంగా బాధ్యతలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం మధనం గంగాధర్ ను సంఘ నాయకులు శాలువతో సన్మానించారు.కార్యక్రమంలో బుడిగ జంగాల నాయకులు ఇనుకొండ విఠల్,రాజారాం, శేర్ల లక్ష్మణ్ రాజ్, రెడ్డి సంఘం అధ్యక్షులు దావు సంపత్ రెడ్డి,నాయకులు వేల్పుల ఓదయ్య యాదవ్,మాజీ సర్పంచ్ కిన్నెర సారయ్య,మాజీ వార్డ్ సభ్యులు తుర్పటి అజయ్ నాయకులు కళ్లెం బాలస్వామి, ఇనుకొండ నరేష్,రాజు, బోడపుర్తి రాజేష్,తూర్పాటి ఎల్లయ్య,వాసు, మిర్యాల మహేష్, గంధం అంజయ్య, ఉబిది రమేష్ పాల్గొన్నారు.

# మూర్ఛ రోగంపై దాడి చేయలేమా !

## (10 ఫిబ్రవరి "అంతర్జాతీయ మూర్ఛరోగ దినం" సందర్భంగా)

మెదడులో అసాధారణ విద్యుత్ కదలికల మూలంగా నాడీమండలంలో ప్రతికూల మార్పులు చోటు చేసుకొనే రుగ్మతను "మూర్ఛరోగం" లేదా "కాకిసోమాల" లేదా "ఎపిలెప్సీ" పేరుతో పిలుస్తున్నాం. ప్రపంచవ్యాప్తం మిలియన్ల అభాగ్యుల జీవితాల్లో చీకట్లు నింపుతున్న మూర్ఛరోగం వల్ల అప్పుడప్పుడు మూర్ఛపడిపోయి కాళ్లు, చేతులు విచిత్ర కదలికలను చూపడాన్ని ఎపిలెప్సీ ప్రధాన లక్షణాలుగా తీసుకోవాలి. అనాదిగా మానవాళికి శాపంగా మారుతున్న మూర్ఛరోగం పట్ల సమాజంలో అపార్థాలు, భయాలు, దాని గూరించి చర్చించడమే పాపమనే భావనలు, అవగానలోపాలు అలుముకొని ఉన్నాయి. సాధారణ పౌరుల కన్న మూర్ఛరోగులు "సుడెప్ (సడెన్ అన్ఎక్స్‌ప్లేన్డ్ డెత్ ఇన్ ఎపిలెప్సీ)" అనే అనారోగ్యంతో అకాల మరణాలు పొందడం విచారకరం. పౌర సమాజంలో మూర్ఛరోగుల ఎదుర్కొంటున్న అపోహలు, అపరిమిత వివక్షల వల్ల మూర్ఛరోగం పెట్టే బాధ కన్న అధికంగా మానసిక బాధలను అనుభవిస్తున్నారు.

**అంతర్జాతీయ మూర్ఛరోగ దినం-2025:**

మూర్ఛరోగం పట్ల అపోహలు, అనుమానాలు, వివక్షలు, అవగాహనాలోపాలను నివృత్తి చేయడంతో పాటు వ్యాధి లక్షణాలు, నిర్ధారణ, వైద్య చికిత్సలు, ఎపిలెప్సీ పరిశోధనల గూర్చి చర్చించడానికి ప్రతి ఏట ఫిబ్రవరి నెల 2వ సోమవారం రోజున, అనగా 10 ఫిబ్రవరి 2025న ప్రపంచ దేశాలు "అంతర్జాతీయ మూర్ఛరోగ దినం" లేదా "వరల్డ్ ఎపిలెప్సీ డే"ను 2015 నుంచి పాటించుట ఆనవాయితీగా మారింది. మూర్ఛరోగుల మానవ హక్కుల పరిరక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందే విధంగా పౌరసమాజ గౌరవం ఇవ్వడం వల్ల ఆ అభాగ్యుల తమ పూర్తి జీవితకాలం సంతోషంగా బతికే అవకాశం ఉంటుందని తెలుసుకొని తగు విషయ పరిజ్ఞానాన్ని ప్రజలకు కల్పించాలని మరువరాదు. మూర్ఛరోగులతో పాటు వారి కుటుంబాలు, రోగుల సహాయకులు అనుభవించే మానసిక క్షోభకు కూడా దృష్టిలో పెట్టుకొని మనం గట్టి ప్రయత్నాలు చేయడం తప్పనిసరి అని భావించాలి.

**భారతీయుల్లో మూర్ఛరోగ వ్యాప్తి:**


ప్రపంచవ్యాప్తంగా దాదాపు 70 మిలియన్ల మూర్ఛరోగులు ఉండగా, అందులో దాదాపు 12 మిలియన్ల భారతీయ రోగులు ఉన్నారని అంచనా. మూర్ఛరోగుల్లో 90 శాతం మంది అభివృద్ధి చెందుతున్న దేశాల్లోనే ఉండడం గమనించారు. పట్టణ ప్రాంతాలతో పోల్చితే గ్రామీణ భారతంలో మూర్ఛరోగులు అధికంగా ఉండడం, అవగాహన లేపంతో వారి జీవితాలు అంధకారంలోకి నెట్టబడడం చూస్తున్నాం. ప్రతి వెయ్యి మందిలో 3 – 11 మంది మూర్ఛరోగ లక్షణాలను కలిగి ఉన్నట్లు, వారికి సకాలంలో వైద్య సహాయం అందక పోవడంతో రోగం ముదిరి ప్రాణాంతకంగా కూడా మారుతున్నట్లు అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. భారత్‌లో ప్రతి ఏట 1.25 లక్షల కొత్త కేసులు బయట పడడం, అందులో 30 శాతం మంది 18 ఏండ్ల లోపు వారు ఉండడం ప్రమాదకర పరిణామంగా తీసుకోవాలి. కొన్ని అంటువ్యాధులు కూడా మూర్ఛరోగాలకు కారణం అవుతున్నాయని గమనించాలి. మన సమాజంలో నెలకొన్న మూఢవిశ్వాసాలు, అపోహలు, అనర్థాలతో రోగుల పరిస్థితి పెనెంలోంచి పొయ్యిలోకి తోసివేయబడుతున్నది. రోగ లక్షణాలను గుర్తించకపోవడం, సరైన సమయంలో చికిత్సలకు చొరవ తీసుకోకపోవడంతో మూర్ఛ రోగులు, ముఖ్యంగా మహిళలు, పిల్లలు తీవ్ర ఒత్తిడికి లోనవుతున్నారు. దీనికి తోడుగా భారత్ లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాల్లో న్యూరాలజిస్టులు, సుశిక్షిత వైద్య సిబ్బంది, తగు మౌళిక వనరులు, సంరక్షకుల కొరత కూడా మూర్ఛరోగుల పాలిట శాపంగా మారుతున్నది.

**మూర్ఛరోగ కారణాలు, నివారణ మార్గాలు:**

మూర్ఛ రోగాలకు కారణాలుగా జన్యుపరమైన సమస్యలు, మెదడు ఇన్‌ఫెక్షన్లు, స్ట్రోక్‌లు, ట్యూమర్స్, శిశు జనన సమయంలో గాయాలు, శారీరక అభివృద్ధి రుగ్మతలు, తలకు బలమైన గాయాలు కలగడం, కుటుంబ ఆరోగ్య చరిత్ర, జీవనశైలి మార్పులు, డిమెన్షియా, అధిక జ్వరం లాంటి రోగ లక్షణాలు కలుగుతాయి. మూర్ఛరోగ నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తల్లో వైద్య చికిత్సలు, తొలి దశలోనే గుర్తించడం, సురక్షిత ఇంటి వాతావరణం, శారీరక శ్రమ పరిమితంగా చేయడం, ఇరుగు పొరుగుకు రోగం పట్ల అవగాహన కల్పించడం, జీవనశైలిని అనుకూలంగా మార్చుకోవడం, తగినంత నిద్ర పోవడం, నీటిని ఎక్కువగా తాగడం, ఆల్కహాల్‌కు దూరంగా ఉండడం, పోషకాహారాన్ని తీసుకోవడం, మానసిక శారీరక ఒత్తిడి లేకుండా చూసుకోవడం, తరుచుగా వైద్యుల సూచనలు తీసుకోవడం లాంటివి ప్రధానమైనవిగా నిర్ధారించారు. ప్రపంచ ప్రజారోగ్య వ్యవస్థలకు సవాళుగా నిలుస్తున్న ఎపిలెప్సీ వ్యాధిని కట్టడి చేయడానికి అవసరమైన అవగాహనను పొందడం, పౌరసమాజాన్ని జాగృత పరచడం, రోగుల్లో ధైర్యాన్ని నూరి పోయడం, ఆన్‌లైన్/ఆఫ్‌లైన్ వేదికల్లో విస్తృత ప్రచారాలు నిర్వహించడం, విద్యా సంస్థల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం తరుచుగా జరిగినపుడు మూర్ఛరోగ కేసులు తగ్గడంతో పాటు రోగులు సమాజంలో గౌరవంతో జీవితాలను గడపడం జరుగుతుందని గమనిద్దాం, మన వారి యోగక్షేమాలను మనమే చూసుకుందాం.

**–డా: బుర్ర మధుసూదన్ రెడ్డి**
**9949700037**

# ప్రేమ తీరు మారేనా!!



సృష్టిలో ప్రతి మనిషి జీవితానికి చాలా గొప్పగా పరిచయం అయ్యే బంధం ప్రేమ.మనిషి పుట్టుకతో మొదలైన జీవిత ప్రయాణంలో ప్రేమకు పాత్రుడు అవుతునే ఉంటాడు.మొదటగా ఎంతో అపూర్వమైన,ఆత్మీయమైన తల్లిదండ్రుల ప్రేమ, రక్తసంబంధికులయిన అక్కచెల్లెల,అన్నదమ్ముల ప్రేమ ఇలా ఎంతో మంది ప్రేమను పోందుతాడు.సమాజంలో ఉన్న మనిషితో పాటు వేగంగా వయస్సు అంతకంటే వేగంగా ఆలోచన తీరు మారుతుంది.కాలగమనంలో పాఠశాల విద్య,కళాశాల విద్య,యూనివర్సిటీ చదువులు ఉన్నతమైన విద్యతో పాటు మనసు కోరే కొన్ని తెలియని వింత ఆలోచనల శిఖరమే ప్రేమ.నేటి సమాజంలో అమ్మాయి అందానికి మదనపడి మనసును విచ్ఛిన్నం చేసే ప్రేమ పయానిస్తుందని చెప్పవచ్చు. ప్రస్తుతం ఒక అమ్మాయి పై మొదలైన ప్రేమ తీవ్రమైన పరిస్థితులకు దారి చూపేనడక నేర్చిదాని చెప్పవచ్చు.దీనికి కారణాలు అనేకం.ఉన్నతమైన ఆలోచన శైలితో,మంచి నడవడిక కలిగిన ఇద్దరి మధ్య ప్రేమ జీవితాన్ని ఆనందమయం చేస్తోంది.అందమే లక్ష్యంగా కాకుండా అర్థం చేసుకూనే గొప్ప గుణం,బాధ్యతతో కూడిన ప్రవర్తన,కుటుంబ విలువలకు ప్రాధాన్యత ఇచ్చే వ్యక్తిత్వం కలిగిన ప్రేమ ఆదర్శంగా ఉంటుంది. కేవలం స్వార్థంతో కూడిన ఆలోచనాలతో ఎవరికి వారు వారి వారి అవసరాల కోసం ప్రేమ అనే పవిత్రమైన పదాన్ని ఆటబోమ్మలా వాడుకునే పరిస్థితి నేడు దాపరించింది. ఖచ్చితంగా ,నిర్ణయాత్మకమైన ఆలోచనాలు కరువై,మంచి సలహాలు ఇచ్చే ఆత్మీయులు కానరాక విపరీతమైన పోకడాలతో ఎంతో మంది యువతి ,యువకులు ప్రేమ అనే వలలో బందీలుగా మారి భవితను భారంగా మార్చుకుంటున్నారు.ప్రేమ ఎప్పుడూ గొప్పదే కానీ దానిని ఆస్వాదించే తీరు మారడం బాధకరం.అమ్మాయి మనసుతో పాటు ఆలోచనాలను,అభిరుచులను,పరిస్థితులను అర్థం చేసుకోవాలి. అదే విధంగా అబ్బాయి తీరును అమ్మాయి కూడా పూర్తి స్థాయిలో అవగహన చేసుకోవాలి.ఒకరిపట్ల ఒకరికి ఎంత ప్రేమ ఉంటుందో అంతకు మించిన రెట్టింపు నమ్మకం ఇరువురికి వారధిగా మారాలి.ప్రస్తుత సమాజంలో ప్రేమ అనే గొప్ప అనుభూతి మాటున పైశాచికత్వం,ఉరకలేస్తున్న అర్థంలేని ఉన్మాదం దాగి ఉంది.దానిని జాగ్రత్తగా గమనించాల్సిన బాధ్యత యువతపై ఉంది.మితిమీరిన ఆలోచనలతో ,గతి తప్పిన అలవాట్లతో అమ్మాయి ప్రేమను ఎలాగైనా పోందాలనే ఆశతో ఎంతటి సాహసానికైనా అడుగులు వేసి యువత ఆగం అవుతున్నారు.క్షణికావేశంతో ప్రాణం తీసుకోవడం,లేదా ప్రాణం తీయడం అనే సంఘటనలు సమాజంలో మానవీయ సంబంధాలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. ఇరువురి ప్రేమికుల మధ్య ప్రేమతో పాటు అన్ని విషయాలను అర్థం చేసుకునే గుణం ప్రధానంగా ఉండాలి. దేశ వ్యాప్తంగా,రాష్ట్ర వ్యాప్తంగా ఏదో ఒక మూల అమ్మాయిలపై వయసుతో నిమిత్తం లేకుండా ప్రేమ పేరుతో ఎన్నో రకాల అఘాయిత్యాలు,దాడులు అతి క్రూరంగా జరుగుతున్నాయి.దీనికి ఆవేశం,అర్థం చేసుకూనే గుణం లేక పోవడం, అవగాహన లేకుండా క్షణికావేశంలో ఎలాంటి పనులు చేయడానికి అయిన యువకులు దిగజరుతుడడం బాధాకరం.సామాజికంగా ఎదురైనా ఎలాంటి సమస్యలైనా ధైర్యంగా ఎదుర్కొంటాంనే సత్తా కలిగి ఉండాలి. పరిస్థితుల ప్రభావం వల్ల అమ్మాయి కానీ అబ్బాయి కానీ ప్రేమించుకున్నా కూడా ప్రేమను పొందలేకపోతే ఒకరిపై ఒకరూ ఆత్మీయ అనుబంధానికి ప్రతీకగా, వారి ఇరువురి మంచిని ,ఎదుగుదలను అనునిత్యం కోరుకోవాలి.ద్వేషానికి,కోపానికి,ఆవేశానికి స్థానం ఇవ్వాకుండా జాగ్రత్త పడాలి. ఎంతో చదివి ,ఎన్నో విషయాలపై మంచి అవగహన,మేధస్సు ఉన్న యువతీయువకులు సైతం ప్రేమను పోంది కొందరు,పొందలేక కొందరు జీవితాలను నిర్వీర్యం చేసుకుంటున్నారు.ప్రేమ కన్నా జీవితం గొప్పది.జీవితంలో ఉన్న బంధాలు,బాధ్యతలు ఇంకా గొప్పవి.ప్రేమను ఎంతో పవిత్రంగా భావించి జీవితంలో గొప్పగా ముందుకెళ్లినప్పుడే ఆదర్శంగా, ఆచరణీయం వ్యక్తిత్వం మారుతుంది.అలాంటప్పుడు ఆ ప్రేమే మనసును మెచ్చుకుంటుంది.మరి కొద్దీ రోజుల్లో ప్రేమికుల రోజు రాబోతున్న తరుణంలో ప్రేమ గురించి చిన్న అభిప్రాయంతో కూడిన ఆర్టికల్. పబ్లిష్ చేయగలరని మనవి

**–బండి.వంశీకృష్ణ గౌడ్**
**రంగయ్యపల్లి**
**రేగొండ**
**జయశంకర్ జిల్లా 9550837862**

# ఎక్స్ కిరణాల ఆవిష్కర్త రాంట్జెన్

**ఫిబ్రవరి 10....విల్హేల్మ్ కన్రాడ్ రాంట్జెన్ వర్ధంతి**

19 వ శతాబ్దం సంచలనాత్మక శాస్త్రీయ ఆవిష్కరణలకు స్వర్ణ యుగం. అలాంటి యుగంలో భౌతిక శాస్త్ర ప్రొఫెసర్ విల్హెల్మ్ కాన్రాడ్ రాంట్జెన్ ఒక వింతను కనుగొన్నాడు, దానిని చాలా మంది నమ్మలేదు. రాంట్జెన్ యొక్క ఆవిష్కరణ వార్తలు జనవరి 1896 ప్రారంభం నుండి ప్రపంచ వ్యాప్తంగా వ్యాపించాయి. శాస్త్రవేత్తలు సైతం నివేదికలను ప్రాక్టికల్ జోకర్ ఉపాయం అని కొట్టి పారేశారు. రోగ నిర్ధారణకు కొత్త ఒరవడిని సృష్టించి, ప్రపంచంలో వైద్య రంగంలో రోగ నిర్ధారణకు (రేడియోగ్రఫీ), రోగ నిర్మూలనకు (రేడియో థెరఫీ) కొరకు ఉపయోగించే ఎక్స కిరణాలను కనుగొన్న ప్రఖ్యాత శాస్త్రవేత్త విల్హేల్మ్ కన్రాడ్ రాంట్జెన్. ఆయన కనుగొన్న ఎక్స కిరణాలు వైద్యరంగం లోనె కాక భద్రతా రంగంలో ఉపయోగ పడుతున్నాయి.విల్హేల్మ్ కన్రాడ్ రాంట్జెన్ (మర్చి 27,1845 – 1923 ఫిబ్రవరి 10) జర్మన్ దేశ భౌతిక శాస్త్ర శాస్త్రవేత్త. 1895 నవంబరు 8 న విద్యుదయస్కాంత తరంగాలలో వివిధ తరంగ దైర్ఘ్యలుల అవధులలో గల ఎక్స్- కిరణాలను కనుగొన్నాడు. ఈ పరిశోధన వల్ల 1991 లో భౌతిక శాస్త్రంలో మొదటి సారి నోబెల్ బహుమతి పొందాడు. ఆయన చేసిన కృషికి గాను ఆవర్తన పట్టిక లో 111 పరమాణు సంఖ్య గల మూలకానికి రాంట్ జీనియమ్ అనిపేరు పెట్టి గౌరవించారు.రాంట్జన్ 1845 మార్చి 27 న జర్మనీలోని లెన్నెస్ లో జన్మించాడు. ఈయన తండ్రి ఒక రైతు. తల్లి ఒక డచ్ మహిళ. హాలెండ్ లో విద్యాభ్యాసం జరిగింది. 1865 లో యుట్రెచ్ యూనివర్సిటీ లో చేరుటకు ప్రయత్నాలు ప్రారంభించాడు. కాని జూరిచ్ లో గల ఫెడెరల్ పాలిటెక్నిక్ సంస్థ లో చేరి పరీక్షలను ఉత్తీర్ణుడయ్యాడు. అక్కడ మెకానికల్ ఇంజనీరుగా చేరాడు. 1869 లో తత్వ శాస్త్రములో జూరిచ్ విశ్వ విద్యాలయం నుండి పి.హెచ్.డి పట్టాను పొందాడు. ఆ విశ్వ విద్యాలయంలో ప్రముఖ ప్రొపెసర్ అయిన ఆగస్టు కుండ్ట్ కు ప్రియమైన శిష్యుడయ్యాడు.1874 లో స్టాన్ ఫర్డు విశ్వ విద్యాలయంలో అద్యాపకునిగా నియమించ బడ్డాడు. 1875 లో హెూహెనీం విశ్వ విద్యాలయంలో ప్రొఫెసర్ గా, తర్వాత 1876 లో స్టాన్ ఫర్డు విశ్వ విద్యాలయంలో మరల అద్యాపకునిగా, 1888 లో గీసన్ విశ్వ విద్యాలయంలో భౌతిక శాస్త్ర ఆచార్యునిగా, తర్వాత వుర్జ్ బర్గ్ విశ్వ విద్యాలయంలో భౌతిక శాస్త్ర విభాగంలో విధులు నిర్వర్తించాడు. 1900 లో ప్రభుత్వ అభ్యర్థనపై మంచ్ యూనివర్సిటీలో చేరాడు. ఆయన కుటుంబం యు.ఎస్.ఎకు వలస వెళ్ళాలని నిర్ణయించు కున్నారు. న్యూయార్క్ లో కొలంబియా యూనివర్సిటీ వారు అవకాశం యిచ్చినప్పటికీ మొదటి ప్రపంచ యుద్ధం కారణంగా తన శేష జీవితాన్ని మునిచ్ నందే గడిపాడు. 1895 వరకు ఉత్సర్గనాళ ప్రయోగాలలో హెర్ట్జ్, జాన్ హిటార్ఫ్, విలియం క్రూక్స్, టెస్లా,లీనార్డ్ లతో పని చేశాడు.ఎక్స్ కిరణాలను రాయింట్ జన్ కిరణాలని అంటారు. కాని రాంట్జెన్ స్వయంగా వాటిని ఎక్స్ కిరణాలని పిలిచాడు. ఈ కిరణాలను కనుగొని లోకానికి పరోపకారం చేసినందుకు కృతజ్ఞతగా ఆయనకు 1901 లో భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి లభ్యమయింది. ఈ ఎక్స రే వెనుక ఎంతో ఆసక్తి కరమైన కథ ఉంది.రాయింట్ జన్ కేథోడ్ రే ట్యూబ్ (శూన్య గాజు నాళం) తో పరిశోధనలు చేసేవాడు. గది అంతా చీకటిగా ఉన్నప్పుడు యీ ట్యూబ్ గుండా కాంతి కిరణాలను పంపడం జరిగింది. పైగా ట్యూబ్ చుట్టూ నల్లని కాగితాన్ని కాంతి కిరణాలు ఏ కొంచెం కూడా వెలువడ కుండా కప్పి ఉంచాడు. ఇలా చేసినప్పటికి కాథోడ్ ట్యూబ్ కు సమీపంలో ఉన్న బేరియం ప్లాటినో సైనైడ్ స్ఫటికం వింత మెరుపులతో ప్రకాశించ సాగింది. నల్లటి కాగితాన్ని కప్పి ఉంచినప్పటికీ కాథోడ్ ట్యూబ్ నుంచి ఏవో అజ్ఞాత కిరణాలు వెలువడి బేరియం ప్లాటినో సైనైడ్ స్ఫటికం మీద పడి అది మెరిసేటట్లు చేసిందని ఆయన ఊహించ గలిగాడు. ఈ కిరణాలను కాగితం గుండా, చెక్క గుండా, లోహపు పలకల గుండా ప్రయాణం చేయగలవని యీయన కనుగొన్నాడు. ఈ కిరణాలు కూడా ఓ రకమైన కాంతి కిరణాలే అని అయితే వీటి తరంగ దైర్ఘ్యం చాలా తక్కువ కావటం వల్ల మనుషుల కళ్ళకు కనిపించవని రాయింట్జన్ వెల్లడించాడు. మామూలు కాంతి కిరణాలే ఫోటోగ్రాఫిక్ ప్లేట్ల మీద ప్రభావం చూపుతూ ఉండగా, యీ కిరణాలు మాత్రం చూపకుండా ఉంటాయా అనే ఆలోచన రాయింట్ జెన్ కి రావటం – శాస్త్ర ప్రపంలో ఒక సరికొత్త అధ్యాయానికే కారణ భూతమైనది.ప్రయోగం చేయటం కోసం రాంట్జెన్ ఫోటో గ్రాఫిక్ ప్లేటు మీద తన భార్య చేతిని ఉంచి యీ కిరణాలను ప్రసారం చేసి ఫోటోను డెవలప్ చేసి చూసి ఆశ్చర్య పోయాడు. చేతి ఎముకలు ఉంగరంతో సహా ఆ ఫోటో లో వచ్చింది. చుట్టూ మాంసం ఉన్నట్లు మసక మసకగా ఉంది. అంటే సజీవంగా ఉన్న మనిషి కంకాళాన్ని ఈ కిరణాల ద్వారా ఫోటో తీయవచ్చని స్పష్టంగా తేలింది.దురదృష్ట వశాత్తు రాంట్జెన్, ఆయనతో కలిసి పనిచేసిన మరో ఇద్దరు





పరిశోధకులు యీ ఎక్స కిరణాల తాకిడికే క్రమ క్రమంగా మరణించాడు. ఈ ఎక్స్-కిరణాల వల్ల ఎంతో ప్రయోజనం కలుగుతున్నప్పటికీ వాటిని మితిమీరి వాడితే మాత్రం ప్రమాదం తప్పదని,యీ కారణంగానే ఎక్స్-కిరణాలను నిరంతరం గురి కాబట్టే రాంట్జెన్ ఆ కిరణాల ప్రభావంగానే చని పోయాడని రుజువైంది. రేడియో ధార్మికత నుండి రక్షించు కొనుటకు సీసపు కవచాలు వాడే కొద్దిమంది మార్గ నిర్దేశకులో ఆయన ఒకరు. ఆయన చేసిన ఆవిష్కరణలకు పేటెంట్ హక్కులు కూడా తీసుకోలేదు. నోబెల్ బహుమతిగా వచ్చిన ధనమును వర్జ్ బర్గ్ విశ్వ విద్యాలయమునకు విరాళంగా యిచ్చాడు. మొదటి ప్రపంచ యుద్ధం వల్ల యేర్పడే ద్రవ్యోల్బణం వల్ల రాంట్జెన్ చాలా పేదరికంలో మగ్గాడు. తన శేష జీవితాన్ని మునిచ్ సమీపంలో గల విల్ హెల్మ్ లో గల యింటిలో గడిపాడు. ఆయన కోరిక ప్రకారం ఆయన వ్యక్తిగత, శాస్త్రమునకు సంబంధించిన ఉత్తర ప్రత్యుత్తరాలు ఆయన మరణం తర్వాత నాశనం చేయటం జరిగింది.1901 లో రాంట్జెన్ కు మొదటి భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి వచ్చింది. ఈ బహుమతి ఆయన ఎక్స్ కిరణాలు కనుగొని విశేష సేవలందించినందుకు గాను యివ్వ బడింది. కాని రాంట్ జెన్ ఆ బహుమతికి వచ్చిన ఆర్థిక ప్రతిఫలాన్ని తన విశ్వ విద్యాలయమునకు దానమిచ్చాడు. పియరీ క్యూరీ వలే రాంట్జెన్ తన పరిశోధనకు పేటెంట్ హక్కులను తిరస్కరించాడు. మానవాళికి తన పరిశోధన యొక్క ఫలితాలు ఉపయోగకరంగా ఉండాలని, ఈ కిరణాలకు తన పేరు కూడా పెట్టరాదని కోరుకున్నాడు.

రమ్ ఫోర్డ్ మెడల్ (1896),
మాటెక్కి మెడల్ (1896),
ఎలియట్ క్రెస్సన్ మెడల్ (1897),
భౌతిక శాస్త్రం లో నోబెల్ బహుమతి (1901)
పొందాడు.

నవంబరు 2004 లో పరమాణు సంఖ్య 111 గా గల మూలకానికి ఆయన పై గౌరవార్థం రాంట్జెనీయం (%=స్ర%) అని %×ఖ్యూాజ% సంస్థ నామకరణం చేసింది. %×ఖ్యూాా% కూడా ఈ పేరును నవంబరు 2011 లో దత్తత తీసుకుంది.

**-రామ కిష్టయ్య సంగన భట్ల...**
**9440595494**

# వైవిధ్యభరిత వ్యవసాయ ఉత్పత్తులను సాధించలేమా !

(10 ఫిబ్రవరి "ప్రపంచ పప్పుధాన్యాల దినం" సందర్భంగా)

అనాదిగా మన సుస్థిర వ్యవసాయ రంగం పప్పుధాన్యాలతో (పల్సెస్) అవినాభావ సంబంధాలను కలిగి ఉంది. చూడడానికి చిన్న సైజులో కనిపించినప్పటికీ పప్పుల్లో విలువైన పోషకాలు, పేదల పల్లెంల్లో చోటు, రుచిరమైన ఆహార పదార్థాలుగా ప్రాధాన్యతతో పాటు నేల సత్తువ పెంచడానికి ఇవి దోహదపడుతున్నాయి. కొంత మేరకు ఖరీదు తక్కువగా ఉంటూ సంపన్నుల నుంచి కడు పేదవాడి వరకు అందరూ పప్పును దాదాపు నిత్యం వాడడం జరుగుతున్నది. లెగ్యూమ్స్‌గా పిలువబడే పప్పుల్లో ముఖ్యమైనవిగా పెసర, కంది, శనగ, మినుములు, బొబ్బర్లు, సోయా బీన్స్, మినుములు లాంటి పలు రకాలు ఉంటాయి.

పప్పుధాన్యాల ప్రాధాన్యం:

పప్పు ధాన్యాల పలు ముఖ్యమైన ప్రయోజనాలను బట్టి వాటి ఉత్పత్తులను వంటల్లో వాడడం, ప్రోటీన్లకు మూల పోషకాలుగా భుజించడం, కొవ్వులు తక్కువగా ఉండడం, కరిగే స్వభావం కలిగిన పీచు పదార్థాలు ఉండడంకొలెస్టరాల్‌తో పాటు బ్లడ్ షుగర్స్‌ను తగ్గించగల ఉత్తమ పోషకాహారంగా గుర్తిస్తూ, అన్ని వర్గాల కుటుంబాలు వాటి వాడకాన్ని పెంచడానికి ప్రయత్నాలు చేస్తే ఆరోగ్యకరమైన పౌర సమాజం నిర్మితం అవుతుంది. హృదయనాళ సంబంధ, మధుమేహం, స్థూలకాయ అనారోగ్యాలు రాకుండా పప్పులను మన భోజనంలో ఇమడ్చుకోవాలి. పప్పుధాన్యాల వాడకంతో అందులోని ఆంటీ-ఆక్సిడెంట్లు, విటమిన్లు, మినరల్స్, లాంటి



ముఖ్యమైన పోషకాలు శరీరానికి అందించబడతాయి. పప్పులు ఉత్తమ ఆహార పదార్థాలు కాకుండా ఆహార పదార్థాల నష్టాలను, ఆహార వ్యర్థాలను తగ్గిస్తాయి.

**వ్యవసాయ ఉత్పత్తి వ్యవస్థలో పప్పుధాన్యాల వైవిధ్యత:**

పప్పుధాన్యాల పలు ప్రయోజనాలను గుర్తించిన ఐరాస వాటి వాడకం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించటానికి ప్రతి ఏట 10 ఫిబ్రవరి రోజున "ప్రపంచ పప్పుధాన్యాల దినం (వరల్డ్ పల్సెస్ డే)" నిర్వహించడం ఆనవాయితీగా మారింది. ప్రపంచ పప్పుల దినం-2025 నినాదంగా "పప్పుధాన్యాలు : వ్యవసాయ ఉత్పత్తుల వ్యవస్థలో వైవిధ్యత" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం చేస్తున్నారు. పప్పు ధాన్యాలు నేల లోపల, మానవ కుటుంబాల్లో ఎనలేని సేవలు అందించడంతో బడుగు బలహీన వర్గఆల ప్రజలకు సహితం తినడానికి పోషక విలువలు కలిగిన పప్పులను ఆశ్రయించడం జరుగుతున్నది. సుస్థిర సాగు, నేల నాణ్యతను పెంచడం, ఉత్పత్తులు పెరగడం, నేల జీవవైవిధ్యత కాపాడబడటం, వాతావరణ మార్పులను తట్టుకోగలగడం, పంట మార్పిడికి ఉపయోగపడడం, గ్రామీణ మహిళలు/యువతకు పని కల్పించబడడం లాంటి పలు ప్రయోజనాలు కలిగిన పప్పులు భవిష్యత్తులో కూడా ఆహార పదార్థాల జాబితాలో ముందు వరుసలో ఉంటాయి.

ఆహార భద్రత – నేల నాణ్యత పెంపు:

పప్పులను పండించే రైతులు వాచిని తమ ఆహార పదార్థాలుగా తినడమే కాకుండా ఆర్థిక రాబడికి మార్కెటింగ్ కూడా చేస్తూ కుటుంబాల ఆహార భద్రతతో పాటు ఆర్థిక స్థిరత్వానికి కూడా దోహదపడుతున్నాయి. నేలలో నత్రజని నిల్వలు పెంచగల పప్పులు నేల నాణ్యతను సహితం పెంచుతాయి. పంట మార్పిడి, సాగు పద్ధతుల్లో వైవిధ్యత సాధించడంతో పాటు తెగుళ్ల నివారణ, పురుగులను దూరంగా ఉంచడం కూడా సుసాధ్యం అవుతున్నది. ఇతర ఆహార ధాన్యాలతో పోల్చితే పప్పులను పండించుటకు తక్కువ నీరు అవసరం అవుతున్నది. ఒక కిలోగ్రామ్ పప్పును పండించడానికి దాదాపు 1250 లీటర్ల నీరు అవసరం కాగా ఒక కేజీ పంది మాంసానికి 13,000 లీటర్ల నీరు వినియేగించబడుతున్నది.

ఉత్తమ ఉత్పత్తులు, ఉత్తమ పోషక విలువలు, ఉత్తమ వినియోగం, ఉత్తమ పర్యావరణం, ఉత్తమ ఆరోగ్య జీవనం, ఉత్తమ జీవన విధానాలకు పప్పుధాన్యాలు అనాదిగా దోహదపడుతున్నాయి. అన్ని వర్గాల ప్రజలకు కావలసిన పప్పుధాన్యాలతో సమ్మిళిత, సుస్థిర, వినియోగాలతో పేదవాడి కండల్లో శక్తి ఊరుతుంది, ఆరోగ్యం పటిష్టమవుతుంది. ఇలాంటి పప్పుధాన్యాల పట్ల సామాన్య జనాల్లో అవగాహన కలిపించడం మనందరి సకనీస కర్తవ్యం అని నమ్మాలి.

**– డా: బుర్ర మధుసూదన్ రెడ్డి**
**9949700037**

# నులిపురుగులు లేని బాల భారతాన్ని నిర్మించలేమా

**(10 ఫిబ్రవరి "జాతీయ నులిపురుగుల నివారణ దినం" సందర్భంగా)**

ప్రపంచవ్యాప్తంగా శిశువులు, కౌమార యువత ఎదుర్కొంటున్న ఒక ప్రధాన అనారోగ్య సమస్యగా నులిపురుగుల సంక్రమణ (వార్మ్ ఇన్‌ఫెక్షన్) వ్యాధులు నిలుస్తున్నాయి. నులిపురుగుల ఇన్‌ఫెక్షన్ కారణంగా (శిశువు నుంచి 19 ఏండ్ల కౌమార యువత వరకు) పిల్లలు, కౌమార యువతలో రక్తహీనత, మానసిక శారీరక ఎదుగుదల లోపం, పోషకాహారలోపం లాంటి తీవ్రమైన అనారోగ్యాలు కలుగుతున్నాయి. ఈ సమస్యకు విరుగుడుగా నులిపురుగులను ఔషధ ప్రయోగంతో తొలగించడానికి 'డీవార్మింగ్' లేదా 'నులిపురుగుల నివారణ' వైద్యం అందించబడుతుంది. నులిపురుగుల ఇన్‌ఫెక్షన్ సమస్య పెరిగినపుడు పిల్లల్లో "సాయిల్ ట్రాన్స్‌మిటెడ్ హెల్మెంథిస్ (ఎస్‌టిహెచ్)" అనే వ్యాధి వస్తుంది. ఈ వ్యాధి వల్ల శరీర అన్ని భాగాలు కూడా ప్రభావితం అయ్యే అవకాశం ఉన్నందున సకాలంలో సరైన నులిపురుగుల నివారణ చికిత్స చేయడం తప్పనిసరి. ఐరాస వివరణ ప్రకారం మూడురకాల నులిపురుగులు (రౌండ్‌వర్మ్, విప్‌వర్మ్, హుక్‌వర్మ్) పిల్లల ఆరోగ్యాన్ని హరించే ప్రయత్నాలు చేస్తున్నాయని తేలింది.

జాతీయ నులిపురుగుల నివారణ దినం:

నులిపురుగుల ఇన్‌ఫెక్షన్ కారణంగా దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు పెరిగి వారి ఆరోగ్యం, విద్య, శ్రేయస్సును ప్రభావితం చేస్తాయి. నులిపురుగుల సమస్యకు సత్వరమే చికిత్స చేయడం తప్పనిసరి అని గమనించిన సాధారణ ప్రజల్లో అవగాహన కల్పించడానికి భారత కేంద్ర ప్రభుత్వం 2015 నుంచి ప్రతి 10 ఫిబ్రవరి రోజున "జాతీయ నులిపురుగుల నివారణ దినం (నేషనల్ డీవార్మింగ్ డే)" పాటించుటతో పాటు ప్రతి ఏడాది 10 ఫిబ్రవరి, 10 ఆగష్టు రోజుల్లో దేశవ్యాప్తంగా అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలల నేతృత్వంలో ఉద్యమంగా డీవార్మింగ్ కార్యక్రమం చేపట్టడం జరుగుతున్నది. ప్రపంచవ్యాప్తంగా 27 శాతం పిల్లలు/కౌమార యువత నులిపురుగుల ఇన్‌ఫెక్షన్ సమస్యను ఎదుర్కొంటున్నట్లు ఐరాస గణాంకాలు స్పష్టం చేయడం విశేషం.



**నులిపురుగుల సంక్రమణ మార్గాలు – ప్రధాన రోగ లక్షణాలు:**

తీవ్రమైన నులిపురుగుల ఇన్‌ఫెక్షన్‌కు గురైన పిల్లల్లో పెరుగుదల మందగించడం, పోషకాహార లోపం, మానసిక సామర్థ్యం తగ్గడం, విద్యార్జన ప్రభావితం కావడం జరుగుతుంది. కాళ్లకు పాద రక్షలు లేకుండా నేల మీద నడవడం, చేతులు శుభ్రం చేసుకోకుండా భోజనం చేయడం, కలుషిత నీరు తాగడం, పాశ్చరైజ్ చేయని పాలు తాగడం,కూరగాయల్ని శుభ్రంగా కడగకపోవడం, జంతువుల స్పర్శ లాంటి కారణాల వల్ల నులిపురుగుల ఇన్‌ఫెక్షన్ కలుగుతుందని తెలుసుకోవాలి. నులిపురుగుల ఇన్‌ఫెక్షన్ వల్ల పిల్లలు/కౌమార యువతలో వాంతులు, వికారం, డిసెంట్రీ (విరోచనాలు), డయేరియా, అలసట, ఆకలి మందగించడం, డీహైడ్రేషన్, తరుచుగా మూత్రం రావడం, బరువు తగ్గడం, దురద వేయడం, కడుపు నొప్పి, మలంలో రక్తం పడడం, శారీరక బలహీనత లాంటి రోగ లక్షణాలు కనిపిస్తాయి.

**నులిపురుగుల నివారణ మార్గాలు:**

భోజనానికి ముందు పిల్లలు తమ చేతులను శుభ్రం చేసుకోవడం, సురక్షిత నీరు తాగడం, వేళ్ల గోర్లు తీయడం లేదా మురికిని శుభ్రం చేయడం, మలమూత్ర విసర్జన తర్వాత చేతులు శుభ్రం చేసుకోవడం, నోట్లో చేతి వేళ్లు పెట్టుకోవడాన్ని మానేయడం, చేతి వేళ్ల గోర్లను కొరకడాన్ని మానేయడం, వండిన ఆహార పదార్థాలను కవర్ చేయడం లాంటి పలు జాగ్రత్తలు తీసుకున్నపుడు నులిపురుగుల సమస్యకు తావుండదని గమనించాలి. 2015లో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అతి పెద్ద ప్రజారోగ్య కార్యక్రమంగా ఒకే రోజ "నులిపురుగుల నివారణ" కార్యక్రమాన్ని చేపట్టడంతో మొదలైన ప్రయోగం ప్రతి ఏట 10 ఫిబ్రవరితో పాటు 10 ఆగష్టున కూడా నిర్వహించడం కొనసాగుతున్నది. ఈ ప్రమాదకర ప్రజారోగ్య సమస్య పట్ల అవగాహన, నివారణ మార్గాలను ప్రచారం చేయడానికి ప్రభుత్వాలతో పాటు ప్రజారోగ్య శాఖ, బాధ్యత కలిగిన పౌర సమాజం, సాధారణ ప్రజానీకం, వైద్య ఆరోగ్య సిబ్బంది, ఇతర సంబంధం ఉన్న సమాజం తమ కర్తవ్యాలను నిర్వహించి భవిష్యత్తులో "నులిపురుగులు లేని బాల భారతాన్ని(వార్మ్ ఫ్రీ భారత్)" నిర్మించుకుందాం.

**– డా: బుర్ర మధుసూదన్ రెడ్డి**
**9949700037**

# జ్ఞాన సంపద అర్థం మారిపోతోంది..

మనిషిని విశ్వమానవుల్ని చేసేది మంచి విద్య.. విద్యను అంగడి సరుకు చేశాక జ్ఞాన సంపద,విలువలకు అర్థం మారిపోతుంది.తల్లిదండ్రులు తాము సాధించలేని లక్ష్యాలనుటిని పిల్లల శక్తి సామర్థ్యాలతో సంబంధం లేకుండా వారి పై రుద్దేస్తున్నారు.ఆత్మవిశ్వాసం తగ్గి,ఒత్తిడి పెరిగి ఆత్మహత్యల పాలవుతున్నారు.విద్యారంగంపై నిధులు పెంచి, నాణ్యమైన ఉచిత విద్యను అందరికీ అందించేరాజ్యాంగబద్ధ బాధ్యతను పాలకులు చిత్తశుద్ధితో నిర్వహించాలి.ప్రతి బిడ్డ పుట్టినప్పుడు విశ్వ మానవుడే. మనమే జాతి, మతం, ప్రాంతం, కులం, తక్కువ, ఎక్కువ లాంటి సంకుచిత పరిధుల్లోకి కుదించి చిన్నవాడిని చేస్తాం. మంచి విద్య వారిని మళ్లీ విశ్వమానవుల్ని చేస్తుంది. భారతదేశ వ్యాప్తంగా సుమారు 26 కోట్లకు పైగా పాఠశాల విద్యార్థులు ఉన్నారు. వారిలో 60 శాతం సర్కారీ బడుల్లోనే చదువుకుంటున్నారు. వారికి నాణ్యమైన విద్య అందకపోతే మన దేశ భవిష్యత్తు ఏం కావాలి?. ఈ ఆలోచన పాలకుల్లో ఉన్నట్లైతే సర్కారీ విద్యను గాడిన పెట్టవచ్చు. దానికి కావల్సిందల్లా ప్రభుత్వాలు ప్రతి ఆర్థిక సంవత్సరంలో విద్యారంగం మీద సరైన శ్రద్ధ వహించడం, నిధులు వెచ్చించడంతో నిపుణత, సృజనాత్మకత, ఉత్పాదకతల్లో సాటిలేని మేటి మానవ వనరులు సిద్ధమవుతాయి. వాటి ద్వారా దేశ ఆర్థిక పురోగమనం వేగవంతమౌతుంది. ప్రగతిశీల ఫలాల పంపిణీ సమంగా జరిగి జనజీవన ప్రమాణాల మెరుగుదల సాధ్యపడుతుంది. కానీ ఇందుకు భిన్నంగా మన దేశంలో చదువులు భావితరాల సహజ నైపుణ్యాన్ని హరిస్తున్నాయి. సంవత్సరం తిరిగే సరికే విద్యార్థులు పైతరగతులకు వెళ్తున్నప్పటికీ, అత్యధిక అభ్యసన సామర్థ్యాలు మాత్రం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లుగా అఘోరిస్తున్నాయి. పునాది డొల్లైతే ఎంత పెద్ద భవనమైనా పేక మేడలా కూలిపోతుంది. ప్రాథమిక విద్యలో పిల్లలు వెనుకబడితే వారి ఎదుగుదలకు అదే ప్రధాన అవరోధమవుతుంది. మరోవైపు తల్లిదండ్రులు, సమాజం పిల్లల చదువుల పేరిట వారిని ప్రైవేట్, కార్పొరేట్ పంజరాల్లోకి నెట్టేస్తున్నారు. పిల్లలు ప్రయోజకులు కావాలని, జీవితాలు వెలిగి పోవాలని తల్లిదండ్రులు కోరుకోవడం సహజమే. కానీ ఆ యావలో ప్రాధాన్యాలు మర్చిపోతున్నారు. మార్కులు, ర్యాంకులు, కెరీర్ అంటూ పిల్లలను ఒత్తిడికి గురి చేస్తున్నారు. తాము సాధించలేని లక్ష్యాలన్నింటిని వారిపై రుద్దేస్తున్నారు. పిల్లలందరి శక్తి సామర్థ్యాలు ఒకేలా ఉండవు. ముఖ్యమైన ఈ విషయాన్ని మరిచిపోయి ఇతరులతో పోలుస్తూ, వారి ఆత్మవిశ్వాసాన్ని దెబ్బ తీస్తున్నారు. పిల్లలు ఆడుతూ పాడుతూ చదువుకోవాలి. స్వేచ్ఛగా స్వతంత్రంగా ఎదగాలి. చదువునైనా, కళనైనా, ఆటనైనా వారి ఇష్టాఇష్టాలను బట్టి నేర్పించాలి. తల్లిదండ్రులు ముఖ్యంగా గమనించాల్సిన అంశం ఏమిటంటే!. పిల్లల్ని పెంచే అవకాశం ఎవరికైనా ఒక్కసారే వస్తుంది. అక్కడ పొరపాటు జరిగితే సరిదిద్దుకునే ఛాన్స్ ఉండదు. అందుకని ఆ పరిస్థితి రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత నేటి సమాజం, తల్లిదండ్రులపై ఎంతో ఉంది. ఇక్కడ అజ్ఞానాన్ని పారద్రోలి ప్రగతిశీల ఆలోచనలకు పాదుగొల్పడం, నవ తరానికి నవీన నైపుణ్యాలను అలవర్చడం చదువు లక్ష్యం. అంతేకాదు జీవితం పట్ల ఆశావహ దృక్పథాన్ని, జీవన గమనాన్ని నిర్దేశించుకునే తెలివిని, దానిని చేరుకునే దృఢ చిత్తాన్ని భావి తరానికి అందించడం విద్య పరమార్థం. కానీ దేశీయంగా జరుగుతున్నది ఏమిటి? మూస పాఠాలు, బండ బోధనా పద్ధతులకు తోడు ర్యాంకుల ఉన్మాద రేసులో విద్యార్థులు మానసికంగా కుంగిపోతున్నారు. పిల్లల సహజ ప్రతిభను గాలికొదిలి, మార్కులు, గ్రేడుల రేసులో ఒత్తిడికి గురి చేయడం వల్ల నిస్సహాయ స్థితికి లోనై మరణాలకు పాల్పడుతున్నారు. ఇలా జాతీయ నేర గణాంక సంస్థల లెక్కల ప్రకారం 2013లో దేశవ్యాప్తంగా ఆరున్నర వేల మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారు. పదేళ్ల వ్యవధిలో అటువంటి అభాగ్యుల సంఖ్య అంతకంతకు రెట్టింపు కావడం మన విద్యా వ్యవస్థ వైఫల్యాన్ని కళ్ళకు కడుతుంది. వాస్తవంగా మానవ వికాస పరిణామ క్రమంలో మనిషి ఆలోచనా విధానం అనేక మార్పులు చెందుతూ వచ్చింది. ఆదిలో ఆకలి తీరితే చాలనుకున్నాడు. తర్వాత ఉండడానికి గూడు, ఒంటిమీద బట్టను కోరుకున్నాడు. ఆ కోరికల చిట్టా నెమ్మదిగా ఆస్తులు కూడపెట్టడం వరకు చేరింది. చివరికి జీవితమంటే ధనం సంపాదించడం కోసం అన్నట్లయింది. ఏ జ్ఞానంతో అయితే మానవ జీవితం వికాస పరిణామం చెందిందో ఆ జ్ఞానం మరుగున పడిపోయింది. జ్ఞానమే అసలు సంపదనే వాస్తవ ఉనికిని కోల్పోయింది. పౌరులందరూ నాణ్యమైన జీవితాలు గడపగలడమే దేశ ప్రగతికి నిజమైన కొలమానం. ప్రజలు ఆరోగ్యంగా, ఆనందంగా, గౌరవప్రదంగా జీవించాలంటే.. తలసరి ఆదాయాల్లో అసమానతలు సమసి పోవాలన్నది నిర్వివాదాంశం.అలాంటి వాస్తవిక సమ్మిళిత, సుస్థిరాభివృద్ధికి భరత జాతి ఎప్పుడు నోచుకుంటుంది?. విద్యారంగం మీద ప్రభుత్వాలు సరైన బడ్జెట్ కేటాయించి, శ్రద్ధ వహిస్తూ పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలోనే నాణ్యమైన ఉచిత విద్యను అందించినప్పుడే అది సాధ్యపడుతుంది. మన దేశంలో 75 ఏళ్ల ప్రజా పాలనలో విద్యపై చేసే ఖర్చు నానాటికి తెగ్గోసుకుపోతుంది. అంతే కాదు నాణ్యమైన ఉచిత విద్యను పొందడం రాజ్యాంగం ప్రజలకు కల్పించిన హక్కు. విద్యను అంగడి సరుకుగా చేశాక విలువలు, జ్ఞాన సంపద అర్థమే మారిపోతోంది. సర్కారీ విద్యపై పాలకుల మాటలు నీటి పై రాతలుగా మారుతున్నాయి. ఈ తీరు మారాలి. ఈ దేశం బాగుపడాలంటే విద్యాలయాలు వ్యాపార కేంద్రాలుగా మారకుండా విజ్ఞాన కేంద్రాలుగా బాసిల్లాలి. అప్పుడే విలువ ఆధారిత బోధన సాధ్యమవుతుంది. ఇలా విలువ ఆధారిత విద్యతోనే మంచి సమాజం నిర్మాణం అవుతుంది. ఈ రోజుల్లో మంచి వ్యక్తుల అవసరం ఎంతో ఉంది. మంచి వ్యక్తులను నిర్మించే కర్మాగారాలైన విద్యాలయాల వల్లనే సాధ్యం. "ప్రపంచాన్ని మార్చగల గొప్ప ఆయుధం విద్య ఒక్కటే." విద్యను నిర్లక్ష్యం చేస్తే, దేశం నిర్లక్ష్యానికి గురవుతుంది. విద్య.. జ్ఞానాన్ని, నైపుణ్యాలను పెంపొందిస్తుంది. నాణ్యమైన జీవితాన్ని గడపడానికి ఆత్మవిశ్వాసాన్ని ఇస్తుంది.

-మేకిరి దామోదర్, సోషల్ అనలిస్ట్,
జిల్లా వరంగల్, ఫోన్: 9573666650.

### మద్యం మత్తులో పెరుగుతున్న

# మందుబాబుల ఆగడాలు



బహిరంగ ప్రదేశాల్లో మద్యం ప్రియుల ఆగడాలు శృతి మించి పోతూ వున్నాయి.బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం చేస్తే చర్యలు తప్పవు. ఎవరూ ఆరుబయట ప్రదేశాల్లో తాగొద్దు. మద్యం మత్తులో వాహనాలు నడపొద్దని అధికారులు హెచ్చరిస్తూనే ఉన్నారు. అయినా, క్షేత్రస్థాయిలో ఎలాంటి ఫలితం కనిపించడం లేదు. దీనికితోడు అధికారుల తనిఖీలు అంతంతమాత్రమే. దీంతో మందుబాబులకు పూర్తిస్వేచ్ఛ లభించినట్లయింది. కాస్త చీకటిపడితే జనావాసాల్లోనే మద్యం తాగుతున్నారు. జనసంచారం తక్కువగా ఉండే ప్రదేశాల్లో అయితే ఇక చెప్పనక్కర్లేదు. మద్యం మత్తులో ఏం చేస్తున్నామో తెలియక మందుబాబులు ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారు. ప్రధానంగా రహదారులను సైతం అడ్డాగా మార్చుకొని మరీ తాగుతున్నారు. పరిమితి ఎక్కువై తూలుతున్నారు. కొన్ని సందర్భాల్లో నడవడానికీ వీలుకాక పడిపోతున్నారు. దీనివల్ల ఇతరులకు ఇబ్బందులు తప్పటం లేదు.కార్పొరేశన్,మునిసిపాలిటీ, పట్టణాలు,మండలం లలో రోడ్ల వెంబడి మద్యం షాపులు వున్నాయి.కొన్ని మద్యం షాపులలో మద్యం ప్రియులు తాగడానికి సిట్టింగ్ సౌకర్యం లేక పోవడం వల్ల మద్యం షాపుల ముందే మద్యం తాగి నానా రభస చేస్తూ,గొడవలు అయిన సందర్భములు గలవు.రోడ్డు మీద మద్యం ప్రియుల వాహనాలు నిలిపి దారి గుండా వెళ్లే వారికి ఇబ్బంది కలగ చేస్తూ వున్నారు.గ్రామాలలో వున్న యువత కూడా మద్యం కి అలవాటు పడి గుంపుగా మద్యం షాపుల కి వచ్చి అక్కడే సేవించి వెల్లడము లేదా రహదారుల పక్కన వున్న కల్వర్టులు,చెట్ల కింద కూర్చుని కబుర్లు చెప్తూ మద్యం సేవించి సీసాలు పగల కొట్టడం పరిపాటిగా మారింది.అలాగే చెరువు గట్టు న,కాలువల పక్కన మద్యం ప్రియుల ఆగడాలు పెరుగుతూనే వున్నాయి.ఆయా మండలాల పోలీసు అధికారులు పర్యవేక్షణ లేక పోవడం వల్ల మందు బాబులు చెల రేగి పోతూ వున్నారనే విమర్శలు వినవస్తూవున్నాయి. అనేక పాటశాలల్లో వాని ఆవరణలో రాత్రి వేళ మందు బాబులు మద్యం సేవించి సీసాలు పగల గొట్టిన సందర్భాలు అనేకం. అలాగే పేకాట కూడా గ్రామాలు,పట్టానల లో జోరుగా సాగుతోంది.పేకాట రాయుళ్ళ ని పోలీసులు పట్టుకుని కేసులు నమోదు చేసిన కూడ పరిస్థితి లో మార్పు లేదు.పనీ పాట లేకుండా జులాయి గా తిరిగే యువత మద్యానికి బానిసైన కొంతమంది నిత్యం మద్యం దుకాణాల వద్ద కనిపిస్తున్నారు. మద్యం దుకాణాల వద్ద పర్మిట్‌రూం అందుబాటులో ఉన్నా.. చాలావరకు వినియోగించుకోవడం లేదు. మందు కొనుగోలుచేసి మద్యం దుకాణాల పక్కన, రహదారుల పక్కన తమకు అనువుగా ఉన్న స్థలాలను ఎంచుకొని ఆరుబయటే భాగా తాగేస్తున్నారు. ముఖ్యం గా నగర ప్రాంతాల్లో రోడు పక్కన వున్న మద్యం షాపు ల ముందు ద్వి చక్ర వాహనాలు పార్కింగ్ చేయడం వల్ల అనేక ప్రమాదాలు జరుగుతూ వున్నాయి. పిచ్చాపాటిగా మాట్లాడుకోవడం, మద్యం మత్తులో వాగ్వాదం పెరిగి ఒకరికొకరు గొడవపడటం,మద్యం మత్తులో కేరింతలు కొడుతుంటారు. నానాహంగామా చేయడం సర్వసాధారణంగా మారింది. దీంతో ఆ మార్గంలో వెళ్లేవారు, స్థానికంగా నివాసముండేవారు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడింది.కొంతమంది దుకాణాల వద్ద, అంతర్గత రహదారుల పక్కన కాస్త స్థలం చూసుకొని మద్యం తాగుతున్నారు. అధికారుల తనిఖీలు అంతగా కనిపించకపోవడంతో ఈ తతంగం యథేచ్ఛగా సాగిపోతోంది. అడిగేవారు లేకపోవడంతో మందుబాబులు మరింతగా రెచ్చిపోతున్నారు. పలుచోట్ల వెంచర్లుగా మారిన ప్రాంతాలు చదునుగా ఉండటంతో సాయంత్రమైందంటే అక్కడకు చేరి తాగుతున్నారు. ఆ మత్తులో కొంతమంది సరిగా నడవలేక ఎక్కడపడితే అక్కడ పడిపోతున్నారు. అదే సమయంలో తమవాళ్లు ఎక్కడున్నారో, ఎప్పుడొస్తారో తెలియక కుటుంబసభ్యులు ఆవేదన చెందుతున్నారు.మద్యం మత్తు లో రోడ్డు ప్రమాదాలు జరుగుతూ వున్నాయి. పోలీస్ అధికారుల తనిఖీలు నిత్యం డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించి కేసులు నమోదు చేసి జైల్ కి పంపినా పరిస్థితి లో మార్పు లేదు. ,పెట్రొలింగ్ వాహనాలు మద్యం షాపుల ముందు హారన్ కొట్టకుండా వెళ్లడం,సంబధిత అధికారులకు నెల నెల వారి మామూల్లు ముట్టడం వల్ల వారు దరిదాపు లోకి రావడం లేదనే ఆరోపణలు వినవస్తూవున్నాయి.రాష్ట్ర వ్యాప్తంగా ఈ పరిస్తితి అన్ని జిల్లా,మండల కేంద్రంలలోని మద్యం షాపుల వద్ద వుంది.అధికారులు స్పందించి మద్యం షాపుల వద్ద వారి ఆగడాలను అరికట్టి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలి.

-కామిడి సతీష్ రెడ్డి, జడలపేట, జయశంకర్ భూపాలపల్లి
జిల్లా..9848445134. సామాజిక విశ్లేషకులు..

### ఫిబ్రవరి 10 కొత్త ఢిల్లీ నగరం

# అధికారికంగా ప్రారంభించబడిన దినం






అది భారత దేశపు రాజధాని. వివిధ పాలకుల ఎలుబడులలో మహోన్నత వైభవానికి ఉత్తుంగ శిఖరంలా నిలిచిన ఢిల్లీ నగరమది. భారతీయ ప్రాచీన సభ్యతా సంస్కృతులకు, సాంప్రదాయాలకు, వారసత్వాలకు, ఆచార వ్యవహారాలకు విభిన్న జాతులకు, మతాలకు, కులాలకు వేలాది సంవత్సరాల సాక్షీభూతంగా నిలిచి ఉంది. సహస్రాబ్దుల కాలగమనంలో ఎన్నో ఉత్థాన పతనాలను అనుభవించింది. 42.7 చదరపు కి.మీ. విస్తీర్ణం కలిగిన ప్రస్తుత క్రొత్త ఢిల్లీ, మెట్రోపాలిత ప్రాంతంలో, భారత ప్రభుత్వ కేంద్రపాలిత ప్రాంత పరిధిలో ఉంది. యునైటెడ్ కింగ్ డంకు చెందిన వాస్తు నిపుణులు తయారు చేసిన నిర్మాణ నమూనా అధారంగా రూపొందించిన కొత్త ఢిల్లీ 1931 ఫిబ్రవరి 10న ప్రారంభించారు. కొత్త ఢిల్లీ పూర్వాపరాలు ఒక్కసారి మననం చేసుకుంటే...ఢిల్లీ కేంద్రంగా ఎన్నో వేల సంవత్సరాల చరిత్రలో ఎన్నో సామ్రాజ్యాలు వెలిశాయి, పతన మైనాయి. మహా భారతంలో పాండవుల రాజధాని ఇంద్రప్రస్థం అని ఈ నగరాన్ని ప్రస్తావించారు. 19వ శతాబ్దారంభం వరకు "ఇందర్‌పాత్" అనే గ్రామం ఇక్కడ ఉండేది. బ్రిటిష్‌వారి క్రొత్త రాజధాని నిర్మాణంలో ఆ గ్రామం కనుమరుగు అయింది. క్రీ.పూ. 1000 సంవత్సరాల నాటి రంగువేసిన కూజాలు త్రవ్వకాలలో వెలుగు చూశాయి. పురావస్తు పరిశోధనా సంస్థ (ఆర్కియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా) వారి అంచనాల ప్రకారం వేల సంవత్సరాలలో నిర్మించిన చారిత్రిక కట్టడాలు 60,000 పైగా ఢిల్లీలో ఉన్నాయి. ఇటీవలి చరిత్ర లోనే "ఏడు సామ్రాజ్యాల రాజధాని"గా ఢిల్లీని వర్ణిస్తారు. గంగా - యమునా మైదానానికి... ఆరావళీ - వింధ్య పర్వత శ్రేణులకు మధ్య ప్రాంతంలో క్రొత్త ఢిల్లీ, యమునా నదికి పశ్చిమ భాగాన ఉన్నందున పురాతన కాలం నుండి ఢిల్లీ ప్రధాన వర్తక మార్గాలకు కూడలిగా ఉంది. ఆ సౌకర్యాల కారణంగానే అక్కడ విద్య, సంస్కృతి, రాజ్యాధికారాలు, వర్ధిల్లాయి.మౌర్యసామ్రాజ్యం కాలం నాటి (క్రీ.పూ. 300) ఆధారాలు స్పష్టంగా తెలుస్తున్నాయి. అప్పటి నుండి ఢిల్లీ అవిచ్ఛిన్నంగా జనావాసంగా వర్ధిల్లింది. శ్రీనివాసపురి ప్రాంతంలో అశోకుని కాలంనాటి శాసనం 1966లో కనుగొన్నారు. ఫిరోజ్‌షా తుగ్లక్ రెండు అశోకుని కాలం నాటి శాసన స్తంభాలను ఢిల్లీకి తెచ్చాడు. కుతుబ్ మినార్ వద్ద ప్రసిద్ధి చెందిన ఉక్కు స్తంభం గుప్త వంశజుడు కుమార గుప్తుడు క్రీ.శ. 320-540 మధ్యకాలంలో తయారు చేయించ బడింది. దానిని 10వ శతాబ్దంలో ఢిల్లీకి తెచ్చారు.1857 నుండి, ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామం తరువాత, ఢిల్లీ బ్రిటిష్‌వారి అధీనంలోకి వచ్చింది. అప్పుడు బ్రిటిషు వారు కలకత్తా నుండి రాజ్యం చేస్తున్నందు వలన ఢిల్లీ రాజధాని నగరం హోదాను కోల్పోయింది. మళ్ళీ 1911 లో కలకత్తా నుండి రాజధాని ఢిల్లీకి మార్చారు. ఎడ్విన్ లుట్యెన్స్ అనే భవన నిర్మాణ శిల్పి పాత నగరంలో కొంత భాగాన్ని పూర్తిగా కూలద్రోయించి క్రొత్త ఢిల్లీలోని ప్రభుత్వ భవనాల నిర్మాణాన్ని చేయించాడు.ఆంగ్లేయుల పాలనా కాలమందు డిసెంబరు 1911 వరకూ భారత రాజధాని కలకత్తా నగరం వుండేది. ఆ తరువాత రాజధాని ఢిల్లీకి మార్చ బడింది. కానీ ప్రాచీన కాలం నుండి ఢిల్లీ రాజకీయ కేంద్రముగా వుంటూ వస్తున్నది. ప్రత్యేకంగా మొఘల్ సామ్రాజ్య కాలం నుండి ముఖ్యంగా 1799 నుండి 1849 వరకూ ఢిల్లీ కేంద్రంగా వుంటూ వచ్చింది. 1900 ప్రారంభంలో బ్రిటిష్ పరిపాలనా కాలంలో భారత రాజధానిని, కలకత్తా నుండి ఢిల్లీకి మార్చాలనే ప్రతిపాదన వచ్చింది. కలకత్తా భారత్ కు ఈశాన్య దిశలోనూ, భారత్‌కు చెందిన అనేక ప్రాంతాలకు చాలా దూరంగా వుండేది. ఈ కారణాన బ్రిటిష్ రాజ్ పరిపాలనా సౌలభ్యం కొరకు రాజధానిని ఢిల్లీకి మార్చడమే ఉత్తమమని భావించింది. చక్రవర్తి 5వ జార్జి, భారత రాజధాని, కలకత్తా నుండి ఢిల్లీకి మార్చాలని ప్రకటించాడు.షాజహాన్ చే నిర్మింపబడిన పాత ఢిల్లీకి దక్షిణాన క్రొత్త ఢిల్లీ ఉంది. క్రొత్త ఢిల్లీ ఏడు ప్రాచీన నగరాల ప్రాంతంలో ఉంది. ఈ ప్రాంతంలోనే "యంత్ర మందిరం" లేదా జంతర్ మంతర్, లోధీ గార్డెన్స్ మొదలగునవి ఉన్నాయి.కొత్త ఢిల్లీని బ్రిటిష్ వాస్తు శిల్పులు సర్ ఎడ్విన్ లుటియెన్స్, సర్ హెర్బర్ట్ బేకర్ రూపొందించారు. కొత్త రాజధానిని 10 ఫిబ్రవరి 1931 న వైస్రాయ్ మరియు భారత గవర్నర్ జనరల్ లార్డ్ ఇర్విన్ ప్రారంభించారు.కలకత్తా (ఇప్పుడు కోల్‌కతా) బ్రిటిష్ రాజ్ కాలంలో, డిసెంబర్ 1911 వరకు భారత దేశానికి రాజధానిగా ఉంది. పంతొమ్మిదవ శతాబ్దం చివరి నుండి కలకత్తా జాతీయవాద ఉద్యమాలకు కేంద్రంగా మారింది. ఇది బ్రిటిష్ ఇండియా వైస్రాయ్ లార్డ్ కర్జన్ చేత బెంగాల్ విభజనకు దారి తీసింది. ఇది కలకత్తాలో బ్రిటిష్ అధికారుల రాజకీయ హత్యలతో సహా భారీ రాజకీయ, మత పరమైన తిరుగు బాటును సృష్టించింది. ప్రజలలో వలస రాజ్యాల వ్యతిరేక భావాలు బ్రిటీష్ వస్తువులను పూర్తిగా బహిష్కరించ డానికి దారి తీశాయి. పరిస్థితులను గమనించి, వెంటనే రాజధానిని న్యూ ఢిల్లీకి మార్చింది. డిసెంబర్ 12, 1911 న, అప్పటి భారత చక్రవర్తి జార్జ్ %ు%, అయన భార్య క్వీన్ మేరీతో కలిసి బ్రిటిష్ రాజ్ రాజధాని కలకత్తా నుండి ఢిల్లీకి మార్చాలని ప్రకటించారు.ఢిల్లీ కొత్త నగరాన్ని నిర్మించడానికి భూమిని, భూసేకరణ చట్టం 1894 కింద స్వాధీనం చేసుకున్నారు.

1912 లో మొదటిసారి ఢిల్లీ సందర్శించిన బ్రిటిష్ వాస్తు శిల్పులు ఎడ్విన్ లుటియెన్స్, హెర్బర్ట్ బేకర్ ప్రణాళిక సిద్ధం చేశారు. కాంట్రాక్టు శోభా సింగ్‌కు ఇవ్వబడింది. మొదటి ప్రపంచ యుద్ధం తరువాత ప్రారంభమై 1931 నాటికి పూర్తయింది. 10 ఫిబ్రవరి 1931 నుండి వైస్రాయ్ లార్డ్ ఇర్విన్ వేడుకలలో ప్రారంభించారు.భారత స్వాతంత్ర్యం తరువాత, 1947 లో, కొద్దిపాటి స్వయం ప్రతిపత్తి నిచ్చి, భారత ప్రభుత్వంచే నియమించ బడ్డ ప్రధాన కమీషనర్ కు పరిపాలనాధికారాలు ఇవ్వ బడ్డాయి. 1956 లో ఢిల్లీ కేంద్రపాలిత ప్రాంతంగా ప్రకటింప బడినది. అలాగే ప్రధాన కమీషనర్ స్థానే లెఫ్టినెంట్ గవర్నర్ ను నియమించారు. భారత రాజ్యాంగ (69వ సవరణ - 1991) ప్రకారం, పూర్వపు జాతీయ రాజధాని ప్రాంతాన్ని కేంద్రపాలిత ప్రాంతంగా మార్చారు. ద్వంద ప్రభుత్వ ( డయార్కీ) వ్యవస్థను పరిచయం చేశారు. ఈ వ్యవస్థలో ఎన్నికైన ప్రభుత్వానికి విశాలాధికారాలు ఇవ్వబడ్డాయి. లా-,-ఆర్డర్ అధికారాలు మాత్రం కేంద్ర ప్రభుత్వ చేతులలో వుంటాయి.


-రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494





# "నులిపురుగుల నిర్మూలనే మన లక్ష్యం కావాలి"

### -ఫిబ్రవరి 10 జాతీయ నులిపురుగుల నిర్మూలనా దినోత్సవం సందర్భంగా...




దేశంలోని ప్రతి బిడ్డను నులిపురుగుల నుండి విముక్తి చేయడానికి జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 10 నాడు భారతదేశంలోని 1-19 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు నులిపురుగుల నివారణ కోసం జరుపుకుంటారు. భారత ప్రభుత్వ ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ చేపట్టిన చొరవ జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం. ఈ కార్యక్రమాన్ని 2015లో కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ప్రారంభించింది.జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో రెండు రౌండ్లలో నిర్వహిస్తారు. మొదటి రౌండ్ ఫిబ్రవరి 10న, రెండవ రౌండ్ ప్రతి సంవత్సరం ఆగస్టు 10న నిర్వహిస్తారు. ప్రపంచంలోనే అతిపెద్ద డీవార్మింగ్ ప్రోగ్రామ్గా గుర్తించబడే ఈ ఉద్యమం ప్రతి సంవత్సరం 24 కోట్ల పిల్లలను లక్ష్యంగా చేసుకుంటుంది. తక్కువ వ్యవధిలో ఎక్కువ మంది పిల్లలను చేరుకునే అతిపెద్ద ప్రజారోగ్య కార్యక్రమాలలో ఇది ఒకటి. 2025 సంవత్సర థీమ్ "సురక్షిత సుస్థిర భవిష్యత్తు"

**నులి పురుగులు అంటే ?**

మట్టి ద్వారా సంక్రమించే హెల్మిన్స్ భారతదేశానికి ఒక ముఖ్యమైన ప్రజారోగ్య సమస్య. మల పదార్థంతో కలుషితమైన నేల ద్వారా వ్యాపించే హెల్మిన్త్‌లను (పురుగులు) మట్టి వ్యాప్తి చెందుతున్న హెల్మిన్త్‌లు (పేగు పరాన్నజీవి పురుగులు) అంటారు.

**కార్యక్రమం లక్ష్యాలు:**

1 నుండి19 సంవత్సరాల మధ్య వయస్సు గల ప్రీస్కూల్, పాఠశాల వయస్సు గల పిల్లలందరికీ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల వేదిక ద్వారా వారి మొత్తం ఆరోగ్యం, పోషక స్థితి, విద్యకు ప్రాప్యత, జీవన నాణ్యతను మెరుగుపరచడం ద్వారా నులి పురుగులను తొలగించడం జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవ లక్ష్యం. ఇంకా పరిసర పరిశుభ్రత, వ్యక్తిగత ఆరోగ్యం గురించి తల్లిదండ్రులు, సమాజాన్ని అవగాహన పరచడం ఈ రోజు ప్రధాన లక్ష్యం.

**శరీరంలోనికి ఎలా వెళ్తాయి ?**

రౌండ్ వార్మ్, టేప్ వార్మ్, హుక్ వార్మ్, విప్ వార్మ్ లాంటివి సాధారణ రకాలు. ఇవి కలుషిత మట్టి, నీరు, ఆహారం లేదా అపరిశుభ్రమైన చేతులు ద్వారా శరీరంలోనికి ప్రవేశిస్తాయి. పండ్లు సరిగ్గా కడగకుండా తినడం వల్ల రౌండ్ వార్మ్, టేప్ వార్మ్ గుడ్లు శరీరంలోకి చేరతాయి. క్రిమి సంక్రమిత నీటిని తాగడం లేదా ఆ నీటితో వంట చేయడం ద్వారానూ, ఆహారంలోని క్రిమి కంటేకాలు ఈగలు లేదా ఇతర కీటకాలు ఆహారంపై కూర్చొని దానిని కలుషితం చేయడం వలన మన శరీరంలోనికి వెళ్తాయి. మాంసం సరిగ్గా ఉడికించకుండా తినడం వల్ల టేప్ వార్మ్ శరీరంలో అభివృద్ధి చెందుతాయి. సంక్రమిత వ్యక్తుల నుండి
సంక్రమిత వ్యక్తి యొక్క మలం ద్వారా క్రిమి గుడ్లు వెలుపలికి వస్తాయి. ఈ గుడ్లు మట్టి, నీరు, లేదా ఆహారాన్ని కలుషితం చేసి, ఇతరులకు వ్యాపిస్తాయి.

**ప్రత్యేక కార్యక్రమాలు:**

ఈ సంవత్సరం ఫిబ్రవరి 10న జిల్లా స్థాయిలో శిక్షణా శిబిరాలు, పోస్టర్ విడుదలలు, మ్యాపింగ్ డ్రైవ్లు నిర్వహిస్తున్నారు.

**ఆరోగ్య ప్రభావాలు:**

పిల్లలలోని నులిపురుగులు పోషకాలను తీసుకోవడంలో ఆటంకం కలిగిస్తాయి. రక్తహీనత, శారీరక మానసిక అభివృద్ధి మందగింపుకు కారణమవుతాయి. ఇది పాఠశాల హాజరు, విద్యా ఫలితాలను ప్రభావితం చేస్తుంది.

**సామాజిక ఆర్థిక ప్రయోజనాలు:**

ఆరోగ్యంగా ఉన్న పిల్లలు విద్యలో మెరుగైన ప్రదర్శన చూపుతారు. ఇది దీర్ఘకాలికంగా దేశ ఆర్థిక వృద్ధికి దోహదపడుతుంది .

**ఔషధ పంపిణీ:**

ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆమోదించిన ఆల్బెండజోల్ మాత్రలను పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, సముదాయాల్లో ఉచితంగా పంపిణీ చేస్తారు. ఫిబ్రవరి 10 తర్వాత ఆగస్టులో రెండవ రౌండ్ నిర్వహిస్తారు. గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లోని పిల్లలను ప్రత్యేకంగా లక్ష్యంగా చేస్తారు .

**నివారణ:**

చేతులు తరచుగా కడుక్కోవాలి. బయటకు వెళ్ళేటప్పుడు చెప్పులు ధరించాలి. పరిశుభ్రమైన నీటిని మాత్రమే త్రాగాలి. కూరగాయలు, పండ్లను బాగా కడిగి తినాలి. నివారణ చర్యగా వెల్లుల్లి, లవంగాలు వంటి సహజ ఔషధాలను ఉపయోగించవచ్చు.

**తల్లిదండ్రులకు సూచనలు:**



పిల్లలు మాత్రలను సకాలంలో తీసుకోవడానికి పాఠశాలలు, అంగన్వాడీలతో సంప్రదించాలి. మాత్రలు తీసుకున్న తర్వాత కడుపు నొప్పి లేదా వాంతులు వంటి సైడ్ ఎఫెక్ట్స్ కనిపిస్తే వైద్యులను సంప్రదించాలి. ఈ కార్యక్రమం ద్వారా, పిల్లల ఆరోగ్యం, భవిష్యత్తు ప్రగతికి భారత ప్రభుత్వం సమాజం ఒకే వరుసలో నిలుస్తున్నాయి.

-జనక మోహన రావు దుంగ
ఫోన్: 8247045230

# వాళ్లు ప్రేమగా కేన్ మామ అని పిలుస్తుంటే భలే బాగుండేది!

**స్పోర్ట్స్**

### కేన్ విలియంసన్ కీలక వ్యాఖ్యలు



తెలుగువాళ్లకు అంత ఈజీగా ఎవ్వరూ నచ్చరు, ఒక్కసారి నచ్చితే మాత్రం అస్సలు వదలరు. తెలుగువాళ్ల అభిమానం చురగొన్న క్రికెటర్లలో డేవిడ్ వార్నర్, కేన్ విలియంసన్ ముందు వరుసలో ఉంటారు. సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుకి కెప్టెన్సీ చేసిన ఈ ఇద్దరూ, తెలుగువాళ్లకు ఎంతో చేరువయ్యారు. అయితే టీమ్ మేనేజ్‌మెంట్‌తో గొడవల కారణంగా డేవిడ్ వార్నర్, సన్‌రైజర్స్ హైదరాబాద్ టీమ్‌కి దూరం కాగా, ఫామ్ కోల్పోయిన కేన్ విలియంసన్‌ని ఆరెంజ్ ఆర్మీ రిటైన్ చేసుకోలేదు.. 2025 మెగా వేలంలో డేవిడ్ వార్నర్‌తో పాటు కేన్ విలియంసన్ కూడా అమ్ముడుపోని ప్లేయర్ల లిస్టులో చేరాడు. అలాగే సన్‌రైజర్స్ హైదరాబాద్ టీమ్‌కి ఆడిన జానీ బెయిర్‌స్టో కూడా ఐపీఎల్ 2025 సీజన్ మెగా వేలంలో అమ్ముడుపోలేదు. ప్రస్తుతం కేన్ విలియంసన్, సౌతాఫ్రికా20 లీగ్‌లో దర్బన్ సూపర్ జెయింట్స్ టీమ్ తరుపున ఆడుతున్నాడు. ఈ టీమ్‌లో సభ్యుడిగా ఉన్న హెన్రిచ్ క్లాసిన్, కేన్ విలియంసన్‌ని ఇంటర్వ్యూ చేశాడు. 'నీకు బాగా నచ్చిన, ఇష్టమైన నిక్ నేమ్ ఏంటి?' అని కేన్ విలియంసన్‌ని ప్రశ్నించాడు హెన్రీచ్ క్లాసిన్.. దానికి కేన్ విలియంసన్... 'నేను ఇండియాలో ఐపీఎల్ ఆడేటప్పుడు అందరూ నన్ను కేన్ మామ, కేన్ మామ అని పిలిచేవాళ్లు. అప్పట్లో నాకు దాని అర్థం ఏంటో తెలుసుకోవడానికి కొంత సమయం పట్టింది. కానీ ఓ ప్లేయర్‌ని సొంత మనిషిలా అనుకుంటున్నారని తెలిశాక ఆ నిక్ నేమ్ నాకు చాలా నచ్చింది..' అంటూ చెప్పుకొచ్చాడు... హెన్రిచ్ క్లాసిన్, ప్రస్తుతం సన్‌రైజర్స్ హైదరాబాద్ తరుపున ఆడుతున్నాడు. ఐపీఎల్ 2025 మెగా వేలానికి ముందు రూ.23 కోట్లకు రిటైన్ చేసుకుంది సన్‌రైజర్స్ హైదరాబాద్. ఐపీఎల్ 2025 రిటెన్షన్స్‌లో అత్యధిక ధర దక్కించుకున్న ప్లేయర్‌గా నిలిచాడు హెన్రిచ్ క్లాసిన్.. సౌతాఫ్రికా20 2025 సీజన్‌లో ఎంఐ కేప్ టౌన్ జట్టు ఫైనల్ చేరింది. పరల్ రాయల్స్, సన్‌రైజర్స్ ఈస్టరన్ కేప్ జట్ల మధ్య జరిగే రెండో క్వాలిఫైయర్‌లో గెలిచిన జట్టు, ఎంఐ కేప్ టౌన్‌తో ఫిబ్రవరి 8న ఫైనల్ మ్యాచ్ ఆడుతుంది. గత రెండు సీజన్లలో ఎస్ఏ20 టైటిల్‌ని సన్‌రైజర్స్ ఈస్టరన్ కేప్ గెలిచిన విషయం తెలిసిందే.


## జాతీయ క్రీడల్లో తెలుగు అథ్లెట్ల జోరు..

### ఆంధ్రప్రదేశ్ బీచ్ వాలీబాల్ టీమ్ గోల్డ్ మెడల్ సొంతం

ఉత్తరాఖండ్ వేదికగా ప్రతిష్టాత్మక 38వ జాతీయ క్రీడలు జరుగుతోన్న సంగతి తెలిసిందే. ఈ క్రీడల్లో తెలుగు రాష్ట్రాలకు చెందిన అథ్లెట్లు మంచి ప్రదర్శన చేస్తున్నారు. తమ అద్భుత ప్రదర్శనలతో పతకాలను ఖాతాలో వేసుకుంటున్నారు. ఈ క్రమంలోనే తాజాగా ఈ క్రీడల్లో ఆంధ్ర, తెలంగాణ, ఖాతాల్లో మరిన్ని పతకాలు వచ్చి చేరాయి. ఆంధ్రప్రదేశ్ బీచ్ వాలీబాల్ టీమ్ గోల్డ్ మెడల్ ను సొంతం చేసుకుంది.ఈ తుది పోరులో ఆంధ్రప్రదేశ్ జట్టుకు ప్రాతినిథ్యం వహించిన కె.మణికంఠరాజు, ఎల్.దివ్యసాయి ద్వయం.. 25-23, 21-19 తేడాతో తమిళనాడు జోడీపై విజయాన్ని అందుకుంది. తద్వారా పసిడి పతకాన్ని ముద్దాడింది. ఇక బాక్సింగ్ 91 ప్లస్ కిలోల విభాగంలో తెలంగాణకు చెందిన బాక్సర్ అబ్దుల్ జావేద్ కాంస్యం పతకాన్ని గెలుచుకున్నాడు. ఈ జాతీయ క్రీడల్లో ఆర్చరీ విభాగంలో సీనియర్ దీపిక కుమారి, 18 ఏళ్ల జుయెల్ సర్కార్ విజయం సాధించారు. మహిళల రికర్వ్ సింగిల్స్ ఫైనల్ లో దీపిక 6-4 తేడాతో అంకిత (బిహార్)పై పోరాడి గెలిచింది. అయితే పురుషుల రికర్వ్ సింగిల్స్‌లో స్టార్ ఆర్చర్ తరుణ్ దీప్ రాయ్‌కు మాత్రం నిరాశే ఎదురైంది. సెమీ ఫైనల్లో తరుణ్ 2-6 తేడాతో 18 ఏళ్ల జుయెల్‌పై పరాజయం పొందాడు. అయినప్పటికీ అతడు బ్రాంజ్ మెడల్ ను సంపాదించుకున్నాడు. కంచు పోరులో ఇంద్ర చంద్‌ను తరుణ్ దీప్ 6-4 తేడాతో ఓడించి కాంస్య పతకాన్ని అందుకున్నాడు. ఇక రికర్వ్ టీమ్ విభాగంలో ఝూర?ండ్ జట్టు విజేతగా నిలిచింది. దీపిక, అంకిత భాకత్, కోమలిక, తమన్నాతో కూడిన మహిళల జట్టు 0-6 తేడాతో మహారాష్ట్ర జట్టును ఓడించింది.

## రోహిత్ సేనకు గుడ్ న్యూస్ : కమ్మిన్స్ అవుట్?

ప్రతిష్ఠాత్మకమైన ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025కు గడువు సమీపిస్తోంది. ఈ నెల 19వ తేదీన ఛాంపియన్స్ ట్రోఫీ ఆరంభం కానుంది. మార్చి 9వ తేదీ వరకు కొనసాగుతుంది. తొలి మ్యాచ్‌లో ఆతిథ్య దేశం పాకిస్తాన్‌ను తలపడనుంది న్యూజిలాండ్. మార్చి 9వ తేదీన ఫైనల్ మ్యాచ్ ఉంటుంది. భారత్ సహా ఎనిమిది దేశాలు- పాకిస్తాన్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, బంగ్లాదేశ్, దక్షిణాఫ్రికా, ఆఫ్ఘనిస్తాన్, ఇంగ్లాండ్ జట్లు ఇందులో తలపడనున్నాయి. భారత్ ఆడబోయే మ్యాచ్‌లన్నీ కూడా తటస్థ వేదిక దుబాయ్‌లో జరుగనున్నాయి. మిగిలినవి- కరాచీ, లాహోర్, రావల్పిండిల్లో షెడ్యూల్ అయ్యాయి. %ూశ్రీంశీ =ఝు౦% బీజేపీ కొత్త అధ్యక్షుడు ఖరారు - ఊహించని నిర్ణయం..!! గ్రూప్-ఏలో భారత్, బంగ్లాదేశ్, న్యూజిలాండ్, పాకిస్తాన్.. గ్రూప్ బీలో ఆఫ్ఘనిస్తాన్, ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా తలపడనున్నాయి. ఇప్పటికే అన్ని దేశాల బోర్డులు కూడా తమ జట్లను ప్రకటించాయి. ఛాంపియన్స్ ట్రోఫీ ఆడబోయే భారత జట్టును బీసీసీఐ ఇదివరకే వెల్లడించిన విషయం తెలిసిందే. మొత్తం 15 మంది ప్లేయర్లతో కూడిన జట్టు ఇది. రోహిత్ శర్మ కేప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ వైస్ కేప్టెన్‌గా అపాయింట్ అయ్యారు. రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన ప్లేయర్లు నితీష్ కుమార్ రెడ్డి, మహ్మద్ సిరాజ్‌కు చోటు దక్కకపోవడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ ప్రతిష్ఠాత్మక టోర్నమెంట్‌కు ఆస్ట్రేలియా కేప్టెన్ పాట్ కమ్మిన్స్ దూరం అయ్యే అవకాశం ఉంది. గాయం కారణంగా అతను ట్రోఫీ ఆడకపోవచ్చు. అదే జరిగితే- డాషింగ్ ఓపెనర్ ట్రావిస్ హెడ్ లేదా టాప్ ఆర్డర్ బ్యాటర్ స్టీవ్ స్మిత్‌లల్లో ఒకరికి కేప్టెన్సీ క్యాప్ దక్కవచ్చునే అంచనాలు ఉన్నాయి. %=వశీఎవఅఎవస ఖీశీతీ్శీబ% "రూటు మార్చిన చంద్రబాబు - కీలక నిర్ణయం...!!" కాలి మడమ గాయంతో బాధపడుతున్నాడు కమ్మిన్స్. ఆస్ట్రేలియా గడ్డపై భారత్‌తో జరిగిన బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ నుంచీ అతను ఇబ్బంది పడుతోన్నాడు. ఆ ట్రోఫీ తరువాత మరే సిరీస్‌కు అందుబాటులో లేడు. రెండో బిడ్డ జన్మించిన కారణంగా శ్రీలంకతో సిరీస్ నుంచీ తప్పుకొన్నాడు కమ్మిన్స్. తొలి రెండు వన్డేలకూ స్కిప్ అయ్యాడు. అదే సమయంలో మడమ నొప్పి తిరగబెట్టిన నేపథ్యంలో సిరీస్ మొత్తానికీ దూరం కావడం ఖాయంగా కనిపిస్తోంది. ఈ నెల 19వ తేదీ నుంచి ఆరంభం అయ్యే ఛాంపియన్స్ ట్రోఫీలోనూ ఆడకపోవచ్చని ఆస్ట్రేలియా హెడ్ కోచ్ ఆంద్రూ మెక్‌డొనాల్డ్ తెలిపారు. ప్రస్తుతం అతను మెడికల్ టీమ్ పర్యవేక్షణలో ఉన్నాడని, ఇంకో రెండు రోజుల్లో స్పష్టత రావొచ్చని చెప్పారు. ఛాంపియన్స్ ట్రోఫీ ఆడబోయే ఆస్ట్రేలియా జట్టులో- పాట్ కమ్మిన్స్ (కెప్టెన్), అలెక్స్ కారీ, నాథన్ ఎల్లిస్, ఆరోన్ హార్డీ, జోష్ హేజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిస్, మార్నస్ లబుషేన్, గ్లెన్ మాక్స్‌వెల్, మాట్ షార్ట్, స్టీవ్ స్మిత్, మిచెల్ స్టార్క్, మార్కస్ స్టోయినిస్, ఆడమ్ జంపా ఎంపికయ్యారు.





## కేఎల్ రాహుల్‌పై సునీల్ గవాస్కర్ విమర్శలు

### జట్టు కోసం ఆడాలని హితవు



కేఎల్ రాహుల్ మరోసారి వార్తల్లో నిలిచాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన తొలి వన్డేలో అతను కేవలం 2 పరుగులు మాత్రమే చేశాడు. అప్పటి నుంచి ఈ ఆటగాడిపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. భారత మాజీ కెప్టెన్ సునీల్ గవాస్కర్ కూడా రాహుల్ పై ఇలాంటి ప్రశ్ననే లేవనెత్తారు. క్రికెట్ అనేది జట్టు ఆట అని, ఇక్కడ మీరు మీ కోసం ఆడాల్సిన అవసరం లేదంటూ గవాస్కర్ కేఎల్ రాహుల్‌కు సలహా ఇచ్చాడు. గవాస్కర్ ప్రకటనను బట్టి చూస్తే, కేఎల్ రాహుల్ జట్టు కోసం కాకుండా తన కోసమే బ్యాటింగ్ చేస్తున్నట్లు అనిపిస్తుంది. రాహుల్ వచ్చిన వెంటనే డిఫెన్సివ్ క్రికెట్ ఆడటం ప్రారంభించాడని గవాస్కర్ కామెంట్రీ సందర్భంగా చెప్పుకొచ్చాడు. 'నువ్వు మరీ రక్షణాత్మకంగా ఉండాల్సిన అవసరం లేదు.' ఇది జట్టు ఆట. నువ్వు అనవసరంగా షాట్ ఆడి అవుట్ అయ్యావు' అంటూ చెప్పుకొచ్చాడు. క్రీజులోకి వచ్చిన తర్వాత రాహుల్ చాలా సమయం తీసుకుంటున్నట్లు కనిపించింది. కానీ, 9వ బంతికి ఆదిల్ రషీద్ బౌలింగ్‌లో అతను ఔటయ్యాడు. రాహుల్ గిల్ తన సెంచరీ పూర్తి చేయాలని కోరుకున్నట్లు అనిపించింది. కానీ, ముందే రాహుల్ ఔటయ్యాడు. తరువాత గిల్ కూడా సెంచరీ సాధించలేకపోయాడు. 87 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద అతని వికెట్ కోల్పోయింది. నాగ్‌పూర్ వన్డేలో కేఎల్ రాహుల్‌కు ప్లేయింగ్ ఎలెవన్‌లో స్థానం ఇవ్వడంపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. టీం ఇండియా చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ, జట్టులో ప్రధాన వికెట్ కీపర్-బ్యాట్స్‌మన్ రిషబ్ పంత్. కానీ, కెప్టెన్ రోహిత్, కోచ్ గంభీర్ రాహుల్‌ను వికెట్ కీపర్‌గా ఆడించారంటూ విమర్శలు గుప్పించారు. రాహుల్‌ను ఆరో స్థానంలో బ్యాటింగ్‌కు పంపారు. అతను విఫలమయ్యాడు. రాహుల్ వైఫల్యం టీం ఇండియాపై పెద్దగా ప్రభావం చూపలేదు. భారత జట్టు ఇంగ్లాండ్‌ను 4 వికెట్ల తేడాతో ఓడించింది. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్ 1-0తో ఆధిక్యంలో ఉంది. తదుపరి మ్యాచ్ ఆదివారం జరుగుతుంది.



## శ్రేయస్ అయ్యర్‌ను ఎలా బెంచ్‌కు పరిమితం చేస్తారు?

### సెకండ్ డౌన్‌లో ఎవరొస్తారు? ఆకాశ్ చోప్రా కీలక వ్యాఖ్యలు

ఇంగ్లాండ్ తో తొలి వన్డే మ్యాచ్ లో టీమిండియా ఘన విజయం సాధించడంలో శుభ్‌మన్ గిల్, శ్రేయస్ అయ్యర్, అక్షర్ పటేల్ కీలకంగా వ్యహరించారు. అయితే వీరిలో శ్రేయస్ అయ్యర్.. విరాట్ కోహ్లీ కి మోకాలి వాపు కారణంగా తుది జట్టులోకి వచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పుడు రెండో వన్డే కోసం విరాట్ రెడీ అవ్వడంతో మళ్లీ అయ్యర్ ను పక్కన పెట్టనున్నారని తెలిసింది. ఈ నేపథ్యంలో స్పందించిన పలువురు మాజీ క్రికెటర్లు.. ఇది సరైన తీరు కాదని విమర్శిస్తున్నారు. "శ్రేయస్ అయ్యర్ తన స్థానంపై గురించి చేసిన వ్యాఖ్యలను తీసుకోవాడనికి ప్రయత్నిస్తున్నాను. కోహ్లీ ఫిట్‌గా లేదని శ్రేయస్ అయ్యర్ కు ఛాన్స్ వచ్చింది. అయితే, వన్డే వరల్డ్ కప్‌లో నాలుగో స్థానంలో దిగి 500కు పైగా పరుగులు చేసిన తొలి టీమిండియా బ్యాటర్ అతడు. అలాంటోడిని ఎలా బెంచ్‌కు పరిమితం చేస్తారు? ఒకవేళ అతడు ఆడకపోతే సెకండ్ డౌన్‌లో ఎవరొస్తారు? విరాట్ కోహ్లీ ఏమైనా ఆడతాడా? లేదంటే గిల్‌ను నాలుగో స్థానంలోకి పంపిస్తారా?" అంటూ ఆకాశ్ చోప్రా ప్రశ్నించాడు. "జహీర్ ఖాన్ మాట్లాడుతూ.. "ప్రతి ఒక్కరూ శ్రేయస్ ఇన్నింగ్స్ గురించి చర్చిస్తున్నారు. కానీ నిజానికి అతడు ఎదురుదాడి చేసిన తీరు అద్భుతం. అయ్యర్ క్రీజులోకి వచ్చే సమయానికి.. భారత జట్టు రెండు వికెట్లను కోల్పోయింది. అలాంటి సమయంలో ఎవరైనా క్రీజులోకి వస్తే కాస్త నెమ్మదిగా ఆడుతుంటారు. కానీ, శ్రేయస్ అలా చేయలేదు. అతడి ఆత్మవిశ్వాసం అద్భుతం. ప్రత్యర్థిపై దూకుడుగా ఆడాడు. అస్సలు వెనకడుగు వేసేదే లేదంటూ దూసుకుళ్లాడు. జట్టు విజయం సాధించడానికి కారణం గిల్, అయ్యర్ భాగస్వామ్యం. కాబట్టి సూపర్ ఫామ్‌లో ఉన్న బ్యాటర్‌ను పక్కనపెట్టడం కరెక్ట్ కాదు" అని జహీర్ పేర్కొన్నాడు.

## రచిన్ రవీంద్ర తలకు తీవ్ర గాయం

### - పాకిస్తాన్‌లో ఛాంపియన్స్ ట్రోఫీ ఆడటంపై భయం భయం

న్యూజిలాండ్ ఆల్‌రౌండర్ రచిన్ రవీంద్ర తీవ్రంగా గాయపడ్డాడు. బంతి తగలడం వల్ల అతని ముఖానికి తీవ్ర గాయమైంది. రక్తమోడుతున్న స్థితిలో అతను గ్రౌండ్ నుంచి బయటికి వెళ్లాల్సొచ్చింది. ఇంకొద్ది రోజుల్లో ఛాంపియన్స్ ట్రోఫీ ఆరంభం కాబోతోన్న ప్రస్తుత పరిస్థితుల్లో అతను ఈ స్థాయిలో గాయపడటం బ్లాక్ క్యాప్స్‌ను ఆందోళనలోకి నెట్టినట్టయింది. ఛాంపియన్స్ ట్రోఫీ ఆరంభానికి ముందు మూడు దేశాల సిరీస్‌కు ఆతిథ్యాన్ని ఇచ్చింది పాకిస్తాన్. న్యూజిలాండ్- పాకిస్తాన్- దక్షిణాఫ్రికా ఇందులో తలపడుతున్నాయి. ఈ సిరీస్‌లో భాగంగా శనివారం రాత్రి లాహోర్ గడాఫి స్టేడియంలో జరిగిన పాకిస్తాన్-న్యూజిలాండ్ మ్యాచ్ ఈ సంఘటన చోటు చేసుకుంది. తొలుత బ్యాటింగ్‌కు దిగిన న్యూజిలాండ్ నిర్ణీత 50 ఓవర్లల్లో ఆరు వికెట్ల నష్టానికి 330 పరుగులు చేసింది. మిడిలార్డర్ బ్యాటర్ డారిల్ మిఛెల్, లోయర్ ఆర్డర్‌లో బ్యాటింగ్‌కు దిగిన ఆల్‌రౌండర్ గ్లెన్ ఫిలిప్ ఆకాశమే హద్దుగా చెలరేగారు. ప్రత్యేకించి గ్లెన్ ఫిలిప్.. మెరుపులు మెరిపించాడు. 74 బంతుల్లోనే ఏడు భారీ సిక్సర్లు, ఆరు ఫోర్లతో 106 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. డారిల్ మిఛెల్- 84 బంతుల్లో 81, కేన్ విలియమ్సన్- 58 పరుగులు చేయడంతో స్కోర్ బోర్డ్ పరుగులు పెట్టింది. 331 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన పాకిస్తాన్ చతికిలపడింది. 47.5 ఓవర్లల్లో 252 పరుగులకు ఆలౌట్ అయింది. ఓపెనర్ ఫకర్ జమాన్ ఒక్కడే రాణించాడు. 69 బంతుల్లో నాలుగు సిక్సర్లు, ఏడు ఫోర్లతో 84 పరుగులు చేశాడు. పాకిస్తాన్ ఇన్నింగ్ 37వ ఓవర్‌లో రచిన్ రవీంద్ర గాయపడ్డాడు. మిఛెల్ బ్రేస్‌వెల్ వేసిన బంతిని స్లాగ్ స్వీప్ షాట్ ఆడాడు పాక్ బ్యాటర్ ఖుష్దిల్ షా. గాల్లోకి లేచిన ఆ బంతిని బౌండరీ లైన్ వద్ద అందుకోబోయాడు రచిన్. మిస్ అయ్యాడు. ఆ బంతి నేరుగా వచ్చి అతని నుదుట తాకింది. దీనితో అక్కడికక్కడే కుప్పకూలాడు. నొప్పితో విలవిల్లాడాడు. రక్తమోడుతున్న ముఖంతో టవల్ కప్పుకొని గ్రౌండ్‌ను వీడాడు. గడాఫీ స్టేడియంలో ఫ్లడ్ లైట్ల వెలుగు తక్కువగా ఉండటం వల్లే బంతి వేగాన్ని రచిన్ రవీంద్ర అంచనా వేయలేకపోయాడనే అభిప్రాయాలు వ్యక్తమౌతోన్నాయి. కనీస మౌలిక వసతులు సైతం సరిగ్గా లేని పరిస్థితుల్లో ప్రతిష్ఠాత్మక ఛాంపియన్స్ ట్రోఫీని పాకిస్తాన్‌లో నిర్వహించడం పట్ల ఆందోళన చెందుతున్నాయి. ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ ఆడాల్సిన మ్యాచ్‌లు మినహా మిగిలినవన్నీ కూడా పాకిస్తాన్‌లో షెడ్యూల్ అయిన విషయం తెలిసిందే. కరాచీ, లాహోర్, రావల్పిండిల్లో జరుగనున్నాయి.

# విశ్వజ




## డయాబెటిస్ ఉన్న వాళ్లు ఏ పండ్లు తినాలి?

### మధుమేహ నియంత్రణకు ఏ జాగ్రత్తలు తీసుకోవాలి?

ఏ వ్యాధి అయినా వచ్చాక నియంత్రించడం కంటే.. రాకుండా నివారించడమే మంచి మార్గమని అంటున్నారు వైద్యులు. కరోనా నేర్పిన పాఠం వల్ల వైరస్‌ల విషయాల్లో జాగ్రత్త పడినా.. బీపీ, డయాబెటిస్ వంటి విషయాల్లో నిర్లక్ష్యం ప్రదర్శిస్తుండడంతో అవి ప్రతి ఒక్కరిలోనూ చేరుతున్నాయి. ఫాస్ట్‌ఫుడ్ తింటే డయాబెటిస్ వస్తుందా ? ప్రధానంగా డయాబెటిస్ ఉన్న వారు పాటించాల్సిన నియమాల గురించి తెలుసుకుందాం. మధుమేహం లేదా చక్కెర వ్యాధిని వైద్య పరిభాషలో డయాబెటిస్ వెల్లిటస్ అని వ్యవహరిస్తారు. మధుమేహం అంటే మనిషి రక్తంలో చక్కెరస్థాయి ఎక్కువగా అనియంత్రిత స్థితిలో ఉండడం. ఇది వ్యాధి కాదు. శరీరంలో ఇన్సులిన్ తగ్గడం వల్ల ఏర్పడే అసమానత. సాధారణంగా ఒక లీటరు రక్తంలో గ్లూకోజ్ 100 మిల్లీ గ్రాములు ఉండాలి. దానికంటే ఎక్కువగా ఉంటే మధుమేహం ఉన్నట్లు భావించాలి. సాధారణంగా పరిగడపున రక్త, మూత్ర పరీక్షలు చేసి గ్లూకోజ్ స్థాయి తెలుసుకుంటారు. మధుమేహంలో ప్రధానంగా మూడు రకాలు ఉంటాయి. టైప్-1, టైప్-2, జెస్టేషనల్. టైప్-1 మధుమేహం.. క్లోమ గ్రంథిలో బీటాకణాలు నశించి ఇన్సులిన్ స్రవించకపోవడం వల్ల ఈ రకం మధుమేహం వస్తుంది. సాధారణంగా జన్యు కారణాల వల్ల టైప్ 1 మధుమేహం వస్తుంది. ఆకలి విపరీతంగా వేయడం, ఉన్నట్టుండి బరువు తగ్గిపోవడం, బలహీనత, చిరాకు, వాంతులు, వికారం లాంటి లక్షణాలు కనిపిస్తాయి. టైప్-2 మధుమేహం.. శరీరం సరైన స్థితిలో ఇన్సులిన్‌ను వినియోగించుకోలేనప్పుడు టైప్-2 మధుమేహం వస్తుంది. ఈ రకం మధుమేహం వయసు పైబడడం, ఊబకాయం, శారీరక శ్రమలేని జీవన విధానం మొదలైన వాటి వల్ల వస్తుంది. చూపు తగ్గిపోవడం, కాళ్ల తిమ్మిర్లు, మొద్దుబారినట్లు అనిపించడం, కాళ్ల మీద గాయం అయినప్పుడు త్వరగా మానకపోవడం, చర్మం మీద దురదలు అనిపించడం వంటి లక్షణాలు ఉంటాయి. జెస్టేషనల్ మధుమేహం..హార్మోన్లలో సంభవించే తేడాల వల్ల గర్భధారణ సమయంలో కొంతమందిలో వస్తుంది. ప్రసవానంతరం తగ్గిపోతుంది. అయితే ఇలా గర్భధారణ సమయంలో మధుమేహం వచ్చిన వారిలో సగానికి సగం మందిలో తరువాత వయస్సులో టైప్-2 మధుమేహం వచ్చే అవకాశం ఉంటుంది. కాబట్టి వారు ఆహార, వ్యాయామాల విషయంలో శ్రద్ధ వహించాలి. మధుమేహం లక్షణాలు.. తరచుగా మూత్ర విసర్జన..: శరీంలో చక్కెర మోతాదు పెరిగిపోయినప్పుడు శరీరం కిడ్నీల ద్వారా దానిని బయటకు పంపే ప్రయత్నం చేస్తుంది. దాని వల్ల తరచుగా మూత్ర విసర్జన చేయాల్సి వస్తుంది. చర్మం పొడిబారిపోయి దురదలు పెట్టడం..: ఎక్కువసార్లు మూత్ర విసర్జన చేయాల్సి రావడంతో శరీరం ఎండిపోయి, చర్మం పొడిబారిపోతుంది. స్నిగ్ధత కోల్పోవడం వల్ల దురదలు వస్తాయి. రక్తంలో చక్కెర నిల్వలు ఎక్కువగా ఉండడం వల్ల వ్యాధి నిరోధక శక్తి తగ్గిపోతుంది. బ్యాక్టీరియా వంటి సూక్ష్మక్రిములు పెరిగి అంటువ్యాధులకు ఆస్కారం ఏర్పడుతుంది. మధుమేహ నియంత్రణకు సూత్రాలు.. బరువును అదుపులో ఉంచుకోవాలి. ఊబకాయులు అయిన మధుమేహ వ్యాధిగ్రస్తులు బరువును ఎప్పటికప్పుడు చూసుకోవాలి. కఠినమైన ఆహార నియమాలు, క్రమం తప్పని వ్యాయామం, ఎత్తుకు తగ్గ బరువు ఉండేలా చూసుకోవాలి. చురుకుగా ఉంటూ రోజూ అరగంట వ్యాయామం చేస్తే ప్రమాదాలను నియంత్రించుకోవచ్చు. మానసిక ఆందోళనను, ఒత్తిడిని తగ్గించుకోవాలి. ఫాస్ట్ ఫుడ్ పూర్తిగా నియంత్రించాలి. తీసుకోవాల్సిన ఆహార పదార్థాలు.. మధుమేహులు కాకరకాయలు, నేరేడుపండు, మెంతులు, దంపుడు బియ్యం, ముడి బియ్యం, ఆకుకూరలు, క్యారెట్ వంటి ఆహారాన్ని ఎక్కువగా తీసుకోవాలి. మామిడి పండు, ద్రాక్ష, సీతాఫలం, సపోటా, అరటిపండు, కిస్మిస్, ఖర్జూరం, ఆలుగడ్డ, పాలిష్ చేసిన బియ్యం వంటి పదార్థాలు తీసుకోవద్దు. పాస్ట్ ఫుడ్ కల్చర్ వల్ల పిల్లలనూ మధుమేహం వెంటాడుతోంది.




## అమ్మ చెప్పిన మాటే.. ఇప్పుడీ స్థాయికి!



ప్రీతిక మెహతాను వరల్డ్ ఎకనామిక్ ఫోరం 'గ్లోబల్ షార్పర్'గా గుర్తించింది. చండీగఢ్‌కు చెందిన ప్రీతిక బహుముఖ ప్రజ్ఞాశాలి. గణిత మేధావి, డేటా సైంటిస్ట్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఎక్స్‌పర్ట్‌గా పేరు తెచ్చుకున్న ప్రీతిక 'బటర్‌నట్ ఏఐ'తో ఎంటర్‌ప్రెన్యూర్‌గా కూడా రాణిస్తోంది. మరోవైపు మోటివేషనల్ స్పీకర్‌గా ఎంతోమందికి ధైర్యాన్ని ఇస్తోంది. మార్గనిర్దేశం చేస్తోంది. లెక్కలు అంటే చాలామంది పిల్లలకు భయం. అయితే చిన్నప్పటి నుంచి ప్రీతికకు లెక్కలు అంటే చెప్పలేనంత ఇష్టం. బొమ్మలు వేయడం అంటే కూడా ఇష్టం. పద్నాలుగు సంవత్సరాల వయసులో కోడింగ్ నేర్చుకోవడం మొదలుపెట్టింది. ఒక ప్రొడక్ట్ స్టార్టప్‌లో తొలి ఉద్యోగం చేస్తున్నప్పుడు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)పై ఆసక్తి పెరిగింది. దాంతో ఉద్యోగాన్ని వదులుకొని న్యూయార్క్‌లోని స్టేట్ యూనివర్శిటీలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో మాస్టర్స్ చేసింది. ఒకవైపు చదువుకుంటూనే మరోవైపు ఖర్చుల కోసం ఒక రెస్టారెంట్‌లో పనిచేసేది. గ్రాడ్యుయేషన్ సెర్మనీకి ప్రీతిక తల్లి అమెరికాకు వచ్చింది. తల్లిని తన ప్రొఫెసర్‌కు పరిచయం చేసింది. 'మీ అమ్మాయి బ్రైట్ స్టూడెంట్. క్లాస్‌రూమ్‌లో లోతైన ప్రశ్నలు అడిగేది. మీ కూతురికి మంచి భవిష్యత్ ఉంది' అంటూ ఆ ప్రొఫెసర్ ప్రీతికపై ప్రశంసల వర్షం కురిపించాడు. ప్రొఫెసర్ మాటలు విన్న తరువాత ప్రీతికకు తన మీద ఉన్న నమ్మకం రెట్టింపు అయింది. 'యస్. నేను సాధించగలను' అనుకుంది. బోస్టన్‌లోని 'బాంక్ ఆఫ్ అమెరికా'లో పనిచేసే అవకాశం ప్రీతికకు వచ్చింది. అయితే సొంతంగా ఏదైనా సాధించాలనే లక్ష్యంతో అధిక వేతనంతో కూడిన ఉద్యోగానికి రాజీనామా చేసింది. ప్రీతిక నిర్ణయం కుటుంబ సభ్యులతో సహా చాలామందికి నచ్చలేదు. 'బ్యాంక్ ఆఫ్ అమెరికాలో ఉద్యోగ జీవితం బాగున్నప్పటికీ నాలో ఉన్న అన్ని టాలెంట్స్‌ను ఉపయోగించుకునే అవకాశం దొరకలేదు' అంటూ గతాన్ని గుర్తు చేసుకుంటుంది ప్రీతిక. అమెరికా నుంచి వచ్చిన తరువాత పిల్లలకు కోడింగ్ నేర్పించడానికి 'కిడ్డీకోడర్స్'ను స్టార్ట్ చేసి పన్నెండు దేశాలకు వెళ్లింది. ఆ తరువాత సాక్‌సోహెూ.కామ్‌తో మెన్స్ ఫ్యాషన్ ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది.'మెన్స్ ఫ్యాషన్ ఇండస్ట్రీలో మంచి అవకాశాలు ఉన్నాయని రిసెర్చ్ ద్వారా తెలుసుకున్నాను. ఈ స్పేస్‌లో గ్లోబల్ స్టార్టప్ నిర్మించవచ్చు. దీన్ని దృష్టిలో పెట్టుకొని సాక్‌సోహెూ మొదలు పెట్టాను' అంటుంది ప్రీతిక.తనకు పట్టు ఉన్న డేటా, ఏఐ సబ్జెక్ట్‌లతో కస్టమర్‌ల వ్యక్తిగత అనుభవాలతో కంపెనీని బిల్డ్ చేసింది. యూఎస్‌లో చదువుకునే రోజుల్లోపార్ట్‌టైమ్ ఉద్యోగిగా ఒక ఇటాలియన్ రెస్టారెంట్‌లో పనిచేసింది. అది కస్టమర్%-%ఫేసింగ్ జాబ్ కావడం వల్ల ఎన్నో విషయాలపై అవగాహన వచ్చింది. ఆ జ్ఞానం 'సాక్‌సోహెూ'కు ఉపయోగపడింది. డైరెక్ట్%-%టు%-%కన్స్యూమర్ ఫ్యాషన్ బ్రాండ్ 'సాక్‌సోహెూ' తో ఎంటర్‌ప్రెన్యూర్‌గా విజయకేతనం ఎగరేసింది ప్రీతిక. 'మనపై మనకు ఉన్న నమ్మకమే శక్తి. దానితో ఎన్ని విజయాలైనా సాధించవచ్చు' అంటుంది ప్రీతిక మెహతా. మార్గనిర్దేశం..'ఉన్నత స్థానానికి చేరుకున్న మహిళలకు తమ స్థాయిని కా?డుకోవడానికి రెట్టింపు కష్టపడాల్సి వస్తుంది. ఈ నేపథ్యంలో లక్ష్యసాధనకు సంబంధించి అమ్మాయిలకు మార్గనిర్దేశం చేయడానికి వారికి సమయం దొరకదు' అంటున్న ప్రీతిక ఎంటర్‌ప్రెన్యూర్‌గా ఎంత బిజీగా ఉన్నప్పటికి లక్ష్యసాధన విషయంలో అమ్మాయిలకు మార్గనిర్దేశం చేయడానికి ఎన్నో సమావేశాల్లోపాల్గొంది. ఎంటర్‌ప్రెన్యూర్‌గానే కాదు మోటివేషనల్ స్పీకర్‌గా కూడా మంచి పేరు తెచ్చుకుంది. 'థింక్. లెర్న్. డిసైడ్ విత్ యువర్ ఓన్ హెడ్ అండ్ హార్ట్' అనేది ఎన్నో సమావేశాలలో ప్రీతిక నుంచి వినిపించే మాట.అమ్మ చెప్పిన మాట..చదువుకునే రోజుల్లో ఎందరో విజేతల కథలు నాకు స్ఫూర్తి ఇచ్చాయి. అదే సమయంలో 'ప్రతి రంగంలో పురుషులతో పోల్చితే మహిళా విజేతలు ఎందుకు తక్కువగా ఉన్నారు?' అని ఆలోచించేదాన్ని. ఈ ఆలోచనలతోనే నా వంతుగా ఏదైనా సాధించాలనే పట్టుదల పెరిగింది. చిన్నప్పుడు స్కూల్ మార్చమని ఇంట్లో గొడవ చేశాను. దీనికి కారణం క్లాసులో 80 మంది స్టూడెంట్స్ ఉండడం. 'ఇంత మంది మధ్య నేను టాపర్‌గా ఎలా ఉండగలను' అన్నాను.'ఇరవైమందిలో ఎలాగైతే టాపర్‌గా నిలిచావో 80 మందిలో కూడా టాపర్‌గా నిలవాలి' అని అమ్మ చెప్పింది. వందమందిలో రాణించగలిగినప్పుడు వెయ్యిమందిలో కూడా రాణించగలం అనే సత్యం బోధపడింది. మనలో సామర్థ్యం ఉన్నప్పుడు సంఖ్య ముఖ్యం కాదు. ఒకవైపు భవిష్యత్ లక్ష్యాలు. మరోవైపు ఇరుగు పొరుగు వారి సూటిపోటి మాటలు. 'ఈ డ్రెస్‌తో బయటికి వెళతావా?' 'అబ్బాయిలా పొడుగ్గా పెరుగుతున్నావేమిటి?'... ఇలాంటి నాన్‌సెన్స్ మైండ్‌సెట్ కామెంట్స్ చిరాకు కలిగించేవి కానీ నా భవిష్యత్ లక్ష్యాలను నీరుగార్చలేకపోయాయి. మన దేశంలోనే కాదు అమెరికాలోనూ వృత్తిజీవితంలో లింగవివక్షతను ఎదుర్కొన్న సందర్భాలు ఉన్నాయి. అయితే అలాంటి వాటికి చిన్నబుచ్చుకోకుండా టాలెంట్‌తోనే సమాధానం చె?్పను.

## రైజింగ్ స్టార్: 16 ఏళ్లకే రూ.100 కోట్ల ఏఐ స్టార్టప్






పిట్ట కొంచెం కూత ఘనం అన్నట్టు టెక్ పరిశ్రమలోకి తన ఘనతను చాటుకుందో 16 ఏళ్ల బాలిక. డెల్వ్.ఏఐ స్టార్టప్‌తో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. రూ.100 కోట్ల విలువతో సక్సెస్ రూల్స్‌ను తిరగరాసింది ఈ యువ పారిశ్రామిక వేత్త. ఈ సంస్థ పరిశోధన కోసం డేటా వెలికితీతకు సంబందించిన సేవలను అందిస్తుంది. ఇప్పుడు తన సంస్థలో పది మందికి ఉపాధి కల్పిస్తోంది. ప్రాంజలి అవస్థి 2022లోని ప్రారంభించింది. ఈ స్టార్టప్ ఇప్పటికే రూ.100 కోట్ల (12 మిలియన్ల డాలర్లు) విలువను కలిగి ఉంది. డెల్వ్.ఏఐ లింక్డ్‌ఇన్ ప్రొఫైల్ ఇప్పటికే 10 మంది ప్రత్యేక నిపుణుల బృందాన్ని కలిగి ఉండటం విశేషం. పాఠశాలల్లో కంప్యూటర్ సైన్స్ విద్యను ప్రోత్సహించడం ద్వారా ఆమె తండ్రి అవస్థి ఉన్నతికి పునాది వేశారు. ఈ ప్రోత్సాహంతోనే ఆమెను కేవలం ఏడు సంవత్సరాల వయస్సులో కోడింగ్ ప్రారంభించింది. ఆమెకు 11 ఏళు ్లన్నపుడు కుటుంబం భారతదేశం నుంచి ఫ్లోరిడాకు మారింది. 13 ఏళ్ల వయసులో ఫ్లోరిడా ఇంటర్నేషనల్ యూనివర్శిటీకి చెందిన రీసెర్చ్ ల్యాబ్స్‌లో ఆమె ఇంటర్న్‌షిప్ ద్వారా వ్యాపార ప్రపంచంలోకి ఆమె ప్రవేశించింది. ఇంటర్న్‌షిప్ సమయంలో, కోవిడ్ మహమ్మారి కారణంగా వర్చువల్ హైస్కూల్‌లో చదువుతున్నప్పుడు ప్రాంజలి మెషిన్ లెర్నింగ్ ప్రాజెక్ట్‌లలోకి ప్రవేశించింది. ఓపెన్ బీటా విడుద లైన క్రమంలోనే ఈ వెంచర్ కూడా మొదలైంది. హైస్కూల్ విద్యార్థిని లూసీ గువో, బ్యాకెండ్ క్యాపిటల్‌కు చెందిన డేవ్ ఫొంటెనోట్ నాయకత్వంలో మియామిలో %ూ×% స్టార్టప్ యాక్సిలరేటర్ ప్రోగ్రామ్‌లోకి అడుగుపెట్టింది. తరువాత ఆన్ డెక్, విలేజ్ గ్లోబల్ నుంచి పెట్టుబడులను పొందడంలో యాక్సిలరేటర్ ప్రోగ్రామ్ అవస్థికి సహాయపడింది. ఆ తర్వాత ఆమె వ్యాపార ప్రయాణం ప్రారంభమైంది. ప్రాంజలి అవస్తి తన కంపెనీని జనవరి 2022లో స్థాపించింది. దాదాపు రూ3.7 కోట్లతో ప్రారంభ నిధులను సేకరించింది. కేవలం ఒక ఏడాదిలోనే రూ100 కోట్లకు చేరింది.

## బరువు తగ్గాలని రైస్‌కి దూరంగా ఉంటున్నారా? ఫిట్‌నెస్ కోచ్ ఏమంటున్నారంటే..

బరువు తగ్గేందుకు రకరకాల డైట్‌లు ఫాలో అవుతాం. ముఖ్యంగా రైస్‌ని దూరంగా ఉంచుతారు. ఎక్కువగా పండ్లు, చిరుధాన్యాల మీద ఆధారపడుతుంటారు. ఒక్కోసారి నచ్చిన కూర ఉన్న కూడా బరువు విషయం గుర్తించి భారంగా దూరం పెట్టేస్తాం రైస్‌ని. ఇంతకి రైస్ వల్లే బరువు పెరిగిపోతామా? దీనిపై ఫిట్‌నెస్ కోచ్‌లు ఏమంటున్నారంటే.. చాలామంది బరువు విషయంలో చాలా అపోహలు ఉన్నాయి. అ?న్నంతో బరువు ముడిపడి ఉందని నమ్ముతుంటారు. అందువల్ల అన్నం తినడం తగ్గించేస్తుంటారు. ముఖ్యంగా బరువు తగ్గే యత్నంలో అన్నంకి దూరంగా ఉంటారు. అయితే ఇది ఎంతమాత్ర నిజం కాదని తేల్చి చెబుతున్నారు ఫిట్‌నెస్ కోచ్ సిమ్రాన్. బరువు తగ్గడంలో రైస్‌ని హాయిగా తింటూనే ఎలా నియంత్రించవచ్చో వివరించారు. ఎలాంటి చింత లేకుండా హాయిగా రైస్‌ని ఆస్వాదిస్తూ తినొచ్చని చెబుతున్నారు. అందుకోసం చేయాల్సింది ఏంటో వెల్లడించారు. భోజనం తినడానికి కనీసం 10 నుంచి 12 నిమిషాల ముందు ఒక గ్లాస్ నీటిని హాయిగా తీసుకోండి. తర్వాత మంచి సలాడ్ కొద్దిగా తీసుకోండి. ఆ తర్వాత నచ్చిన భోజనం హాయిగా తినండి. ప్రతి ముద్దను ఆస్వాదిస్తూ తినండి. అలాగే పెరుగు అన్నం కూడా స్కిప్ చెయ్యొద్దు మంచిగా లాగించేయండని చెబుతున్నారు ఫిట్‌నెస్ కోచ్ సిమ్రాన్. అంతేగాదు అన్నం తినడం వల్ల మధుమేహం రాదని, కేవలం అతిగా తినటం వల్ల వస్తుందని చెప్పారు. అలాగే యాక్టివ్‌గా ఉండేందుకు యత్నించండి, సమతుల్య ఆహారం బాగా తినండి, కాస్త కామన్ సెన్స్‌తో వ్యవహరిస్తూ నెట్టింట్‌లో చెప్పే ప్రతి చిట్కాను ఫాలో అవ్వకండి అని చెబుతున్నారు. అన్న తినడం వల్ల బరువు పెరుగుతాం అనే భావనను వదిలించుకోండి. శరీరం హెల్తీగా ఉండాలంటే మనస్ఫూర్తిగా అన్నం తినాలనే విషయాన్ని గ్రహించండి.

## ఆ ఆహార పదార్థాలకు దూరంగా ఉంటే బరువు తగ్గుతారు! పోషకాహార నిపుణులు





బరువు తగ్గే ప్రయాణంలో చాలా మంది పలు రకాల వర్కౌట్‌లు, డైట్‌పై దృష్టిపెడతారు. కానీ ఎలాంటి ఆహారం తీసుకుంటే బరువు తగ్గుతున్నాం అనేదాన్ని గమనించరని పోషకాహార నిపుణురాలు ఖ్యాతి రూపాని అంటున్నారు. మన తీసుకునే ఆహారంలో ఆరోగ్యకరంగా ఉండే ఆహారాలు మన బరువు తగ్గేందుకు ఆటంకం కలిగిస్తాయని చెబుతున్నారు. అలాంటి వాటిని ఎంత మేర వరకు తీసుకుంటే బెటర్ అనేది అంచనా వేసి తీసుకోవాలని తెలిపారు. అలాగే ఎక్కువ కేలరీల ఆహారం తీసుకున్న రోజు కచ్చితంగా బాగా హెల్తీగా ఉండే ఆహారాలను తీసుకోకుండా ఉండటం వంటి జాగ్రత్తలు పాటిస్తే బరువు ఈజీగా తగ్గుతారని చెబుతున్నారు. ఈ సందర్భంగా తన వెయిట్ లాస్ జర్నీలో తాను ఎలాంటి ఆరోగ్యకరమైన ఆహారాలను దూరం పెట్టడం వల్ల ఎంత తొందరగా బరువు తగ్గగలిగానే అనే విషయాలను సోషల్ మీడియా వేదికగా షేర్ చేసుకున్నారు. ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలు తీసుకోవడం, బరువు తగ్గడానికి తినడం అనేవి రెండు వేర్వేరు పరిస్థితులని నొక్కి చెప్పారు. వాటితో సరిగా వ్యవహరించాలని, అన్ని ఆరోగ్యకరమైన ఆహారాలు తక్కువ కేలరీలు లేదా కొవ్వు రహిత పదార్థాలుగా భావించడం బరువు తగ్గే ప్రయత్నాలకు ప్రధాన ఆటంకాలని అన్నారు. అంతేగాదు క్యాలరీలు మనల్ని ఎలా తికమకకు గురిచేస్తాయో కూడా వివరించారు. మన ఆహారంలో కొవ్వులు కీలకమైనవే కానీ ఇవి కార్బోహైడ్రేట్లు లేదా ప్రోటీన్‌తో పోలిస్తే గ్రాముకు రెట్టింపు క్యాలరీలను ప్యాక్ చేస్తాయి. ఉదాహరణకు ఒక గ్రాము కొవ్వు 9 కేలరీలను ఇస్తుంది. అయితే ఒక గ్రాము కార్బోహైడ్రేట్లు లేదా ?ప్రోటీన్ 4 కేలరీలను మాత్రమే ఇస్తుంది. ఇలాంటప్పుడు విజయవంతంగా బరువు తగ్గాలనుకుంటే సముతుల్యత పాటిస్తూ..తక్కువ కేలరీలు, ఫైబర్లు?, ప్రోటీన్లు అధికంగా ఉండేలా, కొవ్వు లేకుండా చేసుకోవాలని చెబుతున్నారు. సింపుల్‌గా చెప్పాలంటే ఒక టేబుల్ స్పూన్ వెన్నలో 50 కేలరీల కంటెంట? మొత్తం మీకు ఒక యాపిల్‌తో విభేదిస్తుంది. ఎందుకుంటే..? ఇందులో ఏకంగా 90 కేలరీలు ఉంటాయి, పైగా కొవ్వు ఉండదు, ఫైబర్ పుష్కలంగా ఉండి ఎక్కువ సేపే ఆకలి లేకుండా చేస్తుంది. అందువల్ల వెయిట్ లాస్ జర్నీలో బరువుని ఆటంకపరిచే ఐదు ఆరోగ్యకరమైన ఆహారాల గురించి సవివరంగా వెల్లడించారు పోషకాహార నిపుణులు ఖ్యాతి రూపానీ. అవేంటంటే.. అవోకాడో: ఆరోగ్యకరమైన కొవ్వులు కోసం తరుచుగా సూపర్‌ఫుడ్‌గా పేర్కొన్నప్పటికీ..కేలరీల పంచ్ ప్యాక్‌ని అందిస్తుంది. ఇవి 100 గ్రాముల అవోకాడోకి సుమారు 200 కేలరీలు, 19 గ్రాముల కొవ్వులు ఉంటాయి. అందువల్ల దీన్ని డైట్‌లో చేర్చుకునేటప్పుడూ మితంగా ఉండేలా చూసుకోవటం ముఖ్యం. స్మూతీస్: ఈ స్మూతీస్‌లో మంచి తృణధాన్యాలు, వెన్న, పాలతో లోడ్ చేసే కేలరీల లోడ్. దీన్ని ఆస్వాదించేటప్పుడూ కూడా జాగురుకతతో వ్యవహరించాలి. సమతుల్యంగా తీసుకోవాలి. నట్ బట్టర్: ప్రోటీన్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు సమృద్ధిగా ఉన్నప్పటికీ నట్ బట్టర్ శరీరానికి అదనపు కేలరీలను అందించేస్తుంది. చెప్పాలంటే వంద గ్రాములకు సుమారు 600 కేలరీలను పొందుతాం కాబట్టి తీసుకునేటప్పుడూ ఆ రోజు వర్కౌట్‌ల రీత్యా ఎంతమేర బెటర్ అనేది అంచనా వేసి మితంగా తీసుకుంటే మంచిది. వేయించిన స్నాక్స్: వేయించిన అ?ల్పాహారం అంటే అరటిపండు చిప్స్ వంటి రకరకాల ఐటెమ్స్ విషయంలో కేలరీల కంటెంట్‌పై దృష్టిపెట్టాలని చెబుతున్నారు. ఇవి బాగా రుచిగా ఉండటంతో ఒకేసారి ఎక్కువ మోతాదులో శరీరం కేలరీను ఈజీగా పొందుతుంది. షుగర్ ఫ్రీ స్వీట్స్: షుగర్-ఫ్రీ స్వీట్స్ కదా పెద్ద క్యాలరీలు ఉండవని చాలామంద పొరపడతారు. ఇవి కొవ్వు రహితం మాత్రం కాదు. వంద గ్రాముల షుగర్ ఫ్రీ స్వీట్స్‌లో దాదాపు 317 కేలరీలు ఉంటాయని చెబుతున్నారు పోషకాహార నిపుణురాలు ఖ్యాతి రూపానీ. అందువల్ల ఇలాంటి హెల్తీ ఆహారాలను తీసుకునే విషయంలో కాస్త జాగురకతతో వ్యవహరిస్తూ మితంగా తీసుకుంటే తక్కువ సమయంలోనే ఈజీగా బరువు తగ్గుతారని అంటున్నారు.

# డేటా అనుసంధాన ప్రక్రియ సత్వరం పూర్తి చేయాలి

**ప్రతి శాఖలోను ఒక చీఫ్ డేటా టెక్నికల్ అధికారిని నియమించుకోవాలి**

**అధికారులకు ఐటీ, ఆర్టీజీ శాఖ కార్యదర్శి భాస్కర్ కాటంనేని ఆదేశాలు**



అమరావతి : రాబోయే రోజుల్లో పౌరులు తమకు సంబంధించిన ధృవీకరణ పత్రాలేవీ భౌతికంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉండబోదని, తమ మొబైల్ ఫోన్లోనే అన్ని పత్రాలు డిజిటల్ రూపేణా పొందుపరచవచ్చని, ఆ దిశగా ప్రభుత్వం పని చేస్తోందని రాష్ట్ర ఐటీ, ఆర్టీజీ శాఖ కార్యదర్శి భాస్కర్ కాటంనేని తెలిపారు. ప్రభుత్వంలోని వివిధ శాఖల మధ్య డేటా అనుసంధాన ప్రక్రియ గురించి అన్నీ శాఖలు, విభాగాధిపతులతో రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ శుక్రవారం సచివాలయంలో ఒక సమీక్షా సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో భాస్కర్ కాటంనేని మాట్లాడుతూ ప్రభుత్వంలో ఇప్పటికీ కూడా ఒక సింగిల్ సోర్స్ ఆఫ్ డేటా అనేది లేదన్నారు. ఆయా శాఖల్లో చాలా డేటా ఉన్నప్పటికీ అది ఇప్పటికి కూడా ఒకచోట అనుసంధానం కాలేదని, దానివల్ల పౌరులకు ప్రభుత్వం అందించే సేవలు మరింత సమర్థవంతంగా అందించడానికి సాంకేతిక అవరోధాలు ఏర్పడుతున్నాయన్నారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరిగేపని లేకుండా పౌరులకు వారికి కావాల్సిన అన్ని సేవలు వారి చేతిలోని మొబైల్ ఫోన్ ద్వారానే అందించాలన్నది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయమన్నారు. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా ఆర్టీజీఎస్ ఒక పెద్ద డేటా లేక్‌ను ఏర్పాటు చేస్తోందన్నారు. దీనిద్వారా రాష్ట్ర ప్రభుత్వంలోని అన్ని శాఖల్లో ఉన్న డేటాను ఈ డేటా లేక్‌తో అనుసంధానం చేస్తామని, తద్వారా పౌరులకు డిజిటల్ సేవలు మరింత మెరుగ్గా అందించే సదుపాయం కల్పిస్తామన్నారు. స్మార్ట్ ఫోన్ లోనే అన్ని సర్టిఫికెట్లుపౌరులెవ్వరు కూడా తమకు ప్రభుత్వం నుంచి కావాల్సిన సర్టిఫికెట్ల కోసం ఏ కార్యాలయానికి, ఏ అధికారి వద్దకు వెళ్లకుండా కేవలం తమ వద్ద ఉన్న సెల్ ఫోన్ ద్వారనే ఇట్టే సులభంగా పొందేలా చేయాలన్నదే ప్రభుత్వ ఆశయమన్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వం ఇటీవలే వాట్సాప్ గవర్నెన్స్ ప్రారంభించిందన్నారు. దీనికోసం మెటా సంస్థతో ప్రభుత్వం అవగాహన ఒప్పందం చేసుకుందని తెలిపారు. ప్రస్తుతం వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 161 సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. రానున్న రోజుల్లో ప్రజలకు కావాల్సిన అన్ని సేవలు, అన్ని రకాల ధృవీకరణ పత్రాలు ఇందులో పొందే సదుపాయం కల్పింస్తుందన్నారు. ఒక పౌరుడు తనకు సంబంధించిన విద్యార్హత, కుల, ఆదాయ, జనన, మరణ తదితర ధృవీకరణ పత్రాలన్నీ కూడా వాట్సాప్ ద్వారానే డౌన్ లోడు చేసుకోవచ్చని ఎవరి వద్దకు తిరగాల్సిన పని ఉండబోదన్నారు. అలాగే రాబోయే రోజుల్లో పౌరులు తమకు సంబంధించి సర్టిఫికెట్లను భౌతికంగా తమతో తీసుకెళ్లాల్సిన అసవరం ఉండబోతదని, తమ చేతిలోని మొబైల్ ఫోన్లోనే ఆ సర్టిఫికెట్లను డౌన్ లోడు చేసుకుని పొందుపరచవచ్చన్నారు. ఆ దిశగా వాట్సాప్ గవర్నెన్స్‌ను ప్రభుత్వం అమలు చేయనున్నదన్నారు. వాట్సాప్ ద్వారానే పౌరులు చెల్లింపులు కూడా నిర్వహించుకునే సదుపాయం కల్పిస్తున్నామన్నారు. వాట్సాప్ ద్వారానే పౌరులు ప్రభుత్వానికి అర్జీలు, ఫిర్యాదులు చేయొచ్చన్నారు. ప్రస్తుతం వాట్సాప్ గవర్నెన్స్ సేవలను తెలుగు, ఇంగ్లీషు భాషల్లో అందిస్తున్నామని, అయితే సరిహద్దు రాష్టాల్లోని జిల్లాల్లో ఉన్న ప్రజల సౌకర్యర్థం ప్రాంతీయ భాషలైన తమిళం, ఒరియా, కన్నడ భాషల్లో కూడా అందించే ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. చదువు రాని పౌరులు తాము నేరుగా వాయిస్ ద్వారానే ప్రభుత్వానికి ఫిర్యాదు, అర్జీలు సమర్పించే అవకాశం కూడా కల్పించడానికి ప్రయత్నాలు ప్రభుత్వం చేస్తోందన్నారు. అయితే ఇవన్నీ పౌరులకు మరింత మెరుగ్గా అందించాలంటే శాఖల మధ్య డేటా అనుసంధానం వేగవంతంగా జరగాల్సిన అవసరముందని చెప్పారు. సీడీటీఓను నియమించుకోండిప్రతి శాఖలోనూ ఒక చీఫ్ డేటా టెక్నికల్ ఆఫీసర్ (సీడీటీఓ)ను నియమించుకోవాలని భాస్కర్ కాటంనేని అధికారులకు సూచించారు. తమ శాఖలో అలాంటి వ్యక్తిని రెండు రోజుల్లోపు గుర్తించి వారికి ఈ బాధ్యతలు అప్పజెప్పాలన్నారు. అదే విధంగా ఆర్టీజీఎస్ డేటా లేక్ తో ఆయా శాఖలు తమ వద్ద ఉన్న డేటాను షేర్ చేసుకునే పక్రియ వారం రోజుల్లో పూర్తి చేయాలని కోరారు. ఈ సమావేశంలో రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ ముఖ్య కార్యనిర్వహణదాధికారి కె. దినేష్ కుమార్, డిప్యూటీ సీఈఓ మాధురి, పౌరసరఫరాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సౌరవ్ గౌర్, ఐజీ టెక్నికల్ సర్వీస్ శ్రీకాంత్, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ వీరపాండ్యన్, జీఎస్‌డబ్ల్యూ డైరెక్టర్ శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రమంత్రులతో డోలా భేటీ

**రాష్టానికి రావాల్సిన నిధులు విడుదలకు వినతి**

న్యూఢిల్లీ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రావలసిన నిధులు విడుదల చేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా బాల వీరాంజనేయస్వామి కేంద్ర మంత్రులను కోరారు. శుక్రవారం నాడు ఢిల్లీలో కేంద్ర సామాజిక న్యాయ మరియు సాధికారత శాఖ మంత్రి డా. వీరేంద్ర కుమార్, సహాయ మంత్రి రామ్ దాస్ అథవాలేతో మంత్రి డోలాసమావేశమయ్యారు. ఈ సందర్భంగా... ఆదర్శ గ్రామ్ స్కీం కింద రాష్ట్రంలో ఎంపిక చేసిన 526 గ్రామాలకు రూ.110 కోట్లు విడుదల చేయాలని డోలా కోరారు. 75 సాంఘిక సంక్షేమ నూతన వసతి గృహాల నిర్మాణానికి రూ. 245 కోట్లు,డా.బి ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు రూ.193 కోట్లు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ బాధితులకు పరిహారం నిధులు రూ.95.84 కోట్లు విడుదల చేయాలని కోరారు. దివ్యాంగ విద్యార్థుల కోసం ప్రకాశం, పల్నాడు జిల్లాల్లో మూడు హాస్టల్స్ నిర్మించాలని, 23 ఏళ్ళు దాటిన దివ్యాంగులకు వసతి గృహాల్లో ఉండేందుకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందించాలని మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి కేంద్ర మంత్రులను కోరారు. వీటన్నింటికి వారు సానుకూలంగా స్పందించారు. ఆంధ్రప్రదేశ్ కు తమ వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ అందిస్తామని తెలిపారు.

# విజయవాడ డివిజన్‌లో ట్రాక్ ఆధునీకరణ పనులు

**1,287.76 కిలోమీటర్ల మేర ట్రాక్ మరమ్మత్తులు**

విజయవాడ : ట్రాక్ మౌలిక సదుపాయాలను ఆధునీకీకరించడంలో విజయవాడ రైల్వే డివిజన్ పనులను వేగవంతం చేసింది. ఇందులో భాగంగా 1,287.76 కిలోమీటర్ల మేర ట్రాక్‌ను గంటకు 130 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించేలా అప్‌గ్రేడ్ చేసే పనులను ముమ్మరం చేసింది. గంటకు 130 కిలోమీటర్ల వేగంతో రైళ్లు ప్రయాణించేలా డివిజన్ పరిధిలోని 58 శాతం ట్రాక్ ప్రస్తుతం అందుబాటులోకి వచ్చినట్లు రైల్వే అధికారులు తెలిపారు. నిడదవోలు-భీమవరం, నరసాపూర్-గుడివాడ-మచిలీపట్నం, కాకినాడ పోర్టు - సామర్లకోట మార్గంలో 473.4 కిలోమీటర్ల మేర ట్రాక్‌ను అప్‌గ్రేడ్ చేసినట్లు సీనియర్ డివిజినల్ ఇంజినీరు వరుణ్‌బాబు వెల్లడించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 129 కిలోమీటర్ల మేర స్లీపర్ రెన్యువల్, 164 కి.మీ. మేర రైల్ రెన్యువల్ సాధించినట్లు వరుణ్‌బాబు తెలిపారు. పీక్యూఆర్ఎస్, టీఆర్‌టీ మెషీన్లను ఉపయోగించి త్వరితగతిన ఆధునీకీకరణ పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. కీలకంగా పనిచేసిన సిబ్బందిని ఈ సందర్భంగా విజయవాడ డీఆర్ఎం నరేంద్ర పాటిల్ అభినందించారు.

# ఒంగోలు రూరల్ పోలీసుల ముందుకు వర్మ

ఒంగోలు : వివాదాస్పద దర్శకుడు రాంగోపాల్ వర్మపై గతేడాది ప్రకాశం జిల్లా మద్దిపాడు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు ఆయిన సంగతి తెలిసిందే. రామ్ గోపాల్ వర్మ ఎక్స్ ఖాతాలో వ్యూహం సినిమా పోస్టర్లు పోస్ట్ చేసి చంద్రబాబు, పవన్, లోకేష్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ మద్దిపాడుకు చెందిన టీడీపీ నేత రామలింగం ఫిర్యాదు చేసారు. అప్పట్లో విచారణకు రావాల్సిందిగా రామ్ గోపాల్ వర్మకు ప్రకాశం జిల్లా పోలీసులు నోటీసులు ఇచ్చారు . కానీ కొన్ని నెలలుగా విచారణకు హాజరు కాకుండా దుమ్మా కొట్టాడు రామ్ గోపాల్ వర్మ. ఈ క్రమంలో శుక్రవారం ఒంగోలు రూరల్ సీఐ కార్యాలయంలో విచారణకు సినీ దర్శకుడు రాంగోపాల్ వర్మ హాజరయ్యాడు. ఈ కేసులో తనను అరెస్ట్ చేయకుండా గతంలో ముందస్తు బెయిల్ తెచుకున్నాడు. అయితే పోలీసుల విచారణకు సహకరించాలని కోర్టు ఆదేశాలు ఇవ్వడంతో నేడు పోలీసుల ముంగిట హాజరయ్యాడు. రామ్ గోపాల్ వర్మ విచారణకు వస్తున్న నేపథ్యంలో మద్దిపాడు మండలం వెల్లంపల్లి వద్ద వైసీపీ మర్యాద పూర్వకంగా కలిసారు. రామ్ గోపాల్ వర్మను కలిసిన వారిలో మాజీ మంత్రి చెవిరెడ్డి భాస్కరరెడ్డి, ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి ఉన్నారు. అలాగే ఒంగోలు రూరల్ సీఐ కార్యాలయం వద్దకు వైసీపీ శ్రేణులు చేరుకొని రామ్ గోపాల్ వర్మను కలిసారు. రామ్ గోపాల్ వర్మ ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై అనుచిత పోస్ట్ లు పెట్టడంపై ఎవరి ప్రాయమేమైనా ఉందా అని పోలీసులు ఆరా తీయనున్నారు.

# అత్యాచార బాధిత కుటుంబానికి న్యాయం చేయాలి

**విశాఖలో సిఐటియూ ఆధ్వర్యంలో ధర్నా**

విశాఖపట్టణ : జివిఎంసి పరిధిలోని సింహాద్రిపురంలో నివాసం ఉంటున్న జివిఎంసి క్లాప్ డ్రైవర్‌గా పని చేస్తున్న కనకరాజు కుమార్తె పై అత్యాచారం చేసిన ఘటనపై బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద శుక్రవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన ఈ నిరసన కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు టి.నూకరాజు, ప్రధాన కార్యదర్శి ఉరుకూటి రాజు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు పి.మణి మాట్లాడుతూ ? ఎంవిపి పోలీసు స్టేషన్ పరిధిలో జరిగిన అత్యాచార ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారన్నారు. అత్యాచార ఘటనపై హోం మంత్రి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించాలని డిమాండ్ చేశారు. అత్యాచార బాధిత బాలికకు ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించాలన్నారు. సమాజంలో మహిళలకు, బాలికలకు రక్షణ కల్పించాలన్నారు. మద్యం, డ్రగ్స్, నీలి చిత్రాలు, సెక్స్ సాహిత్యాన్ని అరికట్టాలని డిమాండ్ చేశారు.

# మహా కుంభమేళాలో 'ఆధ్యాత్మిక సేద్యానికి' ప్రోత్సాహం

**జాతీయ రైతు అవార్డు విజేత ప్రయోగం**



మహాకుంభ్ నగర్ (యుపి) : ప్రస్తుతం సాగుతున్న మహా కుంభమేళా కోసం ప్రయాగ్‌రాజ్‌లో లక్షలాది మంది భక్తులు సమీకృతం కాగా, జాతీయ రైతు పురస్కారం అందుకున్న ప్రదీప్ కుమార్ దీక్షిత్ ఈ సందర్భాన్ని రైతుల్లో గోవు ఆధారిత ప్రకృతి, 'ఆధ్యాత్మిక సేద్యం'ను ప్రోత్సహించడానికి ఉపయోగించుకుంటున్నారు. ఉత్తర ప్రదేశ్ హర్దోయి జిల్లాకు చెందిన 50 ఏళ్ల కామర్స్ పట్టభద్రుడు దీక్షిత్ ఎనిమిది ఎకరాల విస్తీర్ణంలో ప్రకృతి సేద్యం సాగిస్తున్నారు. మహాకుంభ్ నగర్‌లోని సెక్టార్ 8లో ఆయన 'ప్రకృతిక్ కిసాన్ పరివార్' (ప్రకృతి రైతుల కుటుంబం) బ్యానర్ కింద ఒక శిబిరం ఏర్పాటు చేశారు. త్రివేణి మార్గ్ ఖాదీ ఎగ్జిబిషన్‌లో గోవు ఆధారిత సేంద్రీయ వ్యవసాయ ఉత్పత్తులను ప్రదర్శిస్తున్న స్టాళ్లను కూడా ఆయన ఏర్పాటు చేశారు. దీక్షిత్ 'పిటిఐ'తో మాట్లాడుతూ, 'వందలాది మంది ప్రగతిశీలక రైతులు మా శిబిరాన్ని సందర్శించి, గోవు ఆధారిత సేద్య పద్ధతులు అనుసరిస్తామని ప్రతిన బూనారు' అని తెలిపారు. అసలు గోండాకు చెందిన దీక్షిత్ పద్మశ్రీ అవార్డు గ్రహీత సుభాష్ పలేకర్, ఆచార్య దేవ్‌వ్రత్ నుంచి శిక్షణ పొందిన తరువాత 2009లో ప్రకృతి సేద్యం చేయనారంభించారు. ఆయన తన హర్దోయి ఫార్మ్‌లో 15 ఆవులతో ఒక గోశాల ఏర్పాటు చేశారు. అది ఆతరువత కుటుంబ కార్యక్రమంగా మారింది. ఆయన 23 ఏళ్ల కుమారుడు, వ్యవసాయ పట్టభద్రుడు అనుపమ్, అతని భార్య సుష్మా చురుకుగా ఆ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. ఉత్తర ప్రదేశ్ గో సేవ ఆయోగ్ చైర్మన్ శ్యామ్ బిహారి గుప్తా కుంభమేళాలో దీక్షిత్ కృషిని శ్లాఘించారు. 'దీక్షిత్ రైతు కావడంతో పాటు వ్యవసాయ ఆధారిత ఉత్పత్తుల ప్యాకేజింగ్ కూడా చేస్తున్నారు, తమ ఉత్పత్తుల మార్కెటింగ్‌కు రైతులను ప్రోత్సహిస్తున్నారు' అని గుప్తా తెలిపారు. దీక్షిత్ ప్రభుత్వం మద్దతుకు కృతజ్ఞతలు తెలిపారు.

# మద్యం కుంభకోణం విచారణలో ప్రభుత్వం దూకుడు

**రాజశేఖర్ బాబు బృందంలో ఎక్సైజ్ అధికారులు**

**ఉత్తర్వులు జారీ చేసిన ఏపి ప్రభుత్వం**



అమరావతి : వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన మద్యం కుంభకోణంపై కూటమి ప్రభుత్వం దూకుడు పెంచింది. రెండురోజుల క్రితం విజయవాడ సీపీ రాజశేఖర్ బాబు నేతృత్వంలో సిట్ బృందాన్ని ప్రభుత్వం నియమించింది. ఇందులో తాజాగా ఎక్సైజ్ శాఖ అధికారులను కూడా బృందంలో సభ్యులుగా నియమిస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎ.స్వామినాథన్, ఎ.జనార్ధన్ రావు, ఇన్స్‌పెక్టర్‌లు వైకుంఠరావు, దుర్గా ప్రసాద్, రమేష్, శేషయ్య, శ్రీనుబాబు, రమణలను నియమిస్తూ ఉత్తర్వులు విడుదల చేసింది ప్రభుత్వం. వీరందరినీ వెంటనే రిలీవ్ చేసి విజయవాడ సీపీ రాజశేఖర్ బాబుకు రిపోర్టు చేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి. ఈ మేరకు ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ నిషాంత్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ బృందం అంతా కూడా మద్యంపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో ప్రత్యేక దర్యాప్తు బృందానికి సహకరించాలని తెలిపారు. అలాగే సిట్ బృందం అడిగిన వివరాలను సంబంధిత శాఖలు వెంటనే ఇవ్వాలని ఉత్తర్వులో పేర్కొన్నారు. కాగా.. మద్యం కుంభకోణంపై నియమించిన సిట్ బృందం సీఐడీ ఆధ్వర్యంలో దర్యాప్తు చేయాలని.. ప్రతీ 15 రోజులకు ఒకసారి నివేదికను రూపొందించి సీఐడీ చీఫ్ ద్వారా ప్రభుత్వానికి అందించాలని గతంలోనే ఆదేశించింది. ఎవరినైనా అరెస్ట్ చేసే అధికారం సిట్‌కు ఉంటుందంటూ వారికి పోలీస్‌స్టేషన్‌ను కూడా ఏర్పాటు చేసి.. అధికారాలను కట్టబెట్టింది కూటమి ప్రభుత్వం. తాజాగా మద్యం కుంభకోణంపై విచారించేందుకు ఎక్సైజ్ శాఖ అధికారులు కూడా అవసరం అవుతారని ప్రభుత్వం భావించింది. దీంతో ఎక్సైజ్ అధికారుల సహకారం తీసుకునేందుకు ఆ డిపార్ట్‌మెంట్ లో కొంతమంది అధికారులను సిట్ బృందంలో నియమించాలని విజయవాడ సీపీ రాజశేఖర్ బాబు ప్రభుత్వానికి వినతి చేశారు. పోర్టింగ్ స్టాఫ్‌లాగా వీరందరినీ నియమిస్తూ ప్రభుత్వం ఆర్డర్స్ పాస్ చేసింది. సిట్ బృందంలో ఇప్పటికే రాజశేఖర్ బాబుతో పాటు ఎస్పీలు, అడిషినల్ ఎస్పీలు, డీఎస్పీలు, సీఐలను నియమించారు. ఇప్పుడు తాజా వీరికి సహకరించేందుకు ఎక్సైజ్ సూపరింటెండెంట్లను, ఇన్స్‌పెక్టర్లను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# నేనెప్పుడూ ప్రలోభాలకు లొంగలేదు

**జగన్ వ్యాఖ్యలపై విజయసాయి స్పందన**

అమరావతి : తాను వ్యక్తిత్వం ఉన్న వ్యక్తినని, ఎప్పుడూ ఎలాంటి ప్రలోభాలకు లొంలేదని, వైకాపా అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వ్యాఖ్యలపై మాజీ ఎంపీ విజయసాయి రెడ్డి స్పందించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ పెట్టారు. 'నేను వ్యక్తిగత జీవితంలోనూ విలువలు, విశ్వసనీయత, క్యారెక్టర్ ఉన్న వాడిని. అందుకే ఎవరికీ, ఎలాంటి ప్రలోభాలకీ లొంగలేదు. భయం అనేది నాలో ఏ అణువు లోనూ లేదు. అందుకే రాజ్యసభ పదవిని, పార్టీ పదవుల్ని, రాజకీయాలను వదులుకున్నా' అని పేర్కొన్నారు. 'మా రాజ్యసభ సభ్యుల్లో సాయిరెడ్డితో కలిపితే పోయింది నలుగురు. రాజకీయాల్లో ఉన్నపుడు విశ్వసనీయతకు అర్థం తెలిసి ఉండాలి. మనంతట మనమే ప్రలోభాలకు లొంగో, భయపడో రాజీపడి అటువైపు పోతే మన వ్యక్తిత్వం, విలువ, విశ్వసనీయత ఏంటి? సాయిరెడ్డికైనా, పోయిన ముగ్గురు ఎంపీలకైనా ఇంకా ఒకరో ఇద్దరో పోతే వాళ్లకైనా అంతే, వైకాపా ఈ రోజు ఉందీ అంటే వారి వల్ల కాదు. దేవుడి దయ, ప్రజల ఆశీస్సులతోనే ఉంది' అని జగన్ గురువారం అన్నారు.

# మంగళగిరి ఎయిమ్స్‌కు పూర్తి సౌకర్యాలు

**మంత్రిని కలిసిన మంగళగిరి ఎయిమ్స్ డైరెక్టర్**

అమరావతి : ప్రతిష్టాత్మక మంగళగిరి ఎయిమ్స్‌ను దేశంలోనే అత్యున్నత స్థాయికి తీసుకెళ్లేందుకు కూటమి ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలందిస్తుందని తనను కలిసిన నూతన ఎయిమ్స్ డైరెక్టర్ ఆచార్య అహంతేమ్ శాంతాసింగ్ కు వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ హామీ ఇచ్చారు. శుక్రవారంనాడు వెలగపూడి ఎపి సచివాలయంలో మంత్రిని ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భౌగోళికంగా మంగళగిరిలోని సుందరమైన, ఆహ్లాదభరిత మైన కొండల నడుమ ఎయిమ్స్‌ను కేంద్రప్రభుత్వం నెలకొల్పిందన్నారు. 2018లో ప్రారంభమైన దీనికి గత ప్రభుత్వ హయాంలో మంచి నీటి సౌకర్యాన్ని కూడా కల్పించలేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ సమస్యను పరిష్కరించిందని, అలాగే ప్రత్యామ్నాయ విద్యుత్ సరఫరాను కూడా కల్పించిందని అన్నారు. 183 ఎకరాల్లో ఏర్పాటైన ఎయిమ్స్ లో ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటుకు స్థలం లేనందున, కొలనుకొండలో 10 ఎకరాల స్థలాన్ని మంజూరు చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇటీవలే ఆదేశాలిచ్చారన్నారు. త్వరితగతిన ట్రామాకేర్ సెంటర్‌ను నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని, అలాగే 965 పడకల ఆసుపత్రిగా మంజూరైన ఎయిమ్స్ లో ప్రస్తుతం 650 పడకలున్నాయని, విస్తరణకు తగు చర్యలు తీసుకోవాలని డైరెక్టర్ శాంతాసింగ్‌కు ఈ సందర్భంగా మంత్రి సూచించారు. మంగళగిరి ఎయిమ్స్ అభివృద్ధికి భవిష్యత్తులో అన్ని విధాలా సహకరించేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.

# శ్రవణ్‌కుమార్ బెయిల్‌పై తీర్పు రిజర్వ్

హైదరాబాద్ : ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడిగా ఉన్న ఓ న్యూస్ ఛానల్ ఎండీ శ్రవణ్‌కుమార్ దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై హైకోర్టులో శుక్రవారం మరోసారి విచారణ జరిగింది. చాలా మంది ముఖ్యమైన వ్యక్తుల ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో శ్రవణ్‌కుమార్ హస్తం ఉందని పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోర్టు దృష్టికి తెచ్చారు. ఫోన్ ట్యాపింగ్‌లో అతని పాత్రపై ఎఫ్ఎస్ఎల్ నివేదికలో అనేక విషయాలు ఉన్నాయన్నారు. శ్రవణ్‌కుమార్‌ను ప్రకటించబడ్డ నేరస్తుడిగా పరిగణించాలని, ముందస్తు బెయిల్ మంజూరు చేయొద్దని పీపీ కోరారు. ఫోన్ ట్యాపింగ్‌తో శ్రవణ్‌కుమార్‌కు సంబంధం లేదని అతని తరపు న్యాయవాది కోర్టు దృష్టికి తెచ్చారు. ముందస్తు బెయిల్ పిటిషన్‌పై వాదనలు పూర్తికాగా, తీర్పును హైకోర్టు రిజర్వు చేసింది.

# రెండో వన్డే భారత్‌దే సిరీస్ కైవసం

కటక్: భారత్-ఇంగ్లాండ్ మధ్య జరుగుతున్న రెండో వన్డే మ్యాచ్‌లో టీమిండియా విజయం సాధించింది. ఇంగ్లాండ్‌పై భారత్ నాలుగు వికెట్ల తేడాతో గెలుపొంది ంది. మూడు వన్డే సిరీస్ లో ఇప్పటికే టీమిం డియా రెండు గెలిచి సిరీస్ కైవసం చేసుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్ 49.5 ఓవర్లలో 304 పరుగులు చేసి ఆలౌటైంది. కెప్టెన్ రోహిత్ శర్మ సెంచరీతో చెలరేగాడు. రోహిత్ 90 బంతుల్లో 119 పరుగులు చేసి లివింగ్ స్టన్ బౌలింగ్ లో అదిల్ రషీద్ కు క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. శుబ్మన్ గిల్ 60 పరుగులు చేసి జమీ ఓవర్టన్ బౌలింగ్‌లో క్లీన్ బౌల్డయ్యాడు. శ్రేయస్ అయ్యర్ 44 పరుగులు చేసి రనౌట్ రూపంలో ఔటయ్యాడు. కెఎల్ రాహుల్ పది పరుగులు చేసి జమీ ఓవర్టన్ బౌలింగ్‌లో సాల్ట్ క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. హార్దిక్ పాండ్యా పది పరుగులు చేసి గజ్ అట్కిసన్ బౌలింగ్‌లో జమీ ఓవర్టన్‌కు క్యాచ్ ఇచ్చి మైదానం వీడాడు. ఓపెనర్లు రోహిత్-గిల్ 136 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. విరాట్ కోహ్లీ ఐదు పరుగులు చేసి అదిల్ రషీద్ బౌలింగ్‌లో సాల్ట్‌కు క్యాచ్ ఇచ్చి మైదానం వీడాడు. అక్షర పటేల్ (41), రవీంద్ర జడేజా (11) పరుగులతో నాటౌట్ గా నిలిచారు. ఇంగ్లాండ్ బౌలర్లలో జమీ ఓవర్టన్ రెండు వికెట్లు, అదిల్ రషీద్, లైమ్ లివింగ్‌స్టోన్, గస్ అట్కిసన్ తలో ఒక వికెట్ తీశారు. సెంచరీ చేసిన రోహిత్ శర్మకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ దక్కింది.





# గ్లామర్ డోస్ పెంచిన ఐశ్వర్య

దక్షిణ భారత చిత్రపరిశ్రమలో ప్రతి ఒక్కరికీ బాగా పరిచయమున్న హీరోయిన్ ఐశ్వర్య రాజేష్ .కెరీర్ ఆరంభంలో హోమ్లీ గర్ల్‌గా ముద్ర వేసుకున్న ఈమె.. ఇపుడు గ్లామర్ డోస్ పెంచి ప్రతి ఒక్కరినీ ఆశ్చపరుస్తున్నారు. పా. రంజిత్ దర్శకత్వంలో 2011లో వచ్చిన 'అట్టకత్తి' సినిమాలో ఒక మంచి పాత్ర ద్వారా ఐశ్వర్య రాజేష్ వెండితెరకు పరిచయమయ్యారు. ఆ తర్వాత 'పుత్తగం' సినిమాలో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చారు. 'రమ్మి' సినిమాలో విజయ్ సేతుపతి సరసన నటించారు. అయితే, 'కాక్కాము÷–టట్టై' సినిమా ఆమె సినీ కెరీర్‌కు ఓ టర్నింగ్ పాయింట్‌లా నిలిచింది. ఫలితంగా కోలీవుడ్ సరిహద్దులను దాటి తెలుగు, మలయాళ భాషల్లో కూడా వరుస అవకాశాలను సొంతం చేసుకుంటున్నారు. మధ్య లేడీ ఓరియంటెడ్ పాత్రలను ఎంచుకుంటూ ముందుకు సాగుతున్నారు. 'ఫర్హానా'లో ఆమె ఒక ముస్లిం గృహిణిగా, ఇద్దరు పిల్లల తల్లిగా పోషించిన పాత్రకు ప్రశంసలు వచ్చాయి. సినిమాలే కాకుండా ఐశ్వర్య రాజేష్ సోషల్ మీడియాలో సైతం ఎంతో యాక్టివ్‌గా ఉంటారు. ఎప్పటికప్పుడు తన తాజా ఫొటోషూట్ ఫొటోలను షేర్ చేస్తూ ఉంటారు. అయితే ఎప్పుడూ కూడా లిమిట్ దాటింది లేదు. కానీ ఇటీవలికాలంలో ఆమెలో చాలా మార్పు కనిపిస్తోంది. ఈ మధ్య ఆమె స్పెషల్ ఫొటో షూట్‌ల పేరుతో ఎక్స్‌పోజ్ చేస్తూ, సోషల్ మీడియాలో ఫొటోలను షేర్ చేస్తున్నారు. దీంతో సినీ ప్రేక్షకులే కాదు ఆమె ఫ్యాన్స్ సైతం ఆశ్చర్యపోతున్నారు. ఎందుకంటే, ఇప్పటి వరకు ఆమె హోమ్లీ గర్ల్ గానే కనిపించింది. ప్రేక్షకులు కూడా ఆమెను అలాగే ఇష్టపడుతూ వచ్చారు. కానీ, ఒక్కసారిగా ఇలా గ్లామర్ టచ్ ఇవ్వడంతో ఆమె ఫ్యాన్సే కాదు, నెటిజన్లు కూడా ఆశ్చర్యపోతున్నారు. మరి కాంపిటేషన్‌లో తనూ ఉండాలని అనుకుంటుందో, లేదంటే గ్లామర్ టచ్ ఇవ్వకుంటే అవకాశాలు రావని అనుకుంటుందో తెలియదు కానీ.. తను కూడా ఎక్స్‌పోజింగ్‌కు రెడీ అన్నట్లుగా సిగ్నల్స్ పంపుతుంది. తాజాగా ఆమె సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫొటోలు ఆ విషయాన్ని చెప్పకనే చెబుతున్నాయి. ప్రస్తుతం ఈ ఫొటోలు సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి. హోమ్లీని పక్కనెట్టి గ్లామర్‌ని నమ్ముకుంటున్న ఈ భామకు ముందు ముందు ఎలాంటి అవకాశాలు వరిస్తాయో చూడాలి.



# అభిమానులకు థాంక్స్ చెప్పిన మహేశ్ బాబు

తన అభిమానులను ఉద్దేశించి నటుడు మహేశ్‌బాబు ఆసక్తికర పోస్ట్ పెట్టారు. శుక్రవారం తన పుట్టినరోజుని పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలిపిన వారందరికీ ఆయన థాంక్యూ చెప్పారు. 'నిన్న నా పుట్టినరోజు సందర్భంగా మీరు పంపించిన సందేశాలు, చూపించిన ప్రేమాభిమానాలు చూసి ఆనందంతో ఉప్పొంగిపోయా. మీరందరూ ఈ స్పెషల్ డేని నాకు మరింత ప్రత్యేకంగా మారేలా చేశారు. ప్రతి ఏడాది మీరు నాపై చూపిస్తోన్న ప్రేమ, మద్దతుకు ధన్యవాదాలు. లవ్ యూ' అని ఆయన ట్వీట్ చేశారు. ప్రస్తుతం ఇది నెట్టింట వైరల్‌గా మారింది. దీనిపై ఆయన అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. 'లవ్ యూ అన్నా' అంటూ కామెంట్స్ పెడుతున్నారు. మహేశ్‌బాబు పుట్టినరోజును పురస్కరించుకొని తెలుగు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో ఆయన అభిమానులు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. అన్నదానం, ఇతర సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. భారీ కటౌట్లు ఏర్పాటుచేసి కేకులు కట్ చేసి తమ ప్రేమను చాటుకున్నారు. మరోవైపు, మహేశ్ నటించిన 'మురారి' మూవీ రీ రిలీజ్ అయ్యింది. ఈసందర్భంగా ఆయా థియేటర్ల వద్ద సినీప్రియుల సందడి కనిపించింది. ఇక, సినిమాల విషయానికి వస్తే.. ఈ ఏడాది ఆరంభంలో 'గుంటూరుకారం'తో ప్రేక్షకులకు వినోదాన్ని అందించారు మహేశ్. ప్రస్తుతం ఆయన తన తదుపరి ప్రాజెక్ట్ కోసం సన్నద్ధమవుతున్నారు. రాజమౌళి దర్శకత్వంలో ఇది తెరకెక్కనుంది. మహేశ్ 29వ చిత్రమిది. భారతీయ చిత్ర పరిశ్రమలో ఇప్పటివరకూ చూడని సరికొత్త ప్రపంచాన్ని రాజమౌళి ఆవిష్కరించ బోతున్నారని రచయిత విజయేంద్రప్రసాద్ గతంలో ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. అమెజాన్ అడవుల నేపథ్యంలో సాగే ఈ కథలో పలువురు విదేశీ నటులు కనిపించనున్నారు. భారతీయ భాషలతో పాటు, విదేశీ భాషల్లోనూ దీనిని అనువదించనున్నారు. దీనికి 'మహారాజ్' అనే టైటిల్‌ను అనుకుంటున్నట్లు టాక్. వెండితెరపై సరికొత్త లుక్‌లో మహేశ్ కనిపించనున్నారు.

# నేడు వరుణ్ తేజ్ మట్కా ఫస్ట్ లుక్ విడుదల


మెగా హీరో వరుణ్ తేజ్ ప్రస్తుతం ఒక సాలిడ్ హిట్ కోసం వెయిట్ చేస్తున్నాడు. 2019లో ఆయన నటించిన గద్దలకొండ గణేశ్‌ష్ తర్వాత వచ్చిన గని, ఈ3, గాండీవధారి అర్జున, ఆపరేషన్ వాలెంటైన్ చిత్రాలలో ఒక్క సినిమా కూడా హిట్ కాలేదు. వరుణ్ తేజ్ ఆశలన్నీ ప్రస్తుతం వస్తున్న పాన్ ఇండియా సినిమా మట్కా పైనే ఉన్నాయి. మట్కాతో హిట్ కొట్టి మళ్లీ ఫామ్‌లోకి రావాలని చూస్తున్నాడు ఈ మెగా హీరో. పలాస 1978 సినిమాతో హిట్ అందుకున్న కరుణ కుమార్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. విజేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. మీనాక్షి చౌదరి కథానాయికగా నటిస్తుంది. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం నుంచి మేకర్స్ ఫస్ట్ లుక్ అప్‌డేట్ ఇచ్చారు. ఈ సినిమా ఫస్ట్ లుక్‌ను ఆగష్టు 11న ఉదయం 11.07 గంటలకు విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. 1958–1982 మధ్య కాలంలో దేశాన్ని తీవ్రంగా ప్రభావితం చేసిన ఒక వాస్తవ సంఘటనను ఆధారం చేసుకొని ఈ సినిమాను తెరకెక్కిస్తున్నట్లు చిత్రయూనిట్ తెలిపింది. వైజాగ్ నేపథ్యంగా సాగే ఈ పీరియాడిక్ యాక్షన్ థ్రిల్లర్‌లో వరుణ్ నాలుగు భిన్న గెటప్పుల్లో కనిపించనున్నారు. ఇప్పటికే సగ భాగానికి పైగా చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమా ఈ ఏడాది చివరిలో ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు తెలుస్తోంది. నవీన్ చంద్ర, కిశోర్, రవీంద్ర విజయ్ తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్న ఈ సినిమాకు జీవి ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తున్నాడు.





# బాలకృష్ణ అన్‌స్టాపబుల్‌లో చిరంజీవి

బాలకృష్ణ వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న టాక్ షో 'అన్‌స్టాపబుల్'. ఇప్పటికే మూడు సీజన్లు పూర్తి చేసుకున్న ఈ షో కొత్త సీజన్ కోసం సిద్ధమవుతోంది. ఇప్పటికే దీనికి సంబంధించిన పనులు కూడా పూర్తయ్యాయి. కొత్త సీజన్ సరికొత్త సర్‌ప్రైజ్‌లతో సిద్ధమవుతోంది. ఇప్పటికే చిత్ర పరిశ్రమలోని కథానాయకులు, దర్శకులు, ఇతర ప్రముఖులతో సందడి చేసిన ఈ షో ఇప్పుడు మరింత జోష్‌తో సాగనుంది. ఈసారి ముఖ్య అతిథిగా అగ్ర కథానాయకుడు చిరంజీవి రాబోతున్నారు. అధికారికంగా ప్రకటన వెలువడటమే తరువాయి. చిరు పుట్టినరోజు సందర్భంగా ఈ ప్రకటన వెలువడవచ్చని టాక్ వినిపిస్తోంది. తెలుగు చిత్ర పరిశ్రమలో చిరంజీవి, బాలకృష్ణలది ప్రత్యేక స్థానం. మాస్ హీరోలుగా వాళ్లకున్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అలాంటి స్టార్‌లు ఒకే వేదికపై కనిపిస్తే, అభిమానులకు అంతకుమించిన వినోదం ఏముంటుంది. చిరుతో పాటు, మరో అగ్ర కథానాయకుడు నాగార్జున కూడా ఈ సారి పాల్గొంటారని తెలుస్తోంది. వీళ్లతో పాటు, మరికొన్ని సర్‌ప్రైజ్ ఉంటాయని తెలుస్తుంది. దీనిపై 'ఆహా' నుంచి అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.



# ఊటీలో సూర్య చిత్రం షూటింగ్

## స్వల్పంగా గాయపడ్డ హీరో

దర్శకుడు కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వంలో హీరో సూర్య తన 44 వ సినిమా చేస్తున్న సినిమా శరవేగంగా చిత్రీకరణను జరుపుకుంటోంది. తాజాగా ఈ సినిమా సెట్స్‌లో చిన్న యాక్సిడెంట్ జరిగినట్లుగా నిర్మాత పాండ్యన్ తెలియజేశారు. ఈ యాక్సిడెంట్‌లో హీరో సూర్యకు స్వల్ప గాయం అయిందని, వెంటనే హాస్పిటల్‌కు తీసుకెళ్లి చికిత్స చేయించామని నిర్మాత పాండ్యన్ తెలిపారు. ఈ యాక్సిడెంట్‌లో సూర్య తలకు గాయమైనట్లుగా ఆయన చెప్పుకొచ్చారు. సూర్య44 సినిమా సెట్స్‌లో చిన్న యాక్సిడెంట్ జరిగింది. హీరో సూర్య తలకు చిన్న గాయమైంది. ట్రీట్‌మెంట్ కూడా పూర్తయింది. అభిమానులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. త్వరలోనే మళ్లీ సూర్య యాక్టివ్‌గా షూటింగ్‌లో పాల్గొంటారు.. అని నిర్మాత రాజశేఖర్ కర్పూరసుందరపాండియన్ వెల్లడించారు. ప్రస్తుతం ఈ సినిమా ఊటీలో చిత్రీకరణ జరుపుకుంటోంది. ఇటీవల అండమాన్‌లో షూటింగ్ పూర్తి చేసుకుని.. మేకర్స్ ఊటీకి షెడ్యూల్ ప్రారంభించారు. ప్రస్తుతం సూర్య సేఫ్‌గా ఉన్నారని, డాక్టర్స్ ఆయనకు విశ్రాంతి అవసరమని చెప్పినట్లుగా తెలుస్తోంది. సూర్య44 సినిమా విషయానికి వస్తే.. గ్యాంగ్‌స్టర్ డ్రామా కోసం టాలెంటెడ్ ఫిల్మ్ మేకర్ కార్తీక్ సుబ్బరాజ్‌తో చేతులు కలిపారు. 2ఆ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై సూర్య, జ్యోతిక ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సహ నిర్మాతలుగా స్టోన్ బెంచ్ ఫిల్మ్స్ రాజశేఖర్ కర్పూరసుందరపాండియన్, కార్తికేయ సంతానం వ్యవహరిస్తున్నారు. రీసెంట్‌గా సూర్య బర్త్‌డేని పురస్కరించుకుని ఈ సినిమా నుంచి స్పెషల్ గ్లింప్స్‌ని విడుదల చేశారు. ఇందులో సూర్య బాడ్ యాష్‌గా కనిపించారు. గ్యాంగ్‌స్టర్‌గా అతని స్టాంరగ్ స్క్రీన్ ప్రెజెన్స్ థ్రిల్లింగ్ రైడ్‌కు హామీ ఇచ్చినట్లుగా ఉంది. సూర్య సరసన పూజా హెగ్డే హీరోయిన్‌గా నటిస్తోన్న ఈ చిత్రంలో జోజు జార్జ్, కరుణాకరన్, జయరామ్ వంటి వారు ఇతర పాత్రలలో నటిస్తున్నారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com